www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి

బుధవారం | 2-8-2017 | పేజీలు: 16 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 108 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, శుక్లపక్షం; తిథి: దశమి మ. 2.14 తదుపరి ఏకాదశి; నక్షత్రం: అనూరాధ మ. 3.16 తదుపరి జ్యేష్ఠ; వర్జ్యం: రా. 9.34-11.22; దుర్ముహూర్తం: ఉ. 11.56-12.47; అమృతఘడియలు: లేవు; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 5.59; సూర్యాస్తమయం: 6.45 | విజయవాడ సిటీ
Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

అటు బెట్టింగ్.. ఇటు రమ్మీ..

కాయ్ రాజా కాయ్..

యువత డమ్మీ!

రాష్ట్రంలో ఆన్‌లైన్ జూదం జోరు



ప్రమోషన్లతో నిర్వాహకుల వల
రూ.వందల కోట్ల వ్యాపారం
డబ్బు పోతున్నా తగ్గని జూదరులు
బెజవాడలో ఆత్మహత్యతో
రంగంలోకి దిగిన పోలీసులు
రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితిపై కూపీ
చెక్ పెట్టేందుకు ముమ్మర కసరత్తు

అమరావతి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు క్లబ్బులు లేదా రహస్య స్థావరాల్లో పేకాట ఆడే వ్యక్తులు ఇప్పుడు వెబ్‌సైట్లే జూద గృహాలుగా గంటల తరబడి ఆన్‌లైన్ రమ్మీ ఆడేస్తున్నారు. ఫలితంగా వందల కోట్ల రూపాయలు ఆన్‌లైన్ పేకాట ద్వారా మన రాష్ట్ర యువత కోల్పోతున్నారు. క్రికెట్ బెట్టింగ్ లాంటివి తమ చేతిలో ఉండబోవని, పేకాట అయితే మన చేతిలోనే ఉంటుందని ఆన్‌లైన్ 'జూదరులు' నమ్ముతున్నారు. క్రికెటర్‌ను, బుకీని నమ్మడం కన్నా ఇదే నయమని ఇప్పుడు రమ్మీ టోర్నమెంట్‌కు దిగుతున్నారు. వరుసగా డబ్బులు పోతున్నా వెనక్కి తగ్గడం లేదు. చివరికి అప్పులు పెరిగి ఆస్తులు కూడా అమ్ముకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రెండు నెలల


మిగతా 12వ పేజీలో...

నిన్నటి దాకా క్రికెట్ బెట్టింగ్.. నేడు అనాది జూదం అడ్డగోలుగా 'ఆన్‌లైన్'లోకి వచ్చేసింది. రమ్మీ రూపమెత్తి, రా..రమ్మని యువతని కవ్విస్తోంది. 'నెట్'లో నక్కేసి, గురిచూసి 'సైటు' కొడుతోంది. 'నేను మీ అవినాష్! రమ్మీ ఆడాను. కోట్లు సంపాదించాను. మరి మీరూ?' అంటూ వలలు పరుస్తోంది. 'ఆడితే పోలా' అని దిగితే.. దిగబడిపోయినట్టే! ఇల్లు, ఆరోగ్యం, చదువులు, తల్లిదండ్రుల ఆశలు, భవిష్యత్తు కలలను పందెంలో వొడ్డి.. వొట్టిపోవాల్సిందే! ఇలా అన్ని వర్గాలను ఆన్‌లైన్ రమ్మీ నిర్వాహకులు డమ్మీలను చేసేస్తున్నారు. ఖాకీలు పాత్రధారులై, రాజకీయ నేతలు సూత్రధారులై బెట్టింగులను రక్తికట్టిస్తున్న వైనం నివ్వెరపరుస్తోంది. ఏపీలో లక్షలాది మందిని ఆన్‌లైన్ జూదంలోకి లాగిన దందాపై దర్యాప్తు వేగవంతమై, చర్యలూ మొదలయ్యాయి.

ఖద్దరు.. ఖాకీ..
ఓ బుకీ!

క్రికెట్ బెట్టింగ్‌లో ఉమ్మడి దందా
నెల్లూరులో వైసీపీ ఎమ్మెల్యేల బంధువుల పాత్ర
అధికార పార్టీ నేతలకూ ప్రమేయం
ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలపై వేటు
నెల్లూరు, గూడూరు డీఎస్పీలు వీఆర్‌కు

12



ప్రఖ్యాత శాస్త్రవేత్త, పద్మభూషణ్

పీఎం భార్గవ కన్నుమూత

హైదరాబాద్ సీసీఎంబీ వ్యవస్థాపనలో కీలక పాత్ర
17 ఏళ్ల పాటు విశేష సేవలు
సీఎం చంద్రబాబు సంతాపం

ఉప్పల్, ఆగస్టు 1: శాస్త్రీయరంగంలో భారతఖ్యాతిని ప్రపంచానికి చాటిన ప్రఖ్యాత శాస్త్రవేత్త, పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ పీఎం భార్గవ పరమపదించారు. ఆయన వయసు 90 ఏళ్లు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం సాయంత్రం ఉప్పల్‌లోని స్వగృహంలో మృతి చెందారు. కణ జీవశాస్త్రవేత్తగా పేరుగాంచిన ఆయన ఎన్నో గొప్ప గొప్ప పరిశోధనలు చేశారు. హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ మాలిక్యూలర్ బయోలజీ(సీసీఎంబీ)ని స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆ సంస్థకు 17 ఏళ్లపాటు డైరెక్టర్‌గానూ పనిచేశారు. నేషనల్ నాలెడ్జి కమిషన్ ఉపాధ్యక్షునిగా పనిచేశారు. శాస్త్ర పరిశోధన రంగంలో ఆయన అందించిన విశేష సేవలకు గాను 1986లో ఆయనను భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో

మిగతా 14వ పేజీలో...



14

పనగడియా రాజీనామా!

నీతి ఆయోగ్ నుంచి తప్పించండి
ప్రధానికి లేఖ.. మోదీ సుముఖత



సీఎం చంద్రబాబు సమక్షంలో విద్యార్థినికి మీజిల్స్-రుబెల్లా టీకా వేస్తున్న మంత్రి కామినేని

కాళ్లరిగేలా
తిరగాలా?

సాంకేతికత పెరిగినా ఇంతేనా?

ప్రజలకు పరిపాలన కనిపించాలి
ఆఫీసుల చుట్టూ తిరిగే స్థితి ఉండొద్దు
దరఖాస్తులపై తక్షణమే స్పందించాలి
ఈ-ప్రగతితో చిరస్థాయిగా నిలుస్తాం
శిక్షణ కార్యక్రమానికి సీఎం శ్రీకారం

అమరావతి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం కాదు.. పరిపాలన కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా.. ఇంకా సమస్యల పరిష్కారానికి వారు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాలా అని అధికారులను ప్రశ్నించారు. లబ్ధిదారు దరఖాస్తు

మిగతా 11వ పేజీలో...

బెల్టు మూత భేష్

భూ స్కాంలో నేతలూ ఉన్నారు
కాల్ సెంటర్ తాజా సర్వే ఫలితాలు

11



ఆనందపురం మండలం కుసులువాడలో మాన్సాస్ భూములు

మాన్సాస్‌ను
ముంచారు

48 కాదు 378 ఎకరాలు హాంఫట్

భారీగా ట్రస్టు భూములు పక్కదారి
వాటి విలువ వేల కోట్ల రూపాయల్లో
భారీగా రికార్డుల ట్యాంపరింగ్
అక్రమార్కులకు రెవెన్యూ సహకారం
అడ్డగోలుగా పాస్‌పుస్తకాలు జారీ
విచారణ చేపట్టిన సిట్ అధికారులు

చదువులకిచ్చిన భూములను చదును చేసేశారు. ట్రస్టు స్థలాలను చాప చుట్టేశారు. కౌలుసాగులోని వందల ఎకరాలను రికార్డుల్లో మాయంచేసేశారు. విశాఖ భూమాయలో కొత్త అంకానికి తెర తీశారు!

విశాఖపట్నం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహానగరంలో మరో భూమాయ వెలుగు చూసింది. మాన్సాస్ ట్రస్టుకు సంబంధించిన వందలాది ఎకరాలు ప్రైవేటు వ్యక్తులపరమయ్యాయి. తొలుత విశాఖ జిల్లా పాండ్రంకిలో ట్రస్టుకు చెందిన 48 ఎకరాలే అక్రమార్కుల పాలయ్యాయని భావించారు. కానీ జిల్లావ్యాప్తంగా మొత్తం 378 ఎకరాలకు సంబంధించిన రికార్డులు తారుమారైనట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. రూ.వేల కోట్ల విలువైన ట్రస్టు భూములను కొందరు ప్రైవేటు వ్యక్తులు రెవెన్యూ అధికారుల అండతో కైంకర్యం చేసేశారు. సమాజంలో ధనిక.. పేద తారతమ్యం లేకుండా అన్ని వర్గాలకు విద్యాబుద్ధులు నేర్పాలన్న మహోన్నత లక్ష్యంతో విజయనగరం మహారాజు పీవీజీ రాజు (రాజాసాహెబ్) తన తండ్రి అలక్ నారాయణ్ గజపతి పేరిట మహారాజా అలోక్ నారాయణ్ సొసైటీ అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (మాన్సాస్) ట్రస్టును 1958లో ప్రారంభించారు. ఈ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రాథమిక విద్య నుంచి పీజీ వరకు విద్యాబోధన చేసేందుకు 13 విద్యాసంస్థలను

మిగతా 12వ పేజీలో...

రాజకీయ కళ.. రాదేమి!

హైదరాబాద్‌లో ఉన్న సందడి అమరావతిలో ఏదీ?



చురుకందుకోని రాష్ట్ర పార్టీ ఆఫీసులు
ఇలా వచ్చి అలా పోయే నాయకులే
స్థిర నివాసాలకు ఇంకా దూరమే!
పని చూసుకుని పోతున్న కోస్తా నేతలు
'బంధం' బలపడాలంటున్న సీమ నేతలు
వచ్చే ఎన్నికల నాటికి మారనున్న పరిస్థితి

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

తాత్కాలిక సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, ఇతర కార్యాలయాలు... అన్నీ 'అమరావతి'కి వచ్చేశాయి. కానీ... ఒకే ఒక్క లోపం కనిపిస్తోంది! అదే... రాజకీయ కళ! రాష్ట్రం విడిపోయి మూడేళ్లు దాటినా... పరిపాలన దాదాపు పూర్తిగా తరలి వచ్చినా, అమరావతి ప్రాంతంలో రాజకీయ సందడి మాత్రం కనిపించడంలేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో మినహాయిస్తే... మిగిలినప్పుడు అందరూ ఇలా వచ్చి అలా వెళ్లిపోవడమే! సీమాంధ్ర రాజకీయ నాయకులు అప్పట్లో హైదరాబాద్‌లో చేసిన సందడి... ఇప్పుడు అమరావతిలో

మిగతా 11వ పేజీలో...

యువజనాభివృద్ధికి
కార్పొరేషన్

డిగ్రీ పాసైనవారికే నిరుద్యోగ భృతి!

21-35 ఏళ్ల వయస్కులపై ఆరా
లెక్క తేలగానే ఎంతివ్వాలో నిర్ణయం
సర్కారు కసరత్తు ముమ్మరం
త్వరలోనే యువ విధాన ప్రకటన

అమరావతి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో యువజనాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు సంబంధించిన విధివిధానాలు ఎలా ఉండాలో అధ్యయనం చేస్తోంది. ఇంకోవైపు.. నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వడం అత్యంత ప్రధానమైన అంశంగా మారింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలపై ఐటీ, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు కసరత్తు చేస్తున్నారు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లలో 9.50 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌లో 34 లక్షల మంది దాకా రిజిస్టర్ చేసుకున్నారు. కాల్ సెంటర్‌లో రిజిస్టర్ చేసుకున్న వారిలో చాలా మంది యువత ఉన్నత చదువులు

మిగతా 12వ పేజీలో...



సీఎం పదవి కోసం
యాగమా?

14

జగన్ పదవీకాంక్షకు నిదర్శనం
బీజేపీతో కుమ్మక్కయ్యారు: రఘువీరా

రెండొందలు ఇవ్వలేదని..
బాలింతపై యాసిడ్

2

బెజవాడ ప్రభుత్వాస్పత్రిలో మామూళ్లపర్వం

సాగులో సరికొత్త సృష్టి!


నయా పరికరాలతో సాగుబడి

ఇంజనీరింగ్ చేసి తండ్రి కోసం ఓ తనయుడు
టెన్త్ చదివి కళ్లు చెదిరే ఆవిష్కరణలతో మరో రైతు

ఎవరో వచ్చిందాకా వారు ఆగలేదు. వారే చక్రం పట్టారు. యంత్రం తిప్పారు. నయా సాగు పరికరాలకు వారే సృష్టికర్తలు అయ్యారు. తండ్రి తిప్పలు చూడలేని కుమారుడు.. తన ఇంజనీరింగ్ చదువుల సారాన్ని సేద్యంలోకి మళ్లించాడు. ఆదా, ఆసరా దిశగా ఆవిష్కరణలు చేశాడు. ఇక రైతే.. పొలంబాటలో ప్రయోగాలకు తెరతీసిన వైనం, వ్యవసాయ యంత్రీకరణలో నూత్న చరిత్రని లిఖించింది.

ఈ పరికరాలు బహు బాగు
- కరెంటు, డీజిల్ అక్కర్లేని ఇంజన్లు
- కూలీలు లేకుండా కాయల ఏరివేత
- విత్తులు వేసే మల్టీ మిషన్
- పొత్తులు ఏరే చేతి పరికరం

2



బాబూరావు తయారుచేసిన డ్రమ్ సీడర్ ద్వారా పొలంలో విత్తనాలు వేస్తున్న రైతులు



వేరుశనగ కాయలను వేరుచేసే యంత్రం



చెరకు నాటే మార్కర్ పరికరం

విజయనగరం జిల్లా పార్వతీపురానికి చెందిన దమరసింగి బాబూరావు చదివింది పదో తరగతి. వ్యవసాయం చేస్తాడు. అన్‌సీజన్‌లో వెల్డింగు పనులతో కడుపు నింపుకొంటాడు. ఈ కొలిమి అనుభవంతో రైతులకు సాగులో తోడ్పడే అనేక పరికరాలను బాబూరావు తయారుచేశాడు. ఉదాహరణకు, ప్రభుత్వం రాయితీపై రైతులకు డ్రమ్ సీడర్‌లను రాయితీపై అందిస్తోంది. దాని ద్వారా ఎకరా పొలంలో పంట వేయడానికి 15 కేజీలు విత్తనం కావాలి. బాబూరావు తయారు చేసిన డ్రమ్ సీడర్ ద్వారా నాటడానికి మూడు కిలోల విత్తనాలు చాలు. విత్తడానికి బహుళ ప్రయోజన యంత్రాన్ని బాబూరావు సిద్ధం చేశాడు.



పోర్టబుల్ సోలార్ నీటి ఇంజన్

సాగులో సరికొత్త సృష్టి

పొలం పని అంటేనే పరుగు. నాట్లు వేసే, కోతలు కోసే, కాయలు యేరే కూలీల కోసం పరుగే పరుగు. లక్షలు ఖర్చుపెట్టి పంట వేసినా.. కూలీలు దొరకకపోతే అంతా మట్టిపాలే. అదేగనుక యంత్రాల వాడకాన్ని సాగులో పెంచితే రైతులకు ఈ తిప్పలు తప్పుతాయి కదా అనే ఆలోచన శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం శ్రీరామపురం గ్రామానికి చెందిన పంచిరెడ్డి లక్ష్మీనారాయణని పొలం పట్టించింది. తన కళ్ల ముందు తండ్రి పడుతున్న అవస్థలు చూసి, ఆయన బరువు తగ్గించాలనుకొన్నాడు ఈ ఇంజనీరింగ్ విద్యార్థి. తమ పొలాన్నే ప్రయోగశాలగా చేసుకొని.. అనేక ఆవిష్కరణలు చేశాడు.

చదివింది పది..ప్రయోగాలే పని

- కొలిమి అనుభవంతో సాగు యంత్రాల తయారీ
- విత్తులు వేసే మల్టీ మిషన్
- పొత్తులు యేరే చేతి పరికరం
- విజయనగరం రైతు అద్భుతాలు..



మొక్కజొన్న నుంచి గింజలు వేరు చేస్తున్న పరికరం

అటూ ఇటూ పడకుండా..

కూలీలను పెట్టుకొని రైతులు విత్తనాలు నాటిస్తుంటారు. సాలు సాలులో విత్తనం ఎలా పడుతుందనేది దగ్గరుండి చూసుకొంటారు. విత్తనానికీ విత్తనానికీ మధ్య ఎడం పెరుగుతుంటే కూలీలను హెచ్చరిస్తుంటారు. ఉపాధి హామీ పథకం పనులు ఊళ్లో పెరిగిపోయాక.. కూలీలు దొరకడం కష్టం అయిపోయింది. దీనికోసం ప్రభుత్వం విత్తనాలు నాటే యంత్రాలను రైతులకు అందుబాటులోకి తెచ్చింది. వాటితో రైతుల అవసరాల చాలామటుకు తీరుతున్నాయి. కానీ, పక్కాగా అవి పని చేస్తున్నాయని చెప్పలేం. డ్రమ్ సీడర్ తయారీ సమయంలో దీనిపై బాబూరావు దృష్టి పెట్టారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న యంత్రాన్ని ఉపయోగించినప్పుడు.. ఒక్కోసారి విత్తనాలు మరీ దగ్గరగా పడుతుంటారు. కొన్ని చోట్ల రెండేసి విత్తులు పడతాయి. కానీ, రైతులకు విత్తన ఆదా చేసేలా బాబూరావు తన మిషన్‌ని సిద్ధం చేశాడు. విత్తన రకం ఆధారంగా సర్దుబాటు చేసుకొనే వెసులుబాటు ఉండటం ఈ యంత్రం ప్రత్యేకత. ఈ డ్రమ్ సీడర్‌కు అనుబంధంగా చిన్నపాటి నాగళ్లు ఉంటాయి. విత్తనం పడకముందు అవి.. అక్కడ సాలు చేస్తాయి. విత్తనం నాటగానే.. దాని మీద మట్టిని కప్పుతాయి. పురుగు మందు పిచికారీకి ఈ యంత్రానికి ప్రత్యేక సిలెండర్ ఏర్పాటు చేశారు.

కాలం, ఖర్చు ఆదా

సాధారణంగా ఎకరా విస్తీర్ణంలో విత్తనాలు వేయాలంటే మూడు నుంచి నాలుగు వేలు ఖర్చు అవుతుంది. అదే బాబూరావు యంత్రంతో ఆరు వందల నుంచి వెయ్యి రూపాయలతో పని అయిపోతుంది. స్టెయిన్‌లెస్ స్టీల్ రాడ్లతో తయారుచేయడం వల్ల తేలికగా ఇద్దరు మనుషులు లాగొచ్చు. తయారీకి రూ.48వేలు ఖర్చు అయిందని బాబూరావు తెలిపారు.

గింజలను వేరుచేసి..

మొక్కజొన్న పొత్తుల నుంచి గింజలను విడదీసేందుకు పెద్దపెద్ద మిషన్లు, దానికి అనుసంధానంగా ట్రాక్టర్ తప్పనిసరిగా ఉండాలి. వీటిని ప్రభుత్వం రైతులకు సమకూరుస్తోంది. మార్కెట్‌లో లక్ష రూపాయలకు దొరికే వాటిని ప్రభుత్వం రూ.50 వేలకు అందిస్తోంది. కానీ, చిన్న, సన్నకారు రైతుల కోసం మాన్యువల్‌గా పని చేసే యంత్రాన్ని బాబూరావు తయారుచేశాడు. నాలుగు కండెల నుంచి ఒకేసారి గింజలు తొలగించవచ్చు. ఇలా గంటలో క్వింటా నుంచి, ఒకటిన్నర క్వింటాళ్ల గింజలు వొలిచేస్తుంది. గత మార్చి 24న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ నుంచి ఇన్నొవేషన్ అవార్డును బాబూరావు పొందాడు. పాండిచ్చేరిలో జరిగిన జాతీయస్థాయి వ్యవసాయ పరిశోధనలు, ప్రదర్శనలలో పాల్గొని బహుమతి గెలుచుకొన్నాడు.



రైతుల కోసమే..

ఎన్నో కంపెనీలు నాకు ఆహ్వానాలు పంపించాయి. తమతో కలిసి పనిచేయాలని అనేక సంస్థలు పిలిచాయి. అయితే, రైతులను, వ్యవసాయాన్ని వదులుకొనే వెళ్లడం నాకు ఇష్టం లేదు. నా పరిశోధనల వల్ల రైతులకు ఏ కొంచెం మేలు కలిగినా నాకదే పదివేలు. నేను చిన్నరైతును. ప్రయోగాలు చేసేంత స్తోమత లేదు. అందువల్ల ఎక్కువగా ఈ రంగంలో పని చేయలేకపోతున్నాను. ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని ఆవిష్కరణలు చేయగలుగుతాను. - దమరసింగి బాబూరావు

- విజయనగరం, ఆంధ్రజ్యోతి

నాన్న కష్టం చూడలేక..

యంత్రాల ఆవిష్కరణ.. కరెంటు, డీజిల్ అక్కర్లేని ఇంజన్లు

కూలీలు లేకుండా కాయల ఏరివేత.. సోలార్‌తో పొలాలకు నీళ్లు

ఓ ఇంజనీరింగ్ విద్యార్థి పొలంబాట



గతిశక్తితో నీటిని తోడే ఇంజన్

ప్రవహించే నీటికి ఉండే గతిశక్తిని వినియోగించి ఎటువంటి విద్యుత్, డీజిల్ అవసరం లేకుండా నీటిని తోడే యంత్రాన్ని లక్ష్మీనారాయణ తయారుచేశారు. దీనికోసం కాలువల్లో నీరు ప్రవహించే మార్గంలో చెక్‌డ్యామ్ ఏర్పాటు చేసుకోవాలి. అక్కడ ఈ యంత్రాన్ని అమర్చితే, అందులోని టర్బన్లు తిరుగుతాయి. ఇలా 1,200 ఆర్‌పీఎం శక్తి ద్వారా నీటిని పంపులోకి పంపడం ద్వారా రోజుకు మూడెకరాల వరకు సాగునీరందించవచ్చు. గత ఆరేళ్లగా లక్ష్మీనారాయణ కుటుంబం ఈ యంత్రాన్నే వాడుతోంది.

'వేరు'...శనగ యంత్రం

రబీ కాలంలో తీసే పంట వేరుశనగ. ఈ కాలంలో గ్రామాల్లో ఉపాధిహామీ పథకం పనులు జోరుగా సాగుతూ, కూలీల సమస్య ఉంటుంది. అలాగని ఆగితే, పంటను అడవి పందులు పాడుచేస్తాయి. ఈ విషయంలో తన తండ్రికి కొంత వెసులుబాటు కల్పించాలని లక్ష్మీనారాయణ భావించారు. కాయలను వేరు చేసే యంత్రాన్ని ఆవిష్కరించారు. కేవలం ఇద్దరు కూలీల సహాయంతో మొక్కల నుంచి కాయలను వేరుచేయడం ఈ యంత్రం ప్రత్యేకత. దీని తయారీకి రూ.35వేలు ఖర్చు అయింది.

సోలార్ నీటి ఇంజన్

సౌర విద్యుత్‌ని వ్యవసాయరంగానికి సంధానం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నది. రైతులకు సోలార్ విద్యుత్ ప్లేట్‌లను అందిస్తోంది. పొలం వెళ్లినప్పుడల్లా ఆ ప్లేట్‌లను లక్ష్మీనారాయణ పరిశీలించేవారు. ఈ క్రమంలో వచ్చిన ఆలోచనే.. సోలార్ నీటి ఇంజన్ తయారీకి దారితీసింది. ఒక చిన్న ట్రక్కుపై సోలార్ పవర్ ప్లేట్‌లను అమర్చి.. అక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్‌తో పనిచేసే నీటి ఇంజన్‌ను తయారుచేశారు. పోర్టబుల్ సైజుతో ఉన్న దీని తయారీకి రూ.1.20లక్షలు ఖర్చయింది.

10 నిమిషాల్లో పిచికారీ పూర్తి

రెండు ఎకరాల పొలంలో పురుగుమందు పిచికారీకి ఆరుగురు కూలీలు రోజంతా పనిచేయాలి. కానీ, లక్ష్మీనారాయణ.. ట్రాక్టర్ స్పింకర్‌ను సిద్ధం చేశారు. ట్రాక్టరు వెనుక భాగంలో నాగలి పెట్టువలె ఈ స్పింకర్‌ని అమర్చి, పురుగుమందును ఉంచే డ్రమ్‌ను ఏర్పాటు చేశారు. ఆరుగురు మనుషులు రెండు ఎకరాల్లో రోజంతా చల్లే మందుని ఈ యంత్రం పది నిమిషాల్లో పిచికారీ చేస్తుంది.

- నరసన్నపేట



పెట్టుబడులు తగ్గాయి

'వ్యవసాయంలో యాంత్రీకరణ విధానాలను అవలంబించడంతో అధిక దిగుబడులు సాధిస్తున్నాను. ఎటువంటి రసాయన మందులు, పురుగు మందులను వినియోగించకుండా కేవలం ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంభిస్తున్నాం. మా వాడు తయారుచేసిన యంత్రాలతో సకాలంలో పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా పెట్టుబడులు తగ్గాయి.

- పంచిరెడ్డి సింహాచలం, లక్ష్మీనారాయణ తండ్రి. శ్రీరామపురం

లోకం తీరు



నేనేమీ పిలవడం లేదయ్యా..
వాళ్లే నా వెంట వస్తున్నారు!!

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
రాజమండ్రి	21.0	37.0
కర్నూలు	24.4	35.2
హైదరాబాద్	24.8	33.4
గుంటూరు	25.0	37.0
విజయవాడ	26.8	36.7
చిత్తూరు	27.0	38.4
విశాఖపట్నం	28.7	37.0

కొనసాగిన ఎండ తీవ్రత


విశాఖపట్నం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో రుతుపవనాలు బలహీనంగా వున్నాయి. దీంతో ఎండ తీవ్రత కొనసాగింది. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. తిరుపతిలో 38.4 డిగ్రీలు నమోదైంది. కాగా ఎండ తీవ్రతకు కోస్తా, రాయలసీమ, తెలంగాణాల్లో అక్కడక్కడా క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి సాయంత్రం ఉరుములతో వర్షాలు కురిశాయి. మంగళవారం ఉదయం వరకు అవనిగడ్డ, కావలిలో ఐదు, కొయ్యలగూడెం, కుప్పంలో నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రానున్న ఇరవై నాలుగు గంటల్లో రెండు రాష్ట్రాల్లో చెదురుమదురు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.



"వందేమాతరం పాడకపోతే తప్పేమిటి?"


'జాతీయగేయం వందేమాతరం పాడకపోతే తప్పేమిటి? దాన్ని ఆలపించకపోవడం నేరం కాదు. మతాల మధ్య చిచ్చు రేపేందుకే కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ అంశాన్ని వివాదం చేస్తున్నారు. జాతీయగీతాన్ని ప్రతి ఒక్కరూ ఆలపించాలి. దీన్ని ఎవ్వరూ కాదనరు. అయితే అందుకు ఎవరైనా ఇష్టపడకపోతే.. తప్పేముంది? అది ఏ రకంగానూ నేరం కాదు.'

- రామ్‌దాస్ అథవాలె, కేంద్ర మంత్రి



డ్రగ్స్, వ్యాధుల్ని గుర్తించే సెన్సర్

న్యూయార్క్, ఆగస్టు 1: రక్తంలో డ్రగ్స్, పేలుడు పదార్థాలను, వ్యాధులను గుర్తించే సరికొత్త ఆప్టికల్ పరికరం(సెన్సర్)ను అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ బఫెల్లో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. అది జీవ సంబంధ, రసాయనిక పదార్థాలను ఇట్టే గుర్తుపట్టగలదట. స్పెక్ట్రోస్కోపీ విధానాన్ని ఉపయోగించి తయారు చేసిన ఈ సెన్సర్ విద్యుదయస్కాంత వర్ణపటానికి చెందిన మిడ్ ఇన్‌ఫ్రారెడ్ బ్యాండ్ కాంతి సాయంతో పనిచేస్తుంది. ఈ సెన్సర్‌తో ఇప్పుడున్న పరికరాలు ఇచ్చే ఫలితాల కంటేనూ 100 నుంచి 1000రెట్లు కచ్చితమైన ఫలితాన్ని ఇస్తాయట.



ఆల్కాహాల్‌తో చర్మ కేన్సర్

బోస్టన్, ఆగస్టు 1: నిత్యం ఆల్కాహాల్ సేవించే వారిలో చర్మ కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అమెరికాలోని హార్వర్డ్ టీహెచ్ చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిశోధకులు తెలిపారు. రోజూ మందు తాగే 13 కేసులను పరిశీలించగా పుట్టకురుపు చర్మ కేన్సర్ లక్షణాలు కనబడినట్లు గుర్తించామని వివరించారు. నిత్యం మద్యం సేవించడం ప్రస్తుతం ఫ్యాషన్‌గా మారుతోందని, దాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చింది.

ర్యాంకర్లూ.. జాగ్రత్త!

- కాలేజీ వయబిలిటీ చూసుకోండి
- ఆచితూచి ఆప్షన్లు ఇచ్చుకోవాలి
- ఇంజనీరింగ్ అభ్యర్థులకు నిపుణుల సూచన
- 5, 6 తేదీల్లో తుదిదశ కౌన్సెలింగ్

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 300 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో కన్వీనర్ కోటాలో 95,689 సీట్లు ఉన్నాయి. మరి ఏ కాలేజీ మంచిదో తెల్చుకోలేని ఎంసెట్ ర్యాంకర్లు చాలామంది పొరపాటున గత రెండు కౌన్సెలింగ్ సమయంలో సరైన కాలేజీలకు ఆప్షన్లు ఇచ్చుకోలేకపోయారు. రెండు కౌన్సెలింగుల తర్వాత పరిస్థితి చూస్తే... 8 ఇంజినీరింగ్ కాలేజీల్లో ఒక్కరు కూడా అడ్మిషన్ తీసుకోలేదు. మరో 11 కాలేజీల్లో అయితే ఐదుగురి కంటే తక్కువ మంది రిపోర్టు చేశారు. 31 కాలేజీల్లో 10 లోపే అడ్మిషన్లు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో కలిపి 350 డిపార్ట్‌మెంట్లలో 10 మంది లోపే విద్యార్థులు చేరినట్లు ఉన్నత విద్యామండలి విశ్లేషణలో తేలిం ది. వయబిలిటీ లేని కాలేజీల్లో చేరి భవిష్యత్తును పాడుచేసుకోవద్దని, గత పొరపాట్లను సరి చేసుకునేలా తుది కౌన్సెలింగ్‌ను ఉపయోగించుకోవాలని అభ్యర్థులకు నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 5, 6 తేదీల్లో తుది దశ కౌన్సెలింగ్ ప్రకటన వెలువడింది. ఇందులో తొలి 2 దశల్లో సీట్లు పొందిన అభ్యర్థులు కూడా ఆప్షన్లు ఇచ్చుకునే అవకాశం ఉంది. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏ కోర్సులో ఎన్ని ఖాళీలు ఉన్నా యో కాలేజీల వారీగా https://apeamcet.nic.in వెబ్‌సైట్లో సమాచారం అందుబాటులో ఉంచారు. ఈ తుదిదశ సీట్ల కేటాయింపు ఈ నెల 8న జరుగుతుంది. కాగా, ఎంసెట్ (బైపీసీ స్ట్రీమ్) తొలి దశ కౌన్సెలింగ్ ఈ నెల 8-10 తేదీల్లో, తుదిదశ కౌన్సెలింగ్ 22-24 తేదీల్లో జరగనుంది. తొలి దశ సీట్ల కేటాయింపు ఈ నెల 11న, తుది దశ 25న జరుగుతుంది.

రెండొందలు ఇవ్వలేదని..
బాలింతపై యాసిడ్

- మామూళ్లపర్వంలో ఘోరం
- బెజవాడ ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం
- సేవలకు డబ్బులు ఇవ్వలేదని దాడి



విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు

విజయవాడ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : సంతోషమయినా, చావు అయినా మూగిపోతారు. మామూళ్లంటూ వెంటబడతారు. అడుగుతారు. డిమాండ్ చేస్తారు. అడినంత ఇవ్వకపోతే బెదిరింపులకూ దిగుతారు. అక్కడితో ఆగకుండా.. బాలింతపై యాసిడ్ పోసిన ఘటన విజయవాడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం తాడిగడప గ్రామానికి చెందిన గురజా ప్రియాంకకి నొప్పులు రావడంతో విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఆమెకు గతనెల 15న శస్త్రచికిత్స చేయగా, మగబిడ్డకి జన్మనిచ్చింది. శస్త్రచికిత్స తర్వాత వేసిన కుట్లలో తేడా ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. మరికొంత కాలం ఆస్పత్రిలోనే ఉంచారు. కుట్లు విప్పడానికి ముందుగా ఎనిమా చేయాలని వైద్యులు...ఎఫ్‌ఎన్‌వోకి (ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ) పురమాయించారు. ఎఫ్‌ఎన్‌వో షరీఫా, ఆమె కోడలు కలిసి ప్రియాంకకు రెండు రోజుల క్రితం ఎనిమా చేశారు. దానికిగాను రెండొందల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బంధువులు చెరో యాభై రూపాయలు చేతిలో పెట్టారు. దీనిపై షరీఫా మండిపడింది. అక్కడే ఉన్న యాసిడ్‌బాటిల్‌ని ఎత్తి ప్రియాంకపై పోసింది. ప్రియాంక మోకాలు పైభాగమంతా కాలిపోయింది. బంధువులు ఫిర్యాదు చేయడంతో బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్న వైద్యులు.. ఈనాటికీ బాధ్యులను గుర్తించలేదు. దీనిపై ఆరా తీయడానికి ప్రయత్నించిన మీడియా ఎదుటే బాధితులపై హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామారావు చిందులేశారు. "నీకు న్యాయం చేస్తామని చెప్పాం కదా. మీడియాకు ఎందుకు చెప్పావు. మీడియాను తీసుకొస్తే భయపడతామా? నీ సంగతి చూస్తాం" అని బెదిరించారు. చానళ్లలో ఈ వార్త రావడంతో అధికారులు ముఖం చాటేశారు. బాధితురాలిని పరామర్శించడానికి కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ ఆస్పత్రికి వెళ్లారు. ఆ సమయంలో ప్రియాంక బదులు మరో యువతి అక్కడ కనిపించడంతో పద్మశ్రీ వెనుదిరిగారు.

అన్న చేతిని నరికిన చెల్లి

- పోలవరం పరిహారం పంపకంలో కత్తులు దూసుకొన్న కుటుంబం



ఆస్పత్రిలో పిచ్చయ్య

కుక్కునూరు, ఆగస్టు 1: డబ్బుల ముందు బంధాలూ బద్దలయిపోయిన ఘటన ఇది! పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు మండలం ముత్యాలంపాడు గ్రామానికి పోలవరం ముంపు పరిహారం అందింది. ఒక కుటుంబంలోని ముగ్గురు అన్నదమ్ములు, ఇద్దరు చెల్లెళ్లు వాటిని పంచుకోవాలి. పరిహారం డబ్బులు చెల్లెలు సంక్రాంతి సత్యవతి ఖాతాలో పడేలా చేశారు. అనంతరం ఆ డబ్బులను అందరూ పంచుకోవాలని నిర్ణయించారు. అన్నట్టుగానే ఆమె బ్యాంకు ఖాతాకు రూ. 10.50 లక్షలు జమ అయ్యాయి. డబ్బులు చేతికి వచ్చిన తరువాత.. సత్యవతి అడ్డం తిరిగింది. పంపకానికి ముందుకు రాలేదు. దీనిపై కుటుంబంలో కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సత్యవతిని మిగతావారు పొలంలో నిలేశారు. చెట్లు నరకడానికి తెచ్చిన కత్తితో సత్యవతి వారిపై తిరిగబడింది. ఈ క్రమంలో అన్నదమ్ముల్లో ఒకడైన పిచ్చయ్య చేతికి కత్తి తగిలి.. తీవ్రగాయం అయింది. అక్కడున్నవారిపై కారం చల్లి.. సత్యవతి పరారయింది.

ఉచిత విత్తనాలు రెడీ!

- వర్షాభావ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ సాగు
- ఉచితంగా కంది, మినుము, పెసర విత్తనాలు
- ఇది రైతుకు భరోసా ఇవ్వాల్సిన సమయం
- 'అనంత'లో వ్యవసాయశాఖ సమీక్ష

అమరావతి/అనంతపురం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): వర్షాభావంతో సాగు ప్రారంభంకాని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయశాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్ సోమవారం అనంతపురంలో వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై సమీక్షించారు. వర్షాభావాన్ని, తెగుళ్లను తట్టుకునే వంగడాలను రైతులకు అందించడంతోపాటు నీటి యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలపై వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో చర్చించారు. వర్షాభావం వల్ల సాగు చేపట్టని రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో అధికారులు విత్తన డిమాండ్‌పై దృష్టి సారించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ప్రత్యామ్నాయ పైర్లు వేసేందుకు కంది, ఆముదం, కొర్ర, సజ్జ, మినుము, పెసర వంటి విత్తనాలను రైతులకు సరఫరా చేయనున్నారు. విత్తన నిల్వలు, లభ్యత సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విత్తన సరఫరాపై రెండు రోజుల్లో తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమీక్ష సమావేశంలో హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ.. ఇది ఖరీఫ్ రైతుకు భరోసా ఇవ్వాల్సిన సమయమని, అధికారులు రైతులకు మరింత దగ్గరగా ఉండి ధైర్యం చెప్పాలని సూచించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ ఏడాది ఖరీఫ్‌కు ప్రతికూల వాతావరణం నెలకొని ఉందన్నారు. సీఎం చంద్రబాబు పరిస్థితిని గమనిస్తున్నారని, ఆ జిల్లాల రైతులకు భరోసా కోసం ప్రత్యామ్నాయ ప్రణాళికను తయారు చేయాలని ఆదేశించారన్నారు. రబీలో పంటలు అధికంగా సాగయ్యే నెల్లూరు జిల్లాను మినహాయిస్తే రాయలసీమతోపాటు ప్రకాశం జిల్లాలో ఖరీఫ్ పంటల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. ఈ ఏడాది అనంతపురంలో ఆరు లక్షల హెక్టార్లలో వేరుశనగ సాగవుతుందని అంచనా వేయగా ఇప్పటికి కేవలం 24 శాతమే విత్తనం పడిందన్నారు. తీవ్ర వర్షాభావమే ఇందుకు కారణమన్నారు. వేరుశనగ విత్తనం వేయడానికి జూలై 31వ నాటికే సీజన్ ముగిసిందన్నారు. ఇంకా వేరుశనగ విత్తనం వేయాల్సిన ఐదు లక్షల హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకోవాలని సూచించారు. ఒకవేళ ఆగస్టు మొదటి పక్షంలో వర్షాలు కురిసినా వేరుశనగ సాగుచేస్తే 40 శాతం దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారని వివరించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను జాగ్రత్తగా తయారు చేయాలని ఆదేశించారు. త్వరలో రైతురథం కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇదిలావుండగా, వర్షాభావం ఉన్న మండలాలతో పాటు రాయలసీమ జిల్లాల్లో నీటితడులు అందక, లక్షలాది ఎకరాల్లో ఎండుముఖం పట్టిన వేరుశనగ, కంది, పత్తి పైర్లను కాపాడేందుకు కార్యాచరణ ప్రణాళికలపై అధికారులు చర్చించారు.

జిల్లా	సాగు జరగాల్సింది	ఇప్పటి వరకు జరిగింది
	లక్షల హెక్టార్లలో	
అనంతపురం	8	1.95
కడప	1.36	0.22
కర్నూలు	6.34	3.64
చిత్తూరు	1.99	1.46
ప్రకాశం	2.43	0.45
నెల్లూరు	0.78	0.33

ప్రణాళికాబద్ధంగా ఎస్సీ కార్పొరేషన్ వ్యయం: జూపూడి

న్యూఢిల్లీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా ఎస్సీ కార్పొరేషన్ ప్రణాళికతబద్ధంగా నిధులను ఖర్చు చేస్తోందని, దళితుల అభివృద్ధికి తోడ్పడుతోందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ రావు అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ బాగా పని చేస్తోంటే... కార్పొరేషన్ రద్దవుతుందని జగన్ సొంత మీడియా అసత్యాలను ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. రాజకీయ కారణాల వల్లే ఆ పత్రిక తప్పుడు వార్తలను ప్రచురిస్తోందని విమర్శించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. గరగపర్రులో దళితులకు సామాజికంగా బహిష్కరించిన ఘటనలో బాధ్యులపై కేసులు పెట్టామని చెప్పారు.

భాష రాక బందీ!

- 6 నెలల శిక్షకు మూడేళ్లుగా జైలులోనే
- సౌదీ జైలులో మగ్గుతున్న కడప మహిళ
- శిక్ష పూర్తయినా విడుదల కాని దైన్యం
- పట్టించుకోని భారత ఎంబసీ అధికారులు



(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

పరాయి దేశం.. పరాయి భాష.. తెలుగు తప్ప మరో భాష తెలియని పరిస్థితి.. ఫలితంగా మూడేళ్లుగా ఆ అభాగ్యురాలు జైలులోనే మగ్గుతోంది. కడప జిల్లా పుల్లంపేట మండలం మల్లెంవారిపల్లెకి చెందిన పుటిక కృష్ణవేణి పేదరికంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచేందుకు సౌదీ వెళ్లింది. అక్కడ ఓ ఇంట్లో పనిమనిషిగా చేరింది. కొద్ది రోజులకు యజమాని కూతురు అనారోగ్యానికి గురికావడంతో ఆమె ఆలనాపాలనా చూసే బాధ్యత కృష్ణవేణిపై పడింది. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ వచ్చిన కృష్ణవేణిని ఓ రోజు యజమాని కూతురికి టానిక్‌కి బదులు మంచినీళ్లు ఇవ్వడంతో ఆమె మరణించింది. దీంతో తన కూతురి మరణానికి కృష్ణవేణి నిర్లక్ష్యమే కారణ ఎ ం టూ య జ మా ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2014 ఫిబ్రవరిలో పోలీసులు ఆమెను జైలులో పెట్టారు. విచారణ సందర్భంగా కోర్టు.. ఆమెకు తన వాదన వినిపించుకొనే అవకాశం ఇచ్చినా తెలుగు తప్ప మరో భాష రాకపోవడంతో ఆమె తన వాదనను చెప్పుకోలేకపోయింది. కొద్ది రోజులకే రియాద్‌లోని భారత ఎంబసీ అధికారులు జైలును సందర్శించారు. కృష్ణవేణి తనకు సాయం చేయాల్సిందిగా అధికారులను అర్థించినా ఫలితం లేకపోయింది. గల్ఫ్ న్యాయస్థానాల్లో ముద్దాయిల పక్షాన వాదించడానికి అవసరమైన న్యాయవాదుల నియామకం, ఫీజుల చెల్లింపు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఎంబసీలకు ఈ విషయంలో ఎలాంటి అధికారం ఉండదు. ఈ నిబంధన కారణంగా ఎంబసీ అధికారులు కూడా ఆమె గురించి పట్టించుకోలేదు. దీంతో మూడేళ్లుగా ఆమె జైలుకే పరిమితమైంది. ఇటీవల ఇస్లామిక్ షరియా న్యాయమూర్తులు తెలుగు మాట్లాడే అనువాదకుల గురించి వాకబు చేయగా ఒక వ్యక్తి దొరికాడు, అతను ఆమె వాదనను అరబ్బీలోకి అనువదించి కోర్టుకు నివేదించాడు. దీంతో న్యాయస్థానం, హత్యా నేరం ఆరోపణను తోసిపుచ్చింది. రోగిని చూసుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందంటూ కృష్ణవేణికి 6 నెలలు శిక్ష విధించారు. ప్రారంభంలోనే ఎంబసీ అధికారులు ఆమె పక్షాన వాదనలను వినిపించి ఉంటే ఆమె మూడేళ్లుగా జైలులో మగ్గాల్సిన దుస్థితి ఉండేది కాదు. ఇటీవల 6 నెలల శిక్ష పూర్తికావడంతో కృష్ణవేణి విడుదలకు జైలు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆమెకు పాస్ పోర్టు, విమాన టికెట్ సమకూరిస్తే జైలు నుంచి భారతదేశానికి పంపుతారు. భారత ఎంబసీ అధికారులు కృష్ణవేణికు టికెట్‌ను సమకూర్చేందుకు సైతం ముందుకు రావడం లేదు. మరోవైపు భార్య దుస్థితి తెలిసి కృష్ణవేణి భర్త మతిస్థిమితం కోల్పోయాడు.

'మద్దతు'తో మెరుగైన లబ్ధి

- **ప్రభుత్వ చర్యతో లబ్ధిపొందిన 59,753 మంది మిర్చి రైతులు**
- **137.33 కోట్లకు 100 కోట్లకు పైగా చెల్లింపులు**



9,15,082 క్వింటాళ్ల మిర్చి కొనుగోలు

గుంటూరు, ఆంధ్రజ్యోతి: పతనమైన మిర్చి ధరను నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 'మద్దతు ధర' పథకం రైతులకు కొండంత అండగా నిలిచి లబ్ధి చేకూర్చింది. ఈ పథకంతో నాణ్యత లేని కారణంగా ఎగుమతి వ్యాపారస్థులు తిరస్కరించిన మూడో కోత కాయలను కూడా వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో రైతులు విక్రయించుకున్నారు. రూ. వంద కోట్లకు పైగా నిధులను కేంద్ర సహకారం లేకుండానే ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకొనేందుకు వెచ్చించింది. జూన్ నెలాఖరుతోనే పథకం గడువు ముగియగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.137.33 కోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తూ వస్తోంది. గత ఏడాది మిర్చి పంట విస్తీర్ణం పెరిగిన కారణంగా సూపర్‌ఫైన్ క్వాలిటీ రకాలైన తేజ, బ్యాడిగి ధర క్వింటాల్ రూ. 3,500లకు పడిపోయింది. ఇక దేశవాళి మిర్చి రకాలకు రూ. 2,000 నుంచి రూ. 2,500 వరకే ధర లభించింది. దాంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. దీనిపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మంత్రులు సోమిరెడ్డి, ఆదినారాయణరెడ్డిలతో ఒక బృందాన్ని ఢిల్లీకి పంపించారు. అయితే కేంద్రం నుంచి ఆశించిన స్పందన రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే మిర్చికి మద్దతు ధర పథకాన్ని అమలు చేసింది. మిర్చికి వ్యాపారి కట్టిన రేటుకు అదనంగా క్వింటాల్‌కు రూ. 1,500 చెల్లించింది. ఈ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 59,753 మంది రైతులు వినియోగించుకొన్నారు. వారి వద్ద వ్యాపారస్థులు 9,15,082 క్వింటాళ్ల మిర్చిని కొనుగోలు చేయడంతో రైతులకు రూ. 137.33 కోట్లను చెల్లించే ప్రక్రియని ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటివరకు రూ. 100 కోట్లను 43,432 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. కోల్డ్‌స్టోరేజ్‌ల నుంచి వ్యాపారస్థులు సరుకును బయటకు తీసుకురాకుండా మార్కెట్ కమిటీ జాగ్రత్తలు తీసుకోవడం మూలంగా రైతులు ఇంత పెద్ద సంఖ్యలో ఎంఎస్‌పీ స్కీం ద్వారా లబ్ధి పొందేందుకు ఆస్కారం కలిగింది.

రోడ్డెక్కిన పోలవరం నిర్వాసితులు



విలీన మండలాల నుంచి ట్రాక్టర్లపై చింతూరు చేరుకుంటున్న నిర్వాసితులు

చింతూరు: 'పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పార్టీలకతీతంగా ఉద్యమిద్దాం...ప్రభుత్వం దిగి వచ్చే వరకూ పోరాడదాం.. మన కేక అమరావతిలో వినిపించాలి..ఢిల్లీ పెద్దలనూ కదిలించాలి.. అప్పటి వరకు అవిశ్రాంత పోరాటం చేద్దాం' అని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా చింతూరులో మంగళవారం పోలవరం నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. చట్టి కూడలి వద్ద మూడు గంటల పాటు జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈసందర్భంగా సున్నం రాజయ్య మాట్లాడుతూ 2019నాటికల్లా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని పదేపదే చెబుతున్న పాలకులు నిర్వాసితులను గాలికి వదిలేద్దామనుకుంటున్నారా అని ప్రశ్నించారు. విలీన మండలాల నిర్వాసితులకు పట్టిసీమ తరహాలోనే భూపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పునరావాసం విషయంలో గిరిజన, గిరిజనేతర అనే తేడా లేకుండా అందరికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 17,18 తేదీల్లో విలీన మండలాల్లో సంపూర్ణ బంద్ పాటిద్దామన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్ తదితరులు ప్రసంగించారు. ఆందోళనలో అధిక సంఖ్యలో విలీన మండలాల నిర్వాసితులు పాల్గొన్నారు.



నేడు బ్రహ్మానందరెడ్డి నామినేషన్

కర్నూలు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 11 గంటలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తారు. భారీ ఎత్తున నామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు టీడీపీ ఏర్పాట్లు చేస్తోంది. డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, మంత్రులు కాల్వ, సోమిరెడ్డి, నారాయణ, అమర్‌నాథ్‌రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, అఖిలప్రియ.. టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి హాజరు కానున్నారు.

అనుచరులు వద్దన్నా.. వైసీపీ వైపే!

- పార్టీ మారేందుకే చక్రపాణిరెడ్డి నిర్ణయం?
- రేపు నంద్యాలలో జగన్ సభ వేదికగా..

కర్నూలు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి వైసీపీలో చేరే విషయంపై అనుచరులు, కార్యకర్తలతో సమాలోచన జరిపారు. తన సొంత నియోజకవర్గం శ్రీశైలం నుంచి అనుచరులు, కార్యకర్తలను మంగళవారం నంద్యాలకు పిలిపించారు. తన స్వగృహంలో వారితో చర్చించారు. కార్యకర్తల నుంచి మిశ్రమ స్పందన రావడంతో కాస్త డైలమాలో పడినట్లు సమాచారం. అయితే.. గురువారం నంద్యాలలో వైసీపీ అధ్యక్షుడు జగన్ సమక్షంలో ఆ పార్టీలో చేరడం ఖాయమని సన్నిహితులు స్పష్టంగా చెబుతున్నారు. నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ టికెట్ రాదని భావించిన చక్రపాణిరెడ్డి అన్న, మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి వైసీపీలో చేరారు. చక్రపాణిరెడ్డి మాత్రం అన్న వేరు.. రాజకీయాలు వేరని, తాను టీడీపీలోనే కొనసాగుతానని అప్పట్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలై అధికార, ప్రతిపక్షాలు పోటాపోటీ ప్రచారానికి తెర తీశాయి. ఈ సమయంలో తమ్ముడు చక్రపాణిని అన్న మోహన్‌రెడ్డి కలిసి వైసీపీలోకి ఆహ్వానించారు. ఆ వెంటనే ఇన్‌చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు, ఎంపీ సీఎం రమేశ్ తదితరులు ఆయనతో మంతనాలు జరిపారు. తనకు శ్రీశైలం టికెట్ ఇస్తామని హామీ ఇస్తే పార్టీ వీడనని చక్రపాణిరెడ్డి వారితో అన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కార్యకర్తలు, ముఖ్య అనుచరులతో మంగళవారం సమావేశమయ్యారు. వారంతా పార్టీ మార్పుపై భిన్న స్వరాలు వినిపించారు. అయినప్పటికీ వైసీపీలో చేరేందుకే చక్రపాణిరెడ్డి సిద్ధమైనట్లు తెలుస్తోంది.

పిడుగుపాటుకు నలుగురి దుర్మరణం

దొనకొండ/దర్శి: ప్రకాశం జిల్లాలో మంగళవారం పిడుగుపాటుకు నలుగురు మృతిచెందారు. దొనకొండ మండలం యర్రబాలెం పొలాల్లో పిడుగుపడి పొలంపనులకు వెళ్లిన దంపతులు మోడి గురవయ్య (36), లక్ష్మి (30)తో పాటు పుల్లి సుబ్బారెడ్డి(60) మృతిచెందారు. అలాగే దర్శి మండలం ఎర్ర ఓబనపల్లెలో పొలం పనులకు వెళ్లిన గుంటూరు రామలింగమ్మ(75)మృతిచెందింది.

అనారోగ్యంతో జవాన్ మృతి

కర్లపాలెం, ఆగస్టు 1: గుంటూరు జిల్లా కర్లపాలెం మండలం పాతూరుకు చెందిన షేక్.బాజి(32) ఆర్మీలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బాజి 12 సంవత్సరాల నుంచి సైన్యంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈయన పశ్చిమబెంగాల్‌లోని సిల్లిగురి వద్ద విధులు నిర్వహిస్తూ రెండు రోజుల క్రితం ఆరోగ్యం సరిగాలేక ఆర్మీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం మృతి చెందినట్టు బాజీ సోదరుడు సుభానికి ఆర్మీ సెంటర్ నుంచి అధికారులు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న సోదరుడు సుభాని, బాజి భార్య ఫర్హీన్ ఢిల్లీకి వెళ్లారు.

'ప్రచ్ఛన్న' మేఘాలు

అమెరికా, రష్యా సంబంధాలు ఇంతవేగంగా క్షీణించిపోతాయని ఎవరూ ఊహించలేదు. అధ్యక్షపదవి నుంచి బరాక్ ఒబామా దిగిపోతున్న చివరి నెలల్లో రెండు దేశాల మధ్యా వేడి బాగా రాజుకుంది. ఇందుకు అధ్యక్షపదవికి పోటీపడిన ట్రంప్ ప్రధాన కారకుడు. ప్రచారంలోనే కాక, అధ్యక్షుడైన తరువాత కూడా రష్యా విషయంలో ట్రంప్ సానుకూలంగానే కనిపించారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఉభయదేశాల మధ్యా సంబంధాలు ఒబామా ఏలుబడిలో కంటే దిగజారిపోయి ఏకంగా ఘర్షణ వాతావరణం తలెత్తింది. రష్యామీద భారీ ఆంక్షలతో విరుచుకుపడే బిల్లును అమెరికన్ సెనేట్ ముక్తకంఠంతో ఆమోదించింది. దీనిపై సంతకం చేయబోతున్నట్టు ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయానికి ప్రతిగా రష్యా అధ్యక్షుడు 755 మంది అమెరికన్ దౌత్యసిబ్బందిని దేశంనుంచి పొమ్మన్నారు. ఈ భారీ కోతను రష్యా బోల్షివిక్ విప్లవం అనంతర వాతావరణంతోనూ, ప్రచ్ఛన్నయుద్ధ పరిస్థితులతోనూ విశ్లేషకులు సరిపోల్చుతున్నారు. డొనాల్డ్ ట్రంప్‌పై పుతిన్ మనసు పూర్తిగా విరిగిపోయిందనడానికి ఈ చర్య నిదర్శనం. ప్రస్తుతానికి మరే ప్రతీకారచర్యలూ తీసుకోబోనని పుతిన్ చెబుతున్నప్పటికీ, అమెరికా ధోరణి చూస్తుంటే కయ్యానికి దిగేవరకూ రష్యాను రెచ్చగొట్టేట్టుగానే ఉన్నది.

'అమెరికా వైఖరిలో మార్పు వస్తుందని దీర్ఘకాలం ఎదురుచూశాం. సమీప భవిష్యత్తులోనూ ఆ అవకాశాలు కనిపించడం లేదు' అంటున్నారు పుతిన్. గత ఏడాది డిసెంబరులో అమెరికా ఆంక్షలు విధిస్తూ, 35 మంది రష్యన్ దౌత్య సిబ్బందిని గూఢచర్యం ఆరోపణలపై బహిష్కరించినప్పుడు పుతిన్ ఎంతో సంయమనం పాటించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందన్న ఆరోపణలపై ఒబామా ఆగ్రహంతో ఈ పనిచేసినా, తాను ఎంతగానో నమ్మకం పెట్టుకున్న ట్రంప్ ఎలాగూ అధ్యక్షుడు కాబోతున్నారు కనుక, ఇంతలోగా వాతావరణాన్ని చెడగొట్టడం ఎందుకన్నది పుతిన్ ఆలోచన. కానీ, ట్రంప్ ఏలుబడిలోని ఈ ఆరునెలల కాలంలో మార్పు పెద్దగా లేకపోగా, మీడియాలోనూ, సెనేట్‌లోనూ రష్యా వ్యతిరేకత మరింత హెచ్చింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు రష్యా సహాయపడిందన్న ఆరోపణలపై దర్యాప్తు ఒకపక్క సాగుతుండగానే, అమెరికన్ కాంగ్రెస్ ఈ బిల్లును తయారుచేసి ముక్తకంఠంతో ఆమోదించింది. రష్యామీద ఏకపక్షంగా ఆంక్షలు సడలించే లేదా ఎత్తివేసే అధికారం ట్రంప్‌కు లేకుండా చేస్తున్నది ఈ బిల్లు. కచ్చితంగా సంతకం చేస్తానని ట్రంప్ అనడంతో ఇంతకాలమూ పాటించిన మర్యాదను రష్యా వదిలేయాల్సివచ్చింది. ఆయుధాలు సహా అనేక ఉత్పత్తుల ఎగుమతులను అడ్డుకుంటూ ఈ కొత్త ఆంక్షలు రష్యాను ఆర్థికంగా మరింత దెబ్బతీస్తాయన్నది వాస్తవం. ఇప్పటికే ఒబామా ఏలుబడిలో వచ్చిపడ్డ ఆంక్షలతో ఆ దేశం కష్టాల్లో ఉన్నది. వాటిని ట్రంప్ ఎత్తివేస్తారనీ, ఆయన మరింత చేయూతనిస్తే వచ్చే ఏడాది మార్చిలో జరగబోయే అధ్యక్ష ఎన్నికల నాటికి దేశాన్ని ఆర్థికంగా గాడినపడవేయవచ్చుననీ, ప్రజలకు మరిన్ని హామీలు గుప్పించవచ్చునని పుతిన్ ఆశించారు. కానీ, పరిస్థితి ఇందుకు భిన్నంగా మారిపోయింది. ఈ సరికొత్త ఆంక్షలతో పుతిన్ ఇప్పుడు అమెరికా వ్యతిరేకతే ప్రచారాస్త్రంగా మార్చుకోవలసి వస్తుంది. ఇరాన్, ఉత్తరకొరియాల మిసైల్ కార్యక్రమాన్ని నిలువరించే లక్ష్యంతో, ఈ రెండు దేశాల కోసం తయారుచేసిన ఆంక్షల బిల్లులో రష్యాను కూడా చేర్చి అమెరికన్ కాంగ్రెస్ ట్రంప్‌పైనా, పుతిన్‌పైనా ఆగ్రహం తీర్చుకుంది. ఈ బిల్లును జర్మనీ, ఫ్రాన్స్‌లు వ్యతిరేకించడం, ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలకు సహకరించేది లేదని జర్మనీ ప్రకటించడం చూస్తే, యూరప్‌లోని తన నాటో మిత్రులతో కూడా అమెరికా అనవసరపు ఘర్షణ కొనితెచ్చుకుంటున్నదని అనిపిస్తుంది. ఉత్తర కొరియా విషయంలో చైనా ఏమీ చేయడం లేదని వాదిస్తున్న అమెరికా ఇప్పుడు ఆ దేశాన్ని కూడా ఆంక్షలతో దారికితెస్తానంటున్నది.

అమెరికా రష్యాలు కలసి పనిచేసిన సందర్భాలు తక్కువే అయినప్పటికీ, అవి సత్ఫలితాన్నే ఇచ్చాయి. ప్రపంచానికి మేలు చేకూర్చిపెట్టే నిర్ణయాలు కొన్ని ఈ రెండు దేశాలూ చేయీచేయీ కలిపినప్పుడు జరిగాయి. ఇరాన్ ఒప్పందం ఇందుకు మంచి ఉదాహరణ. సిరియా విషయంలోనూ రెండు దేశాలూ చివరిదశలో రాజీపడినందుకు ఫలితం దక్కింది. అక్కడ కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చింది. ఇస్లామిక్ స్టేట్‌ను తరిమికొట్టడంతో పాటు, సిరియాను దారికి తేవడం త్వరలోనే సాధ్యపడుతుందని ప్రపంచం నమ్ముతున్న తరుణంలో రష్యామీద కారాలూ మిరియాలూ నూరుతున్న అమెరికన్ కాంగ్రెస్ వైఖరి వాతావరణాన్ని పూర్తిగా మార్చేసింది. రష్యా అవసరం తీరిపోయింది కనుక ఇక దానిని దూరం పెట్టి యుద్ధఫలాలు తానే నొల్లుకోవాలన్నది అమెరికా ఆలోచన కావచ్చు. కానీ, వరుస పరీక్షలూ ప్రయోగాలతో అమెరికా ప్రధాన నగరాలను ధ్వంసం చేయగలిగే మిసైళ్ళను తయారుచేస్తూ పోతున్న ఉత్తరకొరియాను దారికితెచ్చుకోవాలంటే చర్చలు తప్ప అమెరికాకు మరోదారిలేదు. ఇందుకు రష్యా సహకారం ఎంతగానో ఉపకరిస్తుంది. అఫ్ఘానిస్థాన్‌ను దారిన పడవేయగలిగింది కూడా రష్యాయే. చేయీచేయీ కలిపి పలు సమస్యలు పరిష్కరించవలసిన రెండు అగ్రదేశాలూ ఇందుకు భిన్నంగా కయ్యానికి కాలుదువ్వుతూ ప్రపంచానికి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. ఆర్థికంగానూ, దౌత్యపరంగానూ ఉద్రిక్తతలు పెంచుకుంటూ పోతే అవి అంతిమంగా యుద్ధానికి దారి తీస్తాయి. అమెరికా వైఖరి ప్రపంచానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నది.

భాష తోడు లేని ఎడారిలో..

ఎడారిలో ప్రయాణం. వందల కిలోమీటర్ల దూరం కారు డ్రైవింగ్ చేసి అలిసిపోయాను. నడి ఎడారి సమీపంలో ఆగి సేద దీరుతున్నాను. 'వసంతం' సినిమాలో నాకు నచ్చిన 'అమ్మో...' అనే పాట వింటున్నాను. పాట ఆనందంలో ఓలలాడుతూ, అటుగా వెళ్ళుతున్న ఒక యువకుడు ఉత్సాహంగా నా కారు సమీపంలోకి వచ్చిన విషయాన్ని గమనించలేదు. పాటలు వినడం పూర్తయిన తరువాతనే అతన్ని చూశాను. నా వైపు ఆసక్తిగా, ఆశగా చూస్తున్నాడు. మర్యాదగా పలుకరించగా 'మీరు తెలుగు వారా అన్నా' అని అడిగాడు. అవునని సమాధానం చెప్పి, అతని యోగక్షేమాలు విచారించాను. ఎక్కడలేని సంతోషంతో కాళ్ళ మీద పడ్డాడు. చాలా సంవత్సరాల తర్వాత తెలుగులో మాట్లాడుతున్నట్లుగా ఆ ఎడారి మిత్రుడు చెప్పాడు, అదీ మాతృభాషా ఆత్మీయత...

కానీ బతుకుదెరువుకు కన్న ఊరు నుంచి వేలాది మైళ్ళ దూరం వచ్చిన వారికి స్థానిక భాష రాకపోతే అనేక సమస్యలు ఎదురవుతాయి. అవి కొన్ని సందర్భాలలో ప్రాణాలమీదకు వస్తాయి. ఈ ఎడారి దేశాలలో జీవనోపాధికై తెలుగురాష్ట్రాల గ్రామీణ ప్రాంతాల నుంచి పలువురు మహిళలు వస్తున్నారు. వారికి పూర్తిగా తెలుగు మినహా మరే భాష వచ్చి వుండదు. కనీసం తెలిసి వుండదు. ఇటువంటి మహిళలు ఈ ఎడారి దేశాలలో ఏమైనా కేసులలో చిక్కుకొంటే ఇక వారికి దేవుడే దిక్కు. తమ గోడు వెళ్ళబోసుకోవడానికి లేదా తమపై ఆరోపణలు నిరాధారమైనవని చెప్పుకోవడానికి కూడా వారు దేవుడికి మొక్కాల్సి ఉంటుంది. న్యాయస్థానంలో తమ భాషలో తమ వాదన వినిపించడానికి వీరికి అవకాశం వచ్చే సరికి జరగవల్సిన నష్టం జరిగిపోతుంది. బతుకు దాదాపుగా వ్యర్థమైపోతుంది.

సరిగ్గా ఇటువంటి విపత్కర పరిస్థితిలో సౌదీ అరేబియా జైలులో కడప జిల్లా మహిళ ఒకరు ఖైదీగా మగ్గిపోతున్నారు. స్వదేశంలో అమె భర్త మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి వెళ్ళిపోగా ఆ దంపతుల సంతానమైన నలుగురు చిన్నారుల జీవితాలు ఛిన్నాభిన్నమైపోయాయి. కడప జిల్లా పుల్లంపేట మండలానికి చెందిన పుటిక కృష్ణవేణి కేవలం భాషాపరమైన సమస్యతో మూడు సంవత్సరాలుగా కటకటాల వెనుక వెక్కి వెక్కి ఏడుస్తూ కాలం వెళ్ళదీస్తోంది. ఒక ఇంట్లో పని చేయడానికి సౌదీకి వచ్చిన కృష్ణవేణి అనారోగ్యంతో ఉన్న తన యాజమాని కూతురికి మందుకు బదులుగా నీళ్ళు ఇవ్వడంతో మరణించింది. దీంతో తన కూతురి మరణానికి కృష్ణవేణి నిర్లక్ష్యమే కారణమంటూ ఆమె యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కృష్ణవేణి జైలు పాలయింది. 2014 ఫిబ్రవరి నుంచి ఆమె జైలులో కునారిల్లుతోంది. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్‌తో పాటు పోలీసులు కూడా తన వాదనలు విన్పించడానికి ఆమెకు పూర్తి అవకాశమిచ్చారు. అయితే తెలుగు భాష తప్ప మరో భాష రాకపోవడంతో కృష్ణవేణి తన వాదనను వినిపించలేకపోయింది. సైగల ద్వారా చెప్పే ప్రయత్నం కూడా చేసింది. ఇలా తన వాదనను చెప్పుకోవడానికి నానా అవస్థలు పడింది. సహాయం కొరకు అల్లాడిపోయింది.

> **ఎడారి దేశాలకు జీవనోపాధికై వచ్చే తెలుగు రాష్ట్రాల గ్రామీణ మహిళలకు అరబ్బి భాషలో కనీస పరిజ్ఞానం వుండదు. స్థానికులతో మాట్లాడేటప్పుడు వీరు చెప్పేది అవతలి వ్యక్తులకు అర్థం కాదు, స్థానికులు చెప్పేది వీరికి అర్థం కాదు. ఇటువంటి పరిస్థితులలో సహజంగా జరిగే తప్పులు, పొరపాట్లు ఇరుపక్షాల వారికి అమితంగా ఇబ్బందులు కల్గిస్తున్నాయి.**

జైలులో కృష్ణవేణిని కలిసిన భారతీయ ఎంబసీ అధికారులు కూడా భాషాపరమైన సమస్య కారణాన ఆమె వాదనను అర్థం చేసుకోలేకపోయారు. ఈ రకంగా రెండున్నర సంవత్సరాలుగా జైలులో మగ్గుతున్న కృష్ణవేణి కేసు గురించి జైలు అధికారులు న్యాయస్థానానికి చెప్పగా, న్యాయమూర్తులు ఆమె కేసుపై దృష్టి సారించారు. కృష్ణవేణితో ఆమె భాషలో మాట్లాడగల వ్యక్తుల గూర్చి గాలించగా కర్ణాటకకు చెందిన సయ్యద్ ముజాహిద్ అనే ఒక వ్యక్తి దొరికాడు. సయ్యద్ పూర్వీకులు అనంతపురం జిల్లాకు చెందిన వారు కావడంతో అతనికి తెలుగు తెలుసు. కృష్ణవేణి చెప్పిన విషయాలను అతను తెలుగు నుంచి అరబిక్ భాషలోకి అనువదించి న్యాయస్థానానికి నివేదించాడు. ఈ విషయాలతో నిజానిజాలు తెలుసుకున్న న్యాయమూర్తులు కృష్ణవేణిపై ఆమె యాజమాని మోపిన హత్యా నేరం ఆరోపణను త్రోసిపుచ్చారు.

కృష్ణా జిల్లా జగ్గయ్యపేట, తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెప్పుకోలేక ఒక మహిళ గతంలో పూర్తిగా ఒక సంవత్సరం జైలులో మగ్గింది. భాషాపరమైన కారణాన కడప జిల్లాకు చెందిన అనసూయ అనే మహిళ కూడ సుదీర్ఘ కాలం జైలులో గడిపింది.

ఒకసారి ఒక జైలులో హైదరాబాద్ నగరానికి చెందిన ఒక మహిళ, కామారెడ్డి జిల్లా తాడ్వాయి వాసి అయిన ఒక గిరిజన యువతి, తూర్పు గోదావరి జిల్లా మలికిపురం మండల వాస్తవ్యురాలు ఒకరు, కడప జిల్లా సుండుపల్లి మహిళ ఒకరు ఉండగా ఈ నలుగురి యాసలో ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించిన తోటి భారతీయ మహిళలు విస్మయం చెందారు.

గల్ఫ్ దేశాలకు వచ్చే తెలుగు రాష్ట్రాల గ్రామీణ మహిళలకు అరబ్బి భాషలో కనీస పరిజ్ఞానం వుండదు. స్థానికులతో మాట్లాడేటప్పుడు వారు చెప్పేది అవతలి వ్యక్తులకు అర్థం కాదు, స్థానికులు చెప్పేది వీరికి అర్థం కాదు. ఇటువంటి పరిస్థితులలో సహజంగా జరిగే తప్పులు, పొరపాట్లు ఇరుపక్షాల వారికి అంటే అటు యజమానులకు ఇటు ప్రవాస తెలుగు మహిళలకు అమితంగా ఇబ్బందులు కల్గిస్తున్నాయి.


■ మొహమ్మద్ ఇర్ఫాన్
ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి

నితీశ్ నిర్ణయంలో మరో కోణం

నిత్యజీవన రంగంలో టెక్నాలజీ మారిపోతున్నట్టే రాజకీయాల గ్రామర్ కూడా మారుతూ ఉంటుంది. కొత్త నుడికారం, పరిభాష ప్రవేశిస్తూ ఉంటాయి. మారిపోయే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో కొందరు వెనకబడి అస్తిత్వప్రమాదంలోకి జారిపోవడం చూస్తూనే ఉంటాం. రాజకీయాల్లోనూ అదే జరుగుతోంది. కుటుంబపాలన, నేరశక్తులకు ఆశ్రయం, అవినీతితో కూడిన పాత గ్రామర్‌ను జీర్ణించుకుని అందులోంచి బయటపడలేకపోయిన లాలూ ప్రసాద్ యాదవ్ అధికారభ్రష్టతను కొనితెచ్చుకున్నారు. ఆయనకు భిన్నంగా నితీశ్ కుమార్ కొత్త రాజకీయ గ్రామర్‌ను ఒంటబట్టించుకున్నా, మధ్యలో పాత గ్రామర్ లో ఇమడలేక ఎన్డీయేలోకి పునఃప్రవేశించి ప్రధాని పదవికి అర్హుడన్న ఇమేజిని స్వహస్తాలతో తుడిచిపెట్టుకున్నారు. మొత్తం మీద ఉభయులకూ నష్టం జరిగింది.

ఆర్థిక సంస్కరణల దరిమిలా 'అభివృద్ధి' అనే మాట రాజకీయ పరిభాషలోనూ, గ్రామర్ లోనూ కొత్తగా వచ్చి చేరింది. అయితే పాత గ్రామర్‌కు చెందిన అవినీతీ దానిని వెన్నంటి రావడంతో ఈ తరహా అభివృద్ధి తీవ్ర వివాదాస్పదంగా మారి 'అవినీతిరహిత అభివృద్ధి' అనే కొత్త పదబంధాన్ని ముందుకుతెచ్చింది. కాంగ్రెస్, లాలూల 'అవినీతి' పరిమాణంతో పోల్చితే తక్కువ 'అవినీతి'కర పక్షంగా జనం భావించే బీజేపీకి ఈ అవినీతిరహిత అభివృద్ధి అనే నినాదాన్ని రాజకీయాస్త్రంగా ప్రయోగించే వెసులుబాటు కలిగింది. పదిహేడేళ్ల పాటు ఎన్డీయేలో ఉండి, బీజేపీ భాగస్వామ్యంతో బీహార్‌ను ఏలిన నితీశ్ కుమార్ కొత్త రాజకీయ గ్రామర్‌కు చెందిన ఈ నినాదాన్ని అందిపుచ్చుకున్నారు. కానీ ఎన్డీయే నుంచి బయటపడి అవినీతిముద్ర గాఢంగా పడిన లాలూతో పొత్తు పెట్టుకుని ప్రభుత్వాన్ని నడిపిన గత 20 మాసాల అనుభవం ఆయనకు సుఖం కలిగించకపోవడం సహజమే. కొత్త గ్రామర్‌కు, పాత గ్రామర్‌కు మధ్య ఏర్పడిన ఘర్షణతో వారి పొత్తు సమానవేగం లోపించిన రెండెడ్ల బండి నడకలా పరిణమించింది. ఈ పరిస్థితిలో ఆయన ముందున్నవి మూడే మార్గాలు: లాలూకు చెందిన పాత గ్రామర్‌తో రాజీ పడడం, లేదా సాహసించి కొత్తగా ఎన్నికలకు సిద్ధమవడం, లేదా తిరిగి ఎన్డీయే గూటిలోకి చేరి కొత్త గ్రామర్‌ను కాపాడుకోవడం. రాజకీయనైతికతను, ఇమేజినీ బలిపెట్టవలసివచ్చినాసరే, 'బీహార్ అభివృద్ధి' ఒక్కటే లక్ష్యమంటూ ఆయన మూడో మార్గాన్నే ఎంచుకున్నారు.

అసలు నితీశ్ కుమార్ ఎదుర్కొన్న సమస్య ఏమిటి; రాజకీయ గ్రామర్ మార్చుకున్నా అధికారం కోసం రాజకీయనైతికతను, ఇమేజిని ఆయన ఎందుకు బలిపెట్టవలసివచ్చిందన్నవి ఇక్కడ తలెత్తే ప్రశ్నలు. బీజేపీ అమలు చేస్తున్న రాజకీయవ్యూహాన్ని అర్థం చేసుకోవడంలోనే ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయి. విపక్షాలను తుడిచిపెట్టి దేశవ్యాప్తంగా తన అధికారాన్ని స్థాపించుకోడానికి బీజేపీ ప్రధానంగా రెండు ముఖాల వ్యూహాన్ని అమలు చేస్తోంది. మొదటిది, అవినీతిరహిత అభివృద్ధి, సుపరిపాలన వగైరా నినాదాలతో జనానికి తేలికగా అర్థమై ఆకట్టుకునే పరిపాలనా సంబంధమైన వ్యూహం. రెండోది, హిందుత్వ, జాతీయతావాదం, లేదా సాంస్కృతిక జాతీయతావాదం, దేశభక్తి వగైరా నినాదాలతో కూడిన భావజాల సంబంధమైన వ్యూహం. ఈ రెండూ మళ్ళీ పరస్పర సంబంధం లేనివి కావు. తనదైన భావజాలంతో మిళితమైన పరిపాలనకు రూపురేఖలు కల్పించడమే బీజేపీ లక్ష్యం. తన భావజాలాన్ని జనంలోకి తీసుకు వెళ్ళే ప్రయత్నంలో పాలనా సంబంధమైన జనాకర్షక నినాదాలను అది ముఖోటా గానూ వాడుకుంటోంది. కాంగ్రెస్‌కు, లాలూ వంటి నేతలకు ఉన్న అవినీతి కుంభకోణాల చరిత్ర నుంచి సందు చేసుకుంటూ తన భావజాలమనే ఏనుగును ప్రవేశపెట్టడం బీజేపీ సహా సంఘపరివార్ లక్ష్యం. కాంగ్రెస్ విషయానికే వస్తే యూపీయే–2లో వెల్లువెత్తిన అవినీతి ఆరోపణలతో 2014 ఎన్నికల నాటికే సగం చచ్చిన ఆ పార్టీ కేంద్రంలోనూ, ఆయా రాష్ట్రాలలోనూ అధికారపతనం రూపంలో భారీ మూల్యం చెల్లించుకుంది. పరిపాలనలో పారదర్శకతను తెచ్చే సమాచార హక్కు చట్టం వంటి సంస్కరణలను తనే తెచ్చి కూడా అవినీతి ఆరోపణలు, పారదర్శకతా లోపం నిండిన పాత గ్రామర్ నుంచి ఆ పార్టీ బయటపడకపోవడం, వెనకటి కంటే ఎక్కువ వ్యాప్తిని తెచ్చుకున్న ఎలక్ట్రానిక్, ప్రింటు మీడియాల ప్రభావాన్ని గమనించకపోవడం ఈ పతనానికి కారణం. అయినాసరే, శత్రుశేషం ఉండకూడదన్న చాణక్యనీతిని అనుసరించి 'కాంగ్రెస్ ముక్త్ భారత్' నినాదంతో ఆ పార్టీనీ, వివిధ ఆరోపణలతో ఇతర విపక్షాలనూ పూర్తిగా కడతేర్చే వ్యూహాన్ని బీజేపీ నిర్విరామంగా అమలు చేస్తోంది. జాతీయ, ప్రాంతీయ స్థాయిలలో గత మూడేళ్లలో చాపకింద నీరులా విస్తరిస్తూ వచ్చిన 'కమిటెడ్ మీడియా' ఇందుకు తన వంతు సహాయసహకారాలు అందిస్తోంది. వివిధ స్కాములను పురస్కరించుకుని తన ప్రభుత్వంపై అన్ని వైపుల నుంచి జరుగుతున్న దాడులపట్ల నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ దీర్ఘమౌనాన్ని పాటించిన వ్యక్తిగా కళంకాన్ని తెచ్చుకున్న సంగతి తెలిసినదే. నేటి కమిటెడ్ మీడియా పుణ్యమా అని, బీజేపీ ప్రభుత్వాలపై ఎలాంటి అవినీతి ఆరోపణలు వచ్చినా వెనకటిలా మీడియా దాడి జరిగే అవకాశమే కనిపించడం లేదు. మీడియాలో కూడా చీలిక పదునెక్కడం, కొన్ని వార్తా చానెళ్ల 'గ్లోరిఫైడ్ దూరదర్శన్' లుగా పేరు తెచ్చుకోవడం ఈ రంగంలో ఈ మూడేళ్లలో పొటమరించిన పరిణామం. అవినీతిరహిత అభివృద్ధి అనే అస్త్రంతో విపక్షాల పని పడుతూ ఆత్మరక్షణలోకి నెట్టివేయడానికి తగిన వాతావరణాన్ని ఇది బీజేపీకి కల్పించింది.



ఈ దశలో విపక్షాల నిస్సహాయత కూడా రెండు ముఖాలుగా వ్యక్తమవుతోంది. మొదటిది, అవినీతికి సంబంధించిన దాడినుంచి తమను కాపాడుకోవడంలో వైఫల్యం. బీజేపీ విసిరిన అవినీతి రహిత అభివృద్ధి అనే కొత్త గ్రామర్‌కు చెందిన సవాలును దీటుగా ఎదుర్కోవడంలోనే తమ పునరుజ్జీవనం ఇమిడి ఉందన్న స్పృహ వాటిలో ఇప్పటికీ అంకురించకపోవడం సహా ఇందుకు అనేక కారణాలు. తన కుమారుడు తేజస్వి యాదవ్‌పై వచ్చిన ఆరోపణలను పురస్కరించుకుని మహా ఘట్ బంధన్‌ను కాపాడుకోవడం లక్ష్యంగా పుత్రవ్యామోహాన్ని లాలూ యాదవ్ త్యాగం చేసి ఉంటే ఆ మేరకు తెచ్చుకున్న నైతిక బలంతో బీజేపీని ఎదుర్కోగలగడమే కాదు, అధికారాన్నీ నిలుపుకుని ఉండేవారు. రెండవది, భావజాలపరంగా వ్యక్తమవుతున్న విపక్షాల నిస్సహాయత. మతసామరస్యంతో కూడిన లౌకికవాదం, వైవిధ్యవంతమైన భారతీయ సమాజం అనే పటిష్ఠమైన పోటీ భావజాలం విపక్షాలకూ ఉంది. కానీ ఆ భావజాలం ఆసరాతో గట్టిగా నిలదొక్కుకుని బీజేపీ భావజాలంపై ఎదురుదాడి చేయడంలో అవి విఫలమవుతున్నాయి. కర్ణుని చావుకు లానే ఇందుకు అనేక కారణాలు. అవినీతి, దుష్పరిపాలన మొదలైన పాత గ్రామర్‌కు చెందిన అవలక్షణాలు తమ భావజాలాన్ని గొంతెత్తి చాటుకోవడానికి అవసరమైన నైతికబలాన్ని హరిస్తున్నాయి. దాంతో లౌకికవాదం వంటి నినాదాలు అర్థస్ఫూర్తిని కోల్పోయి డొల్లలుగా మారి హిందుత్వ, సాంస్కృతిక జాతీయతావాదం, దేశభక్తి వంటి బీజేపీ మార్కు నినాదాలకు దారి వదిలేశాయి. మొదటిసారి కేంద్రంలో అందివచ్చిన ఏకపక్షాధికారం, శతాబ్దాల లోతుల్లో వేళ్లూనుకున్న తన భావజాలానికి కొత్త తళుకులద్ది దేశమంతటా పాదుకొలపడానికి బీజేపీకి గొప్ప అవకాశాన్ని ఇచ్చింది. ఆపైన పరిపాలనకు సంబంధించి కొత్త గ్రామర్‌ను అది ఆకళించుకోగలిగింది. ఈ రెండూ కలసి ఆ పార్టీకి నూతన యవ్వనాన్ని తెచ్చి అపూర్వమైన జవసత్వాలను నింపాయి. ఆ విరగబాటు రకరకాల రూపాలు ధరిస్తూ హద్దులు దాటడమూ చూస్తున్నాం. ఇందుకు భిన్నంగా విపక్షాలు తమలానే విశ్వసనీయతాసంక్షోభాన్ని ఎదుర్కొంటూ నిస్సారంగా ధ్వనిస్తున్న లౌకికవాదభావజాలంతో బీజేపీ భావజాలపు దాటిని అడ్డుకోడానికి ఆపసోపాలు పడుతున్నాయి.


ఈవిధంగా అటు అవినీతి ముఖంగానూ, ఇటు భావజాల ముఖంగానూ బీజేపీ వైపు నుంచి జరుగుతున్న దాడి నుంచి తనను రక్షించగల బలమైన ఆయుధాలు ఏవీ అందుబాటులో లేని నిస్సహాయత నితీశ్ కుమార్‌ది. అధికారాన్ని పణంగా పెట్టి తనే లౌకికవాద మెసయ్యాగా అవతరించి ఉండవచ్చు. కానీ ఆమేరకు త్యాగబుద్ధి లోపించడం వ్యక్తిగతంగా ఆయన పరిమితీ, బలహీనతా అనుకుందాం. నిజానికి ఇక్కడ గమనించాల్సింది నితీశ్ కుమార్ అనే వ్యక్తిని కాదు, ఆయన ఫిరాయింపు బయటపెడుతున్న విపక్షాల ఉమ్మడి దుర్దశను. ఈపరిస్థితిలో భావజాల కురుక్షేత్రంలో బీజేపీని ఢీకొనడానికి తగిన పాశుపతాన్ని విపక్షాలు ఎలాసృష్టించుకుంటాయి, అందుకు ఎంత నియమనిష్ఠలతో తపస్సుకు పూనుకుంటాయన్నవి నితీశ్ ఉదంతం ముందుకు తెస్తున్న ప్రశ్నలు.

■ భాస్కరం కల్లూరి

జనవాక్యం

చైనా వస్తు బహిష్కరణకు పిలుపు


చైనా నుంచి భారత్‌కు ఎదురవుతున్న ప్రమాదాలు, బెదిరింపులు, ఆక్రమణ ధోరణులు రోజురోజుకూ శ్రుతిమించిపోతున్నాయి. చైనా భారత్‌పై భౌతిక, ఆర్థిక, బౌద్ధిక, సాంస్కృతిక, వ్యూహాత్మక దురాక్రమణ చేస్తూ ఉంది. ఈ పరిణామాలన్నీ దేశ సార్వభౌమత్వంపై దాడిగా మనం నిర్ధారించుకోవాలి. చైనా విస్తరణవాదం, సామ్రాజ్యవాద ధోరణులకు మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దౌత్య సంబంధాలు కంటగింపుగా మారినట్లు స్పష్టమవుతుంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా కార్యక్రమాలతో భారత్‌కు భారీగా పెట్టుబడులు వస్తుండడంతో పరిశ్రమల సంఖ్య, ఉత్పాదకత పెరగడం, భారత్‌కు తమ ఎగుమతులు తగ్గడం, తమ వ్యాపారంపైనా, దేశ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం చూపుతున్నాయని చైనా కుతంత్రాల దూకుడు పెంచింది. మన విదేశీమారక ద్రవ్య ఖర్చులో 41శాతం చైనాకు చేరుతోంది. పెట్రోలు దిగుమతి పక్కన పెడితే ఈ ఖర్చు 60 శాతానికి చేరుతుంది. చైనా దిగుమతుల ఖర్చు మన వస్తుఉత్పత్తి రంగపు మొత్తం ఉత్పత్తిలో 24 శాతం ఉంటుంది. అంటే చైనా వస్తువుల దిగుమతుల వల్ల మన దేశంలో ఉత్పత్తి, ఉపాధి రంగాల్లో 1/4 వంతు నష్టపోతున్నామన్నమాట. దీని వల్ల మన పరిశ్రమలు మూతపడుతున్నాయి. మనం మళ్ళీ వాటిని పునరుద్ధరించుకోవాలి. చైనాను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ చర్యలతో పాటు దేశభక్త పౌరులుగా మనపైనా బాధ్యత ఉంది. అందుకు చైనా వస్తు బహిష్కరణ చేయాలి. తమ దేశంలో తయారైన చౌకబారు వస్తువులను, తక్కువ ధరకు భారత్‌లో డంప్ చేయడం ద్వారా భారత ఆర్థిక శక్తిని అడ్డుకోవాలని చైనా గత దశాబ్దాల కాలంగా ప్రయత్నం చేస్తోంది. చైనా కుతంత్రాలను ఎదుర్కొనేందుకు చైనా వస్తుబహిష్కరణ మంత్రాన్ని ప్రజలకు వివరించాలి. జూలై 8, 9 తేదీల్లో ఆగ్రా వద్ద భారత్ టిబెట్ సహయోగ్ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం చైనా వస్తు బహిష్కరణపై దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్ళుగా ఆర్ఎస్ఎస్, స్వదేశీ జాగరణ మంచ్ లాంటి అధిక సంఖ్యలో మానవ వనరులు కలిగిన సంస్థలు తమ కార్యాచరణను ప్రకటించాయి. జూలై చివరి వరకు సన్నాహక సమావేశాలు, ఆగస్టు 1 నుంచి 15 వరకు చైనా వస్తు బహిష్కరణపై పలు కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాయి. మన వస్తువులు కాస్త నాణ్యత తక్కువగా ఉన్నా, ఖరీదు ఎక్కువగా ఉన్నప్పటికీ దేశాభివృద్ధి కోసం, మన యువతకు ఉపాధి అవకాశాలు అందడం కోసం స్వదేశీ వస్తువులనే కొందాం.



- కొట్టె మురళీకృష్ణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, కరీంనగర్

చిరస్మరణీయుడు పింగళి

భారతదేశానికి గౌరవ చిహ్నమైన జాతీయ జెండాను రూపొందించిన పింగళివెంకయ్య తెలుగువాడు కావడం మనందరికీ గర్వకారణం. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వెంకయ్య మంచి ఉపన్యాసకుడిగా, వ్యవసాయ క్షేత్రాభివృద్ధికి తోడ్పడిన మహోన్నతవ్యక్తిగా ఖ్యాతి గాంచారు. వెంకయ్య బహుభాషా వేత్త. ఆంగ్లంతో పాటు జపనీస్, సంస్కృతం, ఉర్దూ భాషలను అనర్గళంగా మాట్లాడగలిగేవారు. ఉన్నత విద్య కోసం 19వ ఏటనే దక్షిణాఫ్రికా వెళ్ళిన వెంకయ్యకు అక్కడ గాంధీజీతో పరిచయం ఏర్పడింది. ఆ సమయంలో అక్కడి బోయర్ ఉద్యమంలో ఇద్దరూ కలిసి పాల్గొన్నారు. భారత్‌కు తిరిగి వచ్చి కొంతకాలం మద్రాసులో ప్లేగు వ్యాధి నిరోధక అధికారిగా పనిచేశారు. అర్థశాస్త్రం చదివేందుకు మళ్ళీ కొలంబో వెళ్ళారు.



కొలంబో నుంచి తిరిగొచ్చాక రాజా నాయని రంగారావు బహదూర్ కోరికపై వెంకయ్య కొంతకాలం మునగాల ఎస్టేట్‌లో ఉన్నారు. ఈ సమయంలోనే కంబోడియా పత్తిపై విశేష పరిశోధన చేశారు. ఈ పరిశోధనను అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం గుర్తించడంతో ఆయన్ని 'పత్తి వెంకయ్య'గా పిలిచేవారు. ఆ తరువాత ఆంధ్ర జాతీయ కళాశాల అధ్యాపకునిగా పనిచేశారు. విద్యార్థులకు వ్యవసాయ రంగంలో మెలకువలు నేర్పించేవారు. విద్యార్థులతో పలు వ్యవసాయ పరిశోధనలు చేయించారు. భారతదేశ చరిత్ర పాఠాలను బోధిస్తూ విద్యార్థులకు జాతీయ భావాలను నూరిపోశారు. స్వాతంత్ర్యం రాకముందు మనదేశంలోని వివిధ కార్యాలయాలపై బ్రిటీష్ దేశ యూనియన్ జాక్ జెండాలు ఎగురవేస్తుండేవారు. ఇది వెంకయ్యను మనోవేదనకు గురి చేసింది. దీంతో ఆయన భారత జాతీయ పతాక రూపొందించేందుకు శ్రీకారం చుట్టారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య భారతీయులకు మరీ ముఖ్యంగా తెలుగు వారికి ఎప్పటికీ చిరస్మరణీయులు.

- తన్నీరు కళ్యాణ్ కుమార్
(నేడు పింగళి వెంకయ్య 140వ జయంతి)

రాష్ట్రాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

తొలి పయనం, తుది విజయం

నక్సల్బరీ పోరాటంపైన, ఆ పోరాట రూపశిల్పి చారుమజుందార్‌పైన కొందరు విద్వేష విషం కక్కుతున్నారు. చారిత్రాత్మక నక్సల్బరీ పోరాటం నుంచి అఖిల భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ కమిటీ ఏర్పడింది. 1969 మేడే నాడు కలకత్తాలో విప్లవ పార్టీ సీపీఐ(యం-యల్) ఆవిర్భవించింది. ఆ పార్టీపైన, ఆ పార్టీ ఆధ్వర్యంలో నడిచే సాయుధ పోరాట పంథా కొనసాగింపులో ఏర్పడిన పీపుల్స్‌వార్, మావోయిస్టు పార్టీలపైనా, కామ్రేడ్ చారుమజుందార్‌పైన గుడ్డి ద్వేషం వెళ్లగక్కుతున్నారు. 50 వసంతాల నక్సల్బరీ వీరోచిత, త్యాగపూరిత సాయుధ విప్లవ పోరాటాన్ని గురించి వక్రీకరిస్తున్నారు. అందుకు బాలగోపాల్ రాసిన రచనలను ఉల్లేఖిస్తున్నారు. బాలగోపాల్ ప్రారంభంలోనూ, తొలిదశలోనూ మార్క్సిస్టు సిద్ధాంతంలో విశ్వాసం ప్రకటించి, తద్వారా విజ్ఞానం కూడా పొంది, పౌరహక్కుల ఉద్యమం ద్వారా విప్లవ శక్తుల ప్రోద్బలంతో తారాజువ్వలాగా పైకెగబాకారు. అయితే, బాలగోపాల్ తదనంతర కాలంలో మార్క్సిజంలో 'సైద్ధాంతిక కొరతలు' కనిపెట్టారు. ఆ సిద్ధాంతానికి తిరిగి రాలేనంత దూరానికి జరిగిపోయారు. హక్కుల ఉద్యమ నిర్మాణంతో కూడా విడిపోయి, తన అస్తిత్వానికీ, అభివృద్ధికీ, సమాజంలో ఒక వెలుగు వెలగడానికీ మూలకారణమైన విప్లవ పోరాటంలో బాలగోపాల్ చివరికి 'చీకటి కోణాలే' చూడగలిగారు.

దేశవ్యాపితంగా అనేక ప్రాంతాల్లో, ప్రధానంగా రాజ్యాధికారం కోసం, తద్వారా నూతన ప్రజాస్వామిక వ్యవస్థ స్థాపన కోసం, మార్క్సిజం లెనినిజం మావోయిజం ఆలోచనా విధాన సిద్ధాంత వెలుగులో, కామ్రేడ్ చారుమజుందార్ స్ఫూర్తితో, 5 దశాబ్దాల పాటు విప్లవోద్యమం అనేక ఆటుపోట్ల నడుమ కొనసాగింది. ఇప్పటికీ అప్రతిహతంగా కొనసాగుతూ పాలక వర్గాల చేత 'అత్యంత, అంతర్గత ప్రమాదకర' శక్తిగా పేర్కొనబడిన నక్సల్బరీ చారిత్రక పోరాటాన్ని వ్యక్తిగత హింసావాదమనేది సిద్ధాంతంగానేకాక, వ్యక్తిగతం అనేది నిజ అర్థంలోనే ఆచరించారని కొందరు వ్యాఖ్యానించడం అన్యాయం. 1969–72ల్లో కోస్తా, రాయలసీమల్లో జరిగిన హత్యలు, దోపిడీలు ఎక్కువ భాగం మన దళ సభ్యుల వ్యక్తిగత ద్వేషాలతో జరిగిన కిరాయి హత్యలుగా వారికి కనపడటం దురదృష్టకరం. అదే తరహాలో 1996వ దశకం తెలంగాణ ప్రాంత విప్లవోద్యమంలో సంభవించాయని బాలగోపాల్ వ్యాఖ్యానించడం అంతకంటే ఘోరమైనది. కత్తిమీద సాములాగా, నిండు జీవితాలను ఫణంగా పెట్టి, అతి కఠోరమైన వనవాస జీవితాన్ని గడుపుతూ, తిండితిప్పలు సకాలంలో తగువిధంగా లభ్యంకాని నిత్యజీవితంలో, క్రూరమృగాలు సంచరించే కీకారణ్యాలలో, అడుగుతీసి అడుగుపెట్టే లోపల ఏమి జరగనున్నదో ఊహించుకోలేని అతి ప్రమాదకరమైన, ప్రాణాంతకమైన, భయంకరమైన క్షణాల్లో, సాహసంతో కదం తొక్కుతూ, గుండె నిబ్బరంతో సాగిపోతూ, నూతన సమాజ నిర్మాణం, నూతన మానవుడి ఆవిర్భావం లక్ష్యంగా, ఏటికి ఎదురీదుతూ సాగిపోతున్న గెరిల్లా దళ సభ్యుల్నీ, విప్లవ కార్యకర్తల్నీ 'కిరాయి హంతకులు'గా చిత్రీకరించడం కుట్రపూరిత విన్యాసం తప్ప మరొకటి కాదు. ఎంతటి అబద్ధం చెప్పినా చెల్లుబాటు అవుతుందిలెమ్మన్న ధీమా తప్ప మరొకటి కాదు. సుదీర్ఘ పోరాట క్రమంలో, ఏవైనా చెదురుమదురు దుస్సంఘటనలు జరిగి వుంటే, వాటిని, అవే మొత్తం పోరాట సర్వస్వం అయినట్లుగా సాధారణీకరించి, ఉత్ప్రేక్షించి, భూతద్దంలో చూపించి, విప్లవోద్యమాన్ని చిత్రీకరించడం చారిత్రక ద్రోహంగా పరిగణించాల్సి ఉంటుంది.

నక్సల్బరీ పోరాటం కొనసాగింపుగా, శ్రీకాకుళంతో సహా, దేశ వ్యాపితంగా పలుప్రాంతాల్లో ఉవ్వెత్తున ఎగసిన విప్లవ 'నిప్పురవ్వలను విప్లవదావానలంగా' రగిల్చే మహా సంకల్పంతో, పార్టీ శ్రేణుల్నీ, గెరిల్లా దళాల్నీ, భూమిలేని పేద రైతాంగాన్ని విప్లవ కార్యోన్ముఖుల్ని చేసేవే మజుందార్ విప్లవ నినాదాలు. పాత, కొత్త, సరికొత్త రివిజనిస్ట్ భావజాల మురికి ప్రవాహాలకు అచ్చమైన ప్రతినిధులకు మజుందార్ చారిత్రక పాత్ర ఎలా అర్థమవుతుంది? వాస్తవానికి, నక్సల్బరీ అందించిన సందేశం, ఆ పోరాటం ఇచ్చిన పిలుపు ప్రధానంగా ఒక్కటి: అది కమ్యూనిస్టు పార్టీ రివిజనిస్టు రాజకీయ సిద్ధాంత ఊబి నుంచి బయటపడి, పార్లమెంటరీ పంథాతో తెగతెంపులు చేసుకొని, దీర్ఘకాల సాయుధ పోరాట మలుపు తీసుకొనటమే. అయితే, మాటల్లో విప్లవం, చేతల్లో రివిజనిజం, పార్లమెంటరీ పంథాలో తాము నడవడమేగాక, నూతన పార్టీని గూడా ఆ మురికి మార్గంలోకి లాగాలనే కోరిక ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దేవులపల్లి వెంకటేశ్వరరావు (డి.వి.), తరిమెల నాగిరెడ్డి వంటి నాయకులను చారుమజుందార్ నిర్మాణంలోకి తీసుకోకపోవడం నాటి చారిత్రక అవసరం. విప్లవ సాయుధ పోరాట పతాకాన్ని సమున్నతంగా నిలబెట్టాలనే ఏకైక లక్ష్యంతో చారుమజుందార్ నిష్కర్షగా వ్యవహరించారు. నక్సల్బరీ ఉద్యమం ప్రారంభమై 50 ఏళ్ళ తరువాత ఆనాటి పోటీ విప్లవ కేంద్రాలను నిర్మించిన నాయకత్వ గ్రూపులు ప్రస్తుతం ఏ మేరకైనా పనిచేస్తున్నారా? ఈ తరహా గ్రూపు నాయకుల్ని ఆనాడు సాయుధ విప్లవ నిర్మాణం బహిష్కరించక, అక్కున చేర్చుకోవాలా?

> **నక్సల్బరీ పోరాటం విశాల భారత దేశంలో నిలబడిపోయింది; భారత పీడిత, తాడిత, బడుగు, బలహీన వర్గాల, మధ్యతరగతి ప్రజల, మహిళల, విద్యార్థుల, నిరుద్యోగుల, కవుల, కళాకారుల, సాహితీపరుల తదితర అధిక సంఖ్యాక ప్రజలకు నక్సల్బరీ పంథా అత్యవసరం.**

నక్సల్బరి 50 | 1967-2017

ఎవరెన్ని తిట్టిపోసినా, శాపనార్థాలు పెట్టినా, భారత కమ్యూనిస్టు ఉద్యమాన్ని వర్గ సంకర, రివిజనిస్టు, ఆర్థికవాద, పార్లమెంటరీ ఊబిలో నుంచి బయటకు లాగి, సాయుధ పోరాట విప్లవ మలుపు తిప్పిన మహోన్నత సిద్ధాంతకర్త చారుమజుందార్. ఆ కీలకమైన పాత్ర నిర్వహించిన చరిత్ర మజుందార్‌దే. కనుక, ఆయనకు ఆయనే సాటి. భారత కమ్యూనిస్టు విప్లవ చరిత్రలో చారుమజుదార్ పాత్ర, నక్సల్బరీ పంథా ఒక కీలకమైన మలుపుగా గుర్తించక తప్పదు.

గిరిజనుల అమాయకత్వాన్ని భూస్వాములు, షావుకారులు, రాజ్యం, పోలీసులే కాదు, మన నక్సలైట్‌లు సయితం నిర్లజ్జగా వాడుకొన్నారని ఒక రచయిత ఏ మాత్రం అధ్యయనం చేయకుండా వ్యాఖ్యానించడం సత్యదూరం. గత 50 ఏళ్ళ నక్సలైట్ పోరాటాన్ని గురించి భారతదేశ వ్యాపితంగా దాదాపు అన్ని భాషల్లో సమీక్షలు వెలువడ్డాయి. ఆంధ్ర రాష్ట్రంలో కూడా గణనీయమైన సంఖ్యలో ప్రచురితమయ్యాయి. ఉద్యమకారులు, రచయితలు, మేధావులు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు అసంఖ్యాకంగా తమ తమ భావాలు వెలిబుచ్చారు, ప్రశంసించారు, విశ్లేషించారు, విమర్శించారు. మరెన్నో విధాలుగా ప్రస్తావించారు. తీవ్రంగా విమర్శించిన వారూ ఉన్నారు. కానీ, నక్సలైట్ల చిత్తశుద్ధినిగానీ, త్యాగాలనుగానీ, ప్రాణాలొడ్డిన వారి అమరత్వాన్ని గానీ ఏ రచయితా ప్రశ్నించలేదు, శంకించలేదు. గిరిజనుల అమాయకత్వాన్ని నక్సలైట్‌లు ఏ ప్రయోజనం ఆశించి వాడుకోవాలి? ప్రేమించే కుటుంబసభ్యుల్నీ, స్వస్థలంలోని మిత్రుల్నీ, సాధారణ జీవితాన్నీ, మరెన్నో అవకాశాలను త్యజించి లక్ష్య సాధన కోసం అనుక్షణం మృత్యువును ఎదుర్కొంటున్న నక్సలైట్‌లు, మావోయిస్టులు ఏ స్వప్రయోజం కోసం గిరిజనుల అమాయకత్వాన్ని వాడుకోవాలి? ఎక్కడ, ఎప్పుడు వాడుకొన్నారు? ఆ విధంగా వాడుకొన్న దృష్టాంతాలుంటే ఈ పాటికి మీడియాలో బోలెడన్ని కథనాలు వెలువడి ఉండేవి కదా?

నక్సల్బరీ పోరాటం విశాల భారతదేశంలో నిలబడి పోయింది; ఇంకా కొనసాగుతోంది; అంతిమ లక్ష్య సాధన దాకా కొనసాగుతూనే ఉంటుంది. నక్సల్బరీ పంథా భారత పీడిత, తాడిత, బడుగు, బలహీన వర్గాల, మధ్యతరగతి ప్రజల, మహిళల, విద్యార్థుల, నిరుద్యోగుల, కవుల, కళాకారుల, సాహితీపరుల తదితర అధిక సంఖ్యాక ప్రజల అత్యవసరం. ప్రజల అవసరాలు తీర్చటమే లక్ష్యంగావున్న సిద్ధాంతమూ, పోరాటమూ–అజేయం, అజరామరం. నక్సలైట్ ఉద్యమం ఒక డైనమైట్. దోపిడీ వ్యవస్థమీద అది పేలుతూనే ఉంటుంది. సూర్యుడి మీద ఉమ్మివేసే ప్రయత్నం ఎలా బెడిసికొడుతుందో నక్సల్బరీ చారిత్రక పాత్ర, చేర్పు మీద చేస్తున్న విమర్శలూ అంతే. ఈ విమర్శకులు అనుభవం ద్వారా కూడా నేర్చుకోరు. అంతమాత్రాన సమాజ పరిణామ సూత్రాలు ఆగిపోవు. అవి తమ పని తాము చేసుకుపోతూనే ఉంటాయ్.

■ వై.కె.
సీనియర్ న్యాయవాది



గొర్రెల కాపరి.. పాటలే ఊపిరి : నీల నరసింహ

"తెలుగు సొగసు సుకుమారం.. తెలుగు మనసు మమకారం..
తెలుగు పదము నయగారం.. తెలుగుదనం మనోహరం.."
- ఇది.. ఓ కమ్మని తెలుగుపాట.

"పగలు లేక రాత్రి ఉంటదా.. రైతన్నలేని భూతల్లి ఉంటదా..
ఒక్కక్షణమైన ఎడబాసి ఉంటదా..
ఆ పగలు రాత్రి వేరయితే రోజు గడవదు.. భూతల్లికి రైతన్న దూరమైతే
మన పూట గడవదు.." - ఇది రైతు గొప్పదనం తెలిపే పాట.

"అది నాది అంటావు.. ఇది నాది అంటావు.. ఏదిరా నీది ఓ మనిషి..
ఆఖరికి ఆరడుగుల జాగ ఏడవుందో ఎరుగలేవురా నువ్వు అన్ని
తెలిసి.." - ఇది మనిషి స్వార్థాన్ని ఎండగట్టే పాట.

నా పాటకు తొలి శ్రోతలు గొర్రెలే!

ఈ పాటల్ని రాసింది ఎవరో చేయి తిరిగిన కవి అనుకుంటే మీరు పొరబడినట్లే! వీటిని ఓ గొర్రెల కాపరి రాశాడు!! ఆ సామాన్యుడు రచయితే కాకుండా మంచి గాయకుడు కూడా. పేరు **నీల నరసింహ.** ఆయన కలంలో చేవతోపాటు.. గళంలోనూ మాధుర్యముంది. పొలం మీద పచ్చిగడ్డి మేసే గొర్రెల సాక్షిగా ఆ కలం, గళం ఉరకలెత్తుతాయి. పల్లె ప్రకృతిలో సందడి చేసే ఈ పాట.. ఫేస్‌బుక్‌తోటలోనూ పాపులర్! 'పాటకే జీవితం అంకితం.. పాటే నా ప్రాణం' అంటున్న నరసింహను 'నవ్య' పలకరిస్తే హాయిగా పాటలు పాడుతూ తన ప్రయాణాన్ని పంచుకున్నారిలా..

"తెలంగాణలో యాదాద్రి జిల్లాలోని రామన్నపేట మండలం లక్ష్మాపురం అనే చిన్నగ్రామంలో పుట్టి, పెరిగా. మా అమ్మ కూలీ పని చేస్తది. మా నాయిన గొర్లు కాస్తడు. నాకు పాట ఒంటపట్టనికి కారణం మా అమ్మ. మా చిన్నప్పుడు బతుకమ్మ, ఉయ్యాల, జానపద పాటలు పాడుతుండే అమ్మ. అట్లనే.. నేనూ పాటలు పాడాలనుకునేవాణ్ణి. అలా మా అమ్మ నా తొలి గురువైంది. బడిలో చదువు పాటలు, జానపద గీతాలు పాడేవాణ్ణి. పదో తరగతి పూర్తయ్యాక 'ఇంక మేం చదివించలేం! గొర్ల కాడికి పోయ్యా' అన్నాడు మా నాయిన. అట్ల గొర్లు కాసేందుకు రోజూ గుట్టలు, వాగులు, బీడుభూముల్లోకి పోయేవాణ్ణి. పొలం మీద ఎవరూ తోడుండేటోళ్లు కాదు. ఒంటరిగా ఉండేవాణ్ణి. ఎందుకో నాకే తెల్వకుండా.. చెట్లను చూసి పులకరించిపోయా. రాళ్లు, కంపచెట్లు, కౌసు పిట్టలు, గువ్వలు, కుందేళ్లు.. అన్నీ చూస్తూ ఆశువుగా 'కాపాడే మన కన్న అడవితల్లి మీద..' అని చెట్టుమీద తొలి పాట రాసిన. గళమెత్తి గట్టిగా పాడిన. అదేందో పాటలో ఏదో గమ్మత్తనిపించింది.

• మర్చిపోలేని సంఘటన!

గొర్లకాడికి పోయినప్పటి నుంచీ నేనే పాటలు రాసి... రాగం కట్టుకుని పాడేవాణ్ణి. నా పాటలు విన్న మా ఊరోళ్లు 'అసలీ పాటలేంది, ఈ ఆటలేంది' అనేవారు. బాధనిపించినా పట్టించుకోలే. ఓ ఏడాది మా ఊళ్లో మారెమ్మ పండుగప్పుడు ఓ పాట రాసినా. గుడి చుట్టూ బండి తిరుగుతుంటే.. ఆ బండిపై నిలబడి పాట పాడినా! అది చూసిన మా ఊరోళ్లు.. 'వీడేందిరా పిచ్చోడు. గొర్లు కాసుకునేవాడికి ఏంటికి ఇవి..' అని నవ్విన్రు. అది చూసి బాధపడ్డా. ఆ తర్వాత కొన్నాళ్లు.. పాట పాడటానికే సిగ్గనిపించె..! పొలం మీదకి పోయినా.. మంది మాటలు గుర్తొచ్చి బాధపడ్డ. అయినా ఈ పాటలు, గీటలు మనకెందుకూ అనుకున్నా. ఆ తర్వాత ఓ మంచి ఆలోచన వచ్చి గబగబా పాట రాసి.. గొర్లకాడ పాడిన. ఆ సమయంలో ఏదో తెలీని నమ్మకమొచ్చింది! 'ఎవరికో భయపడి నేనెందుకు పాటను వదులుకోవాలి! నా పాట.. నా ఇష్టం' అనుకున్నా.

• గుర్తింపు వచ్చింది అలా..

తెలుగుభాష మీద 2013 సంవత్సరంలో 'మన తెలుగు మల్లెపూవులా పరిమళించెరా..' అనే పాట రాసిన. చానా చోట్ల పాడిన. ఆ పాట విని అందరు మెచ్చుకున్నరు. మీడియా నా గురించి రాసింది. తెలుగు భాషపై రాసిన ఈ పాట నల్గొండ జిల్లా మొత్తం పాకింది. దీంతో జిల్లా కలెక్టర్ పిలిపించి అవార్డుతో సత్కరించారు. అలా తొలిసారి మా ప్రాంతంలో నా పాట గురించి అందరికీ తెలిసింది. 'గొర్లకాడికి పోయేవాడికి పాటలెందుకు..' అని నవ్వుకున్న వారు నా అవార్డును చూసి మెచ్చుకున్నరు. కొందరైతే 'నర్సింహ..! నీ పాటలు మంచిగున్నయి. బాగా రాస్తున్నావు. పదాలు మస్తుగుంటున్నయ్! ఇలాగే రాస్తుండు' అని ప్రోత్సహించారు. నా పాటల గురించి వాళ్లు అలా మాట్లాడేసరికి.. నా కడుపు నిండిపోయింది. రాసిన పాటల్ని మనసారా ఓపారి చదువుకునేటోణ్ణి. ఇంకా బాగా పాటలు రాయాలని అనుకునేటోణ్ణి. కొందరు నన్ను ఇంటికి పిలిపించుకుని పాటలు పాడించుకునేటోళ్లు. మీటింగుల్లో కూడా పాడిన. ఏ మీటింగులో పాట పాడినా 'శభాష్ నరసింహ! పాట బాగ రాసినావ్. మస్తుగ పాడినావ్..' అని అనేవాళ్లు. మా ఊళ్లో పుట్టిన.. పిల్లోల్ల కాన్నుంచి పండు ముసలోల్ల దాకా అందరూ నన్ను 'కవి' అని పిల్వడం మొదలెట్టిండ్రు.

• ఫేస్‌బుక్.. నా టర్నింగ్ పాయింట్!

రోజూ గొర్లు కాసుకోనీకి పొలం మీదికి పోయేటప్పుడు కంబళి, కర్ర, సద్దికూడు, నీళ్ల సీసా తీస్కపోతుంటా. వీటితోపాటు పాటలు రాసుకోవటానికి పెన్ను, నోట్‌బుక్ కూడా తీస్కపొయ్యే టోణ్ణి. సరిగ్గా నాలుగేళ్లకితం, ఓ రోజు.. చదువుకున్న మారాజు 'నర్సింహ! స్మార్ట్‌ఫోన్ కొను. నెట్ వేయించుకో. దాంట్లో ఫేస్‌బుక్ ఉంటాది. నీ పాటను దాంట్లో పెట్టు' అన్నాడు. లేట్ చెయ్యకుండ.. స్మార్ట్‌ఫోన్ కొన్నా. నానా తిప్పలు పడి, ఫేస్‌బుక్ అకౌంట్ తీసుకున్నా. సెల్ఫీలు దిగిన. ఫోన్‌లో ఆడియో, వీడియోల్లో నా పాటలు రికార్డు చేసినా. 'అడివమ్మ ఎద మీద విరబూసేవమ్మ.. ఏడాదికోసారి ఊరు చేరేవమ్మ' అంటూ 'బతుకమ్మ పాట'ను నేనే పాడి.. నేనే వీడియో తీసుకున్నా. ఆ వీడియోను ఫేస్‌బుక్‌లో పెడితే ఒక్క రోజుల ఆరు వేల మంది చూసిండ్రు. 'పాట బావుంది' అని చానా కామెంట్లు వచ్చినయ్. చాలా మంది షేర్ చేసినారు కూడా. కొందరు ఫోన్లు చేసి అభినందించిండ్రు. 'అబ్బా.. ఏందీ ఫేస్‌బుక్ మ్యాజిక్కు..' అని మురిసిపోయినా! ఈ పాటతో బాగా గుర్తింపు వచ్చింది. దాంతో నేను పరేషాన్ అయినా. ఏందిది.. ఫేస్‌బుక్ మహత్యం అని ఆశ్చర్యపోయినా!

• రుణం ఎలా తీర్చుకోను..

నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన గుమ్మి రాంరెడ్డి గారు నా పాటలకు అభిమాని. 'నర్సింహ! కొన్ని పుస్తకాలు చదువు. పదాలు తెలుస్తయ్. సాహిత్యం తెలుస్తది' అంటూ పుస్తకాలు కొనిచ్చిండు. రైతుపాటలు, బతుకమ్మ పాటలు, సామాజిక పాటలు.. రాయించిండు. మొత్తానికి నా పాటల రికార్డింగు కోసం అయితేంది, ఇతర పనుల కోసం అయితేంది.. దాదాపు నాలుగు లక్షల రూపాయలు రామిరెడ్డిగారు సాయం చేసిండు. నా కూతురు, కొడుకునీ ఆయనే చదివిస్తున్నడు. నా పాటను ఇష్టపడే ఆయన ఇంత సాయం చేయటం చెప్పలేని ఆనందాన్నిస్తోంది. ఆయన రుణం తీర్చుకోలేను.

• అదే నా ఆశ..

పాట.. నా హృదయం! నా పాణం! 'ఏం పాటలయ్యా నీ పాటలు? ఈ పాటలు నీకు బువ్వ పెడ్తాయ్? ఈడ మీటింగు, ఆడ మీటింగు అని గొర్లకాడికి పోకుండా బోతావు.. ఏం లాభమూ' అంటాది మాయమ్మ. మా ఆవిడ కూడా అదే వరస (నవ్వులు). అయినా పాటను వదల. నేను పైకి రావడం చూసి.. మా నాయిన మాత్రం ఖుషీ అయితడు. నా గురించి గొప్పలు చెబుతూ మురిసిపోతుంటడు. పాట పాడటానికి ఢిల్లీ కూడా పోయినా. నా పాటల్ని మెచ్చి 'అబ్దుల్ కలామ్' అవార్డు ఇచ్చింది ప్రభుత్వం. దాదాపు పద్దెనిమిదేళ్లలో 510 పాటలు రాసి, స్వయంగా పాడిన. వీటిలో 25 పాటలు రికార్డింగు చేసినం. 'నీలి గానాలు' అనే పేరుతో ఆల్బమ్ సీడీ చేయించిన. 60 పాటలతో 'చైతన్యగీతాలు' అనే పుస్తకం ప్రింట్ చేయించినం. నేను పాటను ప్రేమించి.. కళ్లద్దుకుంటాను. జీవితంలో ఎప్పటికైనా నన్ను పైస్థాయిలో నిలిపేది ఈ పాటే!"

• రాళ్లపల్లి రాజావలి
ఫోటోలు: రుద్ర తేజ

అనుకోని ముచ్చట

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీయార్‌గారు ఇటీవలే ఇంటికి పిలిపించి భోజనం పెట్టారు. 'ఏం నర్సింహ! బాగున్నవా? ఏ ఊరు మీది?' అని మాట్లాడారు. 'ఇంకుడుగుంతలపై, గొల్ల కురుములపై రాసిన పాటలు చాలా నచ్చాయి. పాటలు మంచిగా రాస్తున్నావు. ప్రభుత్వ పథకాలపై మంచి పాటలు రాయి' అన్నారు. పాటల రచయితలు చంద్రబోస్, సుద్దాల అశోక్‌తేజ, అనంత్ శ్రీరామ్.. వంటి వారితో పాటు నన్ను పిలిపించటం గొప్ప అనుభూతి. నా పాట.. సీఎమ్‌ని కలిసేలా చేసింది. అనుకోని ముచ్చట ఇది.



సినిమా కష్టాలు పడ్డాను..

ఎనిమిదేళ్ల కిందట.. సినిమాల్లో పాటలు రాయాలని హైదరాబాద్ వచ్చా! సంతోష్ నగర్‌లో ఓ బార్‌లో పని చేసినా. రెండువేలు జీతం. ఖాళీ టైమ్‌లో సినిమావాళ్లను కలిసేవాణ్ణి. ఎవరూ పట్టించుకోలేదు. ఏమి రాశానో కూడా చూడలేదు. ఇసొంటి ఇండస్ట్రీలోకి ఎందుకొచ్చినా అనిపించింది. తిండీ తిప్పల్లేకుండా తిరిగినా. ఛాన్స్ రాలేదు. దీంతో మళ్లీ మా ఊరికి పోయినా! నా పాట ఫేస్‌బుక్‌లో పెడితే.. దాన్ని ఎవరెవరో చూస్తున్నరు. ఎంతోమంది ఫోన్లు చేస్తున్నరు. అప్పట్లో కావాలని తిరిగినా రాని సినిమా అవకాశాలు... ఇప్పుడు ఇంట్లో ఉన్నా వస్తున్నాయి. ఇటీవలే 'కలలే నిజమైన రోజు' సినిమాకి పాటలు రాశా. ఇటీవలే ఒక ఐటం సాంగ్ కూడా రాశా.

> నా వయసు ముప్ఫయ్యారేళ్లు. ఆలోచన వస్తానే.. పెన్ను పట్టుకుంటానే.. అర్ధగంట, గంటలో పాటలు రాస్తా. ఇప్పటి వరకూ నేను రాసిన పాటల్లో సామాజిక, అభ్యుదయ, జానపదాలు ఉన్నాయ్. ఇద్దరు పిల్లలు నాకు. అమ్మాయి ఇంటర్ చదువుతోంది. అబ్బాయి ఐదో తరగతి చదువుతున్నడు. మీకో విషయం తెలుసా? నేను రాసిన పాటను ఫస్ట్ వినేది నా గొర్రెలే (నవ్వులు). జీవాలకు నా పాటలు అలవాటైనయి. ఒక పక్క పాట వింటూ, మరో పక్క గడ్డిని కొరుకుతూ కదలకుండా ఉంటాయ్.



బ్యూటీ

ఆరోగ్యవంతమైన చర్మానికి..

వర్షాకాలంలో చర్మ సంరక్షణ ఎంతో అవసరం. ఈ సీజన్‌లో చర్మంలోని మలినాలను బయటకు పంపించడం తప్పనిసరి. లేదంటే రకరకాల స్కిన్ ఎలర్జీలు వస్తాయి. చర్మ వ్యాధులు కూడా రావచ్చు. వీటిని నిరోధించేందుకు సహజమైన ఫేస్ ప్యాక్స్ కొన్ని ఉన్నాయి. అవేంటంటే..

- మూడు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టేబుల్ స్పూను తేనె, రెండు టేబుల్‌స్పూన్ల గ్రీన్ టీ, రోజ్ హిప్ ఆయిల్ ఐదారు చుక్కలు కలిపి పేస్టులా చేయాలి. దానిని ముఖానికి రాసుకుని 20 నిమిషాలు ఉంచుకుని ఆ తర్వాత చల్లటి నీళ్లతో ముఖాన్ని కడుక్కోవాలి. తేనెలో యాంటి-బాక్టీరియల్ గుణాలు బాగా ఉంటాయి. గ్రీన్ టీ చర్మాన్ని పట్టులా మెరిసేట్టు చేస్తే, రోజ్ హిప్ ఆయిల్ చర్మాన్ని తేమగా ఉంచుతుంది.



- కీరా జ్యూసు, రోజ్ వాటర్ రెండింటినీ కలిపి అందులో గ్రీన్ టీ లీవ్స్ కొన్ని వేసి రిఫ్రిజిరేటర్‌లో కాసేపు ఉంచి ముఖానికి రాసుకోవాలి. కీరా చర్మంపై తలెత్తే ఇరిటేషన్‌ను తగ్గిస్తుంది. రోజ్‌వాటర్ చర్మాన్ని కాపాడుతుంది.
- వర్షాకాలంలో తలెత్తే మచ్చలు, దద్దుర్లు, యాక్నే లాంటి చర్మ సమస్యలు బంగాళాదుంపతో పోతాయి. బంగాళాదుంపను తురిమి దాని నుంచి రసం పిండాలి. ఇందులో ఒకటి లేదా రెండు టీస్పూన్ల నిమ్మ రసం, కొద్దిగా రోజ్‌వాటర్ కలిపి ముఖానికి రాసుకొని అరగంటసేపు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో ముఖం కడుక్కోవాలి.

డైట్

రుచితో పాటు...

ఆరోగ్యమైన ఆహారం తీసుకోవాలని ఉన్నా అవి రుచిగా ఉండవనే దురభిప్రాయం చాలామందిలో ఉంది. కానీ కొన్ని ట్రిక్స్ ఫాలో అయితే హెల్దీ ఫుడ్స్‌ను ఎంజాయ్ చేయొచ్చు.

- ఆరోగ్యకరమైన ఫ్యాట్స్ శరీరానికి అందాలంటే వంటకాల్లో ఆలివ్ ఆయిల్, గ్రేప్ సీడ్ ఆయిల్, అవకాడో సీడ్ ఆయిల్స్ వాడితే మంచిది. సలాడ్ డ్రెస్సింగ్‌కు కూడా వీటిని ఉపయోగించవచ్చు. ఈ ఆయిల్స్‌లో ఎంతో విలువైన మొనో-అన్‌శాచ్యురేటెడ్ ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటికి కొవ్వును కరిగించే గుణం ఉంది.
- సింపుల్ కార్బోహైడ్రేట్స్‌కు బదులు కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు. కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లల్లో పీచు పదార్థాలు అధికంగా ఉండడం వల్ల జీవక్రియ బాగా జరుగుతుంది. ఉదాహరణకు సాధారణ గోధుమ పిండి బదులు మల్టీ- గ్రెయిన్ ఫ్లోర్ వాడితే మంచిది. ఇందులో ఎన్నో పోషకాలు ఉంటాయి. అలాగే సాధారణ బియ్యం వాడకుండా బ్రౌన్ రైస్, కాలిఫ్లవర్ రైస్ లాంటివి తింటే శరీరం ఎంతో తేలిగ్గా ఉంటుంది.



- బేకింగ్, రోస్టింగ్ లేదా స్టీమింగ్ పద్ధతుల్లో వంటకాలు వండుకుంటే బెటర్. ఫ్రైలకు దూరంగా ఉండాలి. డ్రై-హీట్ పద్ధతిలో వండేటప్పుడుగాని, బేకింగ్‌లో కాని అదనపు ఫ్యాట్ ఉండదు. రోస్టింగ్ చేసేటప్పుడు పదార్థాల్లోని ఫ్యాట్స్ పోతాయి.
- తీపి పదార్థాలు తినడమంటే కష్టమని అనుకునేవారూ లేకపోలేదు. వీటిలో చక్కెర బదులు నేచురల్ స్వీట్నర్స్.. తేనె, బెల్లం వంటివి వాడితే రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎందుకంటే వీటిల్లో జీర్ణక్రియను సవ్యంగా జరిపే న్యూట్రియంట్లు బాగా ఉంటాయి.
- సీజనింగ్ చేసేటప్పుడు తక్కువ ఫ్యాట్ ఉన్న పదార్థాలకు బదులు పెరుగులాంటి వాటిని ఉపయోగిస్తే ఆరోగ్యానికి మంచిది.

రవి: ఎండలో తిరిగినా నువ్వే గుర్తొస్తావ్! వానలో తిరిగినా నువ్వే గుర్తొస్తావ్! నిన్ను నేను మర్చిపోలేకపోతున్నా!!

సిరి: ఎహె.. ఆపు నీ లొల్లి! నీ గొడుగు నా దగ్గర ఉందని అన్ని సార్లు గుర్తుచేయక్కర్లేదు! తిరిగిస్తాలే!!!



కొత్త బైక్ గురూ!

అడ్వెంచర్ టూర్లకు ఆఫ్రికా ట్విన్!

నెలవారీ ఖర్చులు పోగా చేతిలో నాలుగు డబ్బులు ఆడుతున్న సంపాదన పరుల నడుమ 'అడ్వెంచర్ టూరర్' మోటర్‌సైకిళ్లకు ఇప్పుడు క్రేజ్ పెరుగుతోంది. 'ట్రైంప్ టైగర్ 800 ఎక్స్‌సీ, సుజుకీ వీ-స్ట్రామ్ 650, బీఎండబ్ల్యు ఎఫ్ 800 జీఎస్' లాంటి వాహనాలు ఈ మార్కెట్‌లో ఇప్పటి వరకూ లీడర్స్! ఇప్పుడు వాటికి గట్టిపోటీని ఇవ్వడానికంటూ హోండా తమ 'సీఆర్‌ఎఫ్ 1000 ఎల్ ఆఫ్రికా ట్విన్' బైక్‌ను విడుదల చేసింది. నిజానికి ట్రైంప్, సుజుకీ, బీఎండబ్ల్యు తదితర వాహనాలలో ఆఫ్ రోడ్ సామర్థ్యం తక్కువ. హోండా ఆఫ్రికా ట్విన్‌ను మాత్రం వాటికి భిన్నంగా ఆఫ్ రోడింగ్‌లో సైతం తన శక్తిని చూపేలా డిజైన్ చేశారు.

ఇప్పుడు అడ్వెంచర్ బైక్స్‌లో చాలా వరకూ ఎక్స్‌ట్రా లార్జ్ డైమన్షన్స్, అందుకు తగిన బరువును కలిగి ఉంటున్నాయి. ట్రాక్షన్ కంట్రోల్, ఆఫ్‌రోడ్ ఆప్టిమైజ్డ్ ఏబీఎస్, ఎలక్ట్రానికల్‌గా ఎడ్జెస్ట్ చేయబడే సస్పెన్షన్ కామన్‌గా కనిపించే ఫీచర్లు. శక్తిమంతమైన ఇంజిన్స్, స్ట్రీట్ ఫ్రెండ్లీ టైర్స్.. లాంటి ఫీచర్లతో సాధారణ బైక్ ప్రేమికులతో పాటుగా స్పోర్ట్ టూరర్స్, లగ్జరీ ట్రావెలర్స్‌ను కూడా ఈ అడ్వెంచర్ బైక్స్ ఆకట్టుకుంటున్నాయి.

గత సంవత్సరం ఆటో ఎక్స్‌పోలో హోండా ఆఫ్రికా ట్విన్ నమూనా ప్రదర్శించిన నాటి నుంచి బైక్ ప్రేమికులు దీని పట్ల ఆసక్తిని కనబరుస్తూనే ఉన్నారు. తాజాగా బుకింగ్స్ చేపడితే రెండు నెలల్లోనే 50 వాహనాలు బుక్ అయ్యాయి. 13.67 లక్షల రూపాయలు ధర ఉన్న ఈ 1000 సీసీ బైక్ డెలివరీలు జులై 31 నుంచి ప్రారంభమయ్యాయి.

ఈ అడ్వెంచర్ టూ వీలర్ వెహికల్ లీగ్‌లో ఇప్పటి వరకూ 2008లో విడుదలై రైడర్ మోటార్‌సైకిల్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందుకున్న బీఎండబ్ల్యు ఎఫ్ 800 జీఎస్ (అప్పటి నుంచి పెద్దగా అప్‌డేట్ కాలేదు) అలాగే ట్రైంప్ టైగర్ 800 ఎక్స్‌సీఎక్స్(2015 తరువాత అప్‌డేట్స్ లేవు) సత్తా చాటాయి. ఈ వాహనాలను తోసిరాజని హోండా ఆఫ్రికా ట్విన్ వచ్చింది.



ఇప్పుడు ప్రీ ఓన్డ్ కార్ల మార్కెట్ విజృంభిస్తుంది. సౌకర్యవంతమైన ప్రయాణం.. విలాసం పట్ల ప్రేమ వంటి కారణాలు ఈ మార్కెట్ గణనీయంగా వృద్ధి చెందుతుండటానికి కారణాలు. హైదరాబాద్‌లో మాత్రమే కాదు వరంగల్, భీమవరం, కాకినాడ లాంటి ద్వితీయ, తృతీయ నగరాల్లో సైతం యూజ్డ్ కార్ల డీలర్‌షిప్‌లు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నాయి. అధిక శాతం అన్ ఆర్గనైజ్డ్ మార్కెట్‌గానే విస్తరించిన ఈ ప్రీ ఓన్డ్ కార్ల మార్కెట్‌లో... మనసుకు నచ్చిన కారును, తక్కువ ధరలో కొనుగోలు చేయాలంటే కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవేంటంటే...

సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా?

చెక్ లిస్ట్

ముందు ఏ కారు కొనాలనుకుంటున్నారో సరిగ్గా నిర్ణయించుకోవాలి. మీ కుటుంబ అవసరా...

మొదటి సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ దాని సర్వీస్ హిస్టరీ పూర్తిగా లభిస్తుంది. కాబట్టి దానికి ఏమైనా యాక్సిడెంట్లు అయ్యాయా, ఎంత ఫ్రీక్వెంట్‌గా సర్వీస్ చేయించారు లాంటి అంశాలన్నీ తెలుస్తాయి.

సర్టిఫైడ్ కార్లంటూ ఇప్పుడు కొంతమంది డీలర్లు అందిస్తున్నారు. సర్టిఫైడ్ కార్లంటే.. ప్రీ ఓన్డ్ కార్లను ఈ డీలర్లు పూర్తిగా పరీక్షించి లోపాలు కనుగొని, అవసరమైతే వాటిని సరిదిద్దుతారు...



ప్రవర్తన

ఆఫీసులో.. ఇలా చేయకండి!

- ఆఫీస్‌లో అశ్లీల వెబ్‌సైట్లను చూడటం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు.
- ఆఫీస్‌లో మరో ఉద్యోగానికి సంబంధించిన వెబ్‌సైట్లను కూడా చూడకూడదు. ఒక కంపెనీ పని సమయాల్లో ఉన్నప్పుడు, మరో కంపెనీ పని చేయడం సరైనది కాదు.
- వ్యక్తిగత విషయాలకు సంబంధించిన పనులను వీలైనంత వరకు ఆఫీస్‌లో చేయకుండా ఉండటమే ఉత్తమం.
- టోరెంట్, స్ట్రీమింగ్ వెబ్‌సైట్ల చూడొద్దు. పైరసీ నియమాలుండే ఈ సైట్లు చట్టవిరుద్ధమైనవని మర్చిపోవద్దు.



తెలుసా?

మొబైల్స్‌తో మాల్స్‌కు దెబ్బ

మొబైల్ ఫోన్ల వాడకం వల్ల చైనాలో షాపింగ్ మాల్స్ అన్నీ మూతపడుతున్నాయి. అదేంటీ మొబైల్ వాడకానికి షాపింగ్ మాల్స్‌కు సంబంధం ఏమిటీ అంటారా? ఉంది. గత మూడేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా చూస్తే చైనాలో అత్యధికంగా మాల్స్ నిర్మాణం జరుపుకున్నాయి. అంకెల్లో చూస్తే ఈ మాల్స్ సంఖ్య 4,600. అమెరికాలో ఉన్న మాల్స్‌తో పోల్చితే ఇది నాలుగు రెట్లు ఎక్కువ. ఇక్కడి వరకు బాగానే ఉంది. ఇదే సమయంలో ఆన్‌లైన్ షాపింగ్ బాగా విస్తరించింది. మాల్స్‌కు వెళ్లి కొనే వారి సంఖ్య బాగా తగ్గిపోయింది. చైనాలో వినియోగదారులు ఎక్కువగా స్టోర్స్‌కు వెళ్లి కొనడం కన్నా మొబైల్ ద్వారా ఆర్డర్ చేసి వస్తువులు తెప్పించుకోవడానికి ఆసక్తి చూపుతున్నారట. ఫలితంగా చైనాలో రెండో తరగతి నగరాల్లో రిటైల్ వర్తకానికి సంబంధించిన మాల్స్‌లో దాదాపు 10 శాతం ఖాళీగా ఉంటోందట. దీనివల్ల చైనాలో మాల్స్ మూతపడే ప్రమాదం ఉంది అని భయపడుతున్నారు. ఆ దేశంలో దాదాపు 123...



అంతర్జాతీయ వేదికపై...

భారతీయ బ్యాలే బొమ్మ

భారతీయ సంప్రదాయ నృత్యాన్ని విదేశీ వేదికలపై ప్రదర్శించి మెప్పు పొందిన అమ్మాయిలను ఎంతోమందిని చూశాం. కానీ ఇప్పుడు ఓ 13 ఏళ్ల భారతీయ అమ్మాయి ఇటలీలో ఉద్భవించిన 'బ్యాలే నృత్యాన్ని శ్రద్ధగా నేర్చుకుని అంతర్జాతీయ వేదిక మీద ప్రదర్శించబోతోంది. హాంకాంగ్‌లో జరగబోయే డాన్స్ పోటీల్లో పాల్గొనబోతున్న ఆ మొట్టమొదటి భారతీయ బ్యాలే నృత్యకారిణి...'ప్రియాంశూ పారిఖ్'!

ప్రతిభ



... నృత్యాన్ని ఇష్టంగా సాధన చేసి, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనబోతున్న ఈ మొట్టమొదటి భారతీయ బ్యాలే నృత్యకారిణి విజయం సాధించాలని మనస్పూర్తిగా కోరుకుందాం!



... ఎత్తు. ఈ రెండిటిని సాధించి ఏకంగా 15 దేశాలకు చెందిన 300 మంది బ్యాలే డాన్సర్లతో పోటీ పడబోతోంది ముంబయికి చెందిన ప్రియాంశూ పారిఖ్.



టెక్‌గైడ్

అవసరాన్ని బట్టి... అందుబాటు ధరను బట్టి...

ల్యాప్‌టాప్ కొనుగోలు చేసే ముందు ఆ మోడల్ మీ అవసరాలకు సరిపోతుందో లేదో తెలుసుకోవాలి. ధర, స్పెసిఫికేషన్లు, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేసుకోవాలి. వేర్వేరు ధరల్లో, రకరకాల ఫీచర్లతో అందుబాటులో ఉన్న కొన్ని ల్యాప్‌టాప్‌ల వివరాలు...

రూ.30 వేల లోపు ల్యాప్‌టాప్‌లు

బేసిక్ పనుల కోసం అంటే వెబ్ బ్రౌజింగ్, సినిమాలు చూడటం, ఆఫీసు పనులు చక్కబెట్టుకోవడం(వర్డ్‌ప్రాసెసర్, స్ప్రెడ్ షీట్, ప్రెజెంటేషన్ సాఫ్ట్‌వేర్), సింపుల్ ఫొటో ఎడిటింగ్ అప్లికేషన్ వంటివి అవసరమవుతాయి. ఈ పనులన్నీ చక్కబెట్టుకోవాలంటే ఇంటెల్ కోర్ ఐ3 సిక్స్త్ జనరేషన్ ప్రాసెసర్...

రూ. 30 వేల నుంచి 40 వేలలోపు

ఈ రేంజ్ ల్యాప్‌టాప్‌ల్లో విండోస్ 10 ఓఎస్, 8జీబీ ర్యామ్, ఇంటెల్ కోర్ ఐ3-6006యు ప్రాసెసర్ ఉంటాయి. ఫొటో...




షాప్‌లో ఇమేజ్ ఎడిటింగ్ కోసం ఈ రేంజ్ ల్యాప్‌టాప్స్ బాగా...

రూ. 40 వేల నుంచి 50 వేలలోపు

ఈ ధరలో అడ్వాన్స్‌డ్ టాస్క్‌లను హ్యాండిల్ చేసే ల్యాప్‌టాప్‌లు లభిస్తాయి. వీటిలో ఇంటెల్ సెవెన్త్ జనరేషన్ కోర్...

ఐ3 లేక కోర్ ఐ5 ప్రాసెసర్ ఉంటుంది. నాలుగు లేక 8 జిబి ర్యామ్ ఉంటుంది. ఈ ల్యాప్‌టాప్‌ల్లో ఫొటో ఎడిటింగ్, హై డెఫినిషన్ వీడియోలు, ఇతర అడ్వాన్స్ ప్రాసెసింగ్ టాస్క్‌లను చేయవచ్చు. ఫొటో ఎడిటింగ్, సినిమాలు చూడటం ఉంటే 15.6 అంగుళాల తెర, 8 జిబి ర్యామ్ ఉన్న ల్యాప్‌టాప్‌ను ఎంచుకోవాలి. ఈ రేంజ్‌లో ఎంట్రీ లెవెల్ గ్రాఫిక్ కార్డ్స్ అందుబాటులో ఉంటాయి. ఇందులో ఉన్న సాలిడ్ స్టేట్ డ్రైవ్(ఎస్‌ఎస్‌డి) వల్ల బూట్ టైమ్ వేగంగా ఉంటుంది. ఇతర రెగ్యులర్ ల్యాప్‌టాప్ హార్డ్ డ్రైవ్‌లతో పోల్చితే డాటా యాక్సెస్, ట్రాన్స్‌ఫర్ ఇందులో వేగంగా జరుగుతుంది. లెనోవో ఐడియా ప్యాడ్, ఏసర్ స్పిన్, హెచ్‌పి పెవిలియన్ మోడల్స్ ఈ శ్రేణికి చెందినవి.

థైరాయిడ్ సమస్యకు సమూల వైద్యం



నానాటికీ పెరిగిపోతున్న హైపో, హైపర్ థైరాయిడ్ సమస్యలతో మానవాళి తీవ్రమైన ఆందోళనకు గురవుతోంది. దీనికి కారణం ఇది జీవితాంతపు సమస్య అనీ, అందువల్ల బతికినంత కాలం మందులు మింగుతూనే ఉండాల్సి ఉంటుందని వారు అనుకోవడమే అందుకు కారణం. వాస్తవానికి ఇది ఒక నిర్ణీత కాలంలోనే ఈ సమస్య పూర్తిగా తొలగిపోతుందని అంటున్నారు

మానవుడి శరీరంలోని అతి ముఖ్యమైన గ్రంధుల్లో థైరాయిడ్ ఒకటి. ఈ గ్రంధి మెడ ప్రాంతంలో కంఠం దగ్గర, సీతాకోక చిలుక రెక్కల ఆకృతిలో శ్వాసనాళానికి ఇరు పక్కలా ఉంటుంది. ఇది థైరాయిడ్ హార్మోన్లను (టి3, టి4) ఉత్పత్తి చేస్తుంది. ఈ హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి శారీరక...

సమస్య ఏ వయసు వారికైనా రావచ్చు. కాకపోతే 20 - 40 ఏళ్ల మధ్య వయసు వారే ఎక్కువగా ఈ సమస్యకు గురవుతుంటారు. మొత్తం థైరాయిడిజం బాధితుల్లో 80 శాతం మంది హైపోథైరాయిడిజం సమస్యకు గురైతే, 20 శాతం మందిలో మాత్రమే హైపర్ థైరాయిడిజం సమస్య ఉంటుంది.


హైపర్ థైరాయిడిజం


శరీరంలో థైరాయిడ్ హార్మోన్ల అవసరాన్ని మించి ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి అవుతుండటాన్ని హైపర్ థైరాయిడిజం అంటారు. ఈ...



ఆటో ఇమ్యూన్ వ్యాధులకు అసమాన వైద్యం

వ్యాధుల బారిన పడకుండా కాపాడటానికి, వ్యాధులతో పోరాడటానికి మన శరీరంలో ఒక రక్షణ వ్యవస్థ ఉంటుంది. అయితే కొందరిలో ఆ రక్షణ వ్యవస్థ పొరబడి, తన సొంత శరీరం పైనే దాడి చేస్తుంది. ఫలితంగా పలురకాల వ్యాధులు చోటుచేసుకుంటూ ఉంటాయి. వాటిలో ప్రధానంగా థైరాయిడ్ సమస్యలు, రుమటాయిడ్ ఆర్థరైటిస్, డయాబెటిస్, విటిలిగో (తెల్ల మచ్చలు)...





డైలీ సుడోకు - 141

			8			7	6	
							5	
	1	5		9				
	3	6	7	4				8
		1	3		6	4		
5				8	2	6	7	
				1		8	3	
	7							
	2	3			8			


ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

నిన్నటి సుడోకు- 140 సమాధానం




నివేదన

ఏమరుపాటు తగదు

పూర్వం ఒక పట్టణంలో అహమ్మద్ అనే మహమ్మదీయ గురువు ఉండేవాడు. ఆధ్యాత్మిక సాధనలో అహమ్మద్ అంచలంచెలుగా ఎదిగాడు. నలుగురు మేలు కోరేవాడు. తనకు తెలిసిన మంచిని అందరికీ తెలియజేసేవాడు. అతనికి అనేక మంది శిష్యులు ఉన్నారు. కొన్నాళ్లకు వయోభారం కారణంగా అహమ్మద్ మంచానికే పరిమితం అయ్యాడు. అతడికి అంత్య కాలం సమీపించింది. శిష్యులంతా...

...మాయలో పడిపోతాను. చివరి శ్వాస వరకూ మాయను నమ్మరాదు" అని చెబుతూ ప్రాణాలు విడిచిపెట్టాడు అహమ్మద్. గురువు చివరి ఉపదేశం శిష్యుల్లో జ్ఞానదీపం వెలిగించింది. వారంతా గురువు నిర్దేశించిన మార్గంలో జాగ్రత్తగా సాధన చేయసాగారు.

ఎంత పెద్ద ఆనకట్టకైనా చిన్న గండి పడితే చాలు.. దాని గుండా నీరు ప్రవహించి...



మీకు మీరే డాక్టర్

అజీర్తి చేసిందా?


జీర్ణశక్తి లోపించిన వారికి వాతులు కూడా అవుతుంటాయి. అందువల్ల జీర్ణశక్తిని పెంచడానికి కాకుండా, వాతులు తగ్గడానికి కూడా వైద్య చిట్కాలు తీసుకోవాలి. నిజానికి ఈ సమస్యలు చాలా వరకు గృహవైద్యంతోనే తగ్గి...



ఆవిష్కరణ

బాణీలు కట్టే రోబో

ఎవరో కట్టిన బాణీలను వినిపించడమే కాదు రోబోలు కూడా సొంతంగా బాణీలు కట్టే రోజు త్వరలో రాబోతోంది. రోబోలు సొంతంగా మ్యూజిక్‌ను సృష్టించడమేంటని సందేహించాల్సిన పనేలేదు. ఎందుకంటే 'డీప్ లెర్నింగ్ కంప్యూటర్ ఆల్గారిథమ్' పేరుతో శాస్త్రవేత్తలు ఓ కొత్త కంప్యూటర్ వ్యవస్థను...



ఔరా!

దివి నుంచి భువికి

బీఎమ్‌డబ్ల్యూ బండి రహదారి మీద రాజాలా వెళ్లింటే.. కను చూపుమేర దాటిపోయే వరకూ దాని వంకే చూస్తూ ఉండిపోతాం. ఇప్పుడంటే రోడ్ల మీద వెళ్తున్నాయి కానీ, ఒకప్పుడు బీఎమ్‌డబ్ల్యూ...





క్విక్ డిష్

పానీపూరీ

కావలసిన పదార్థాలు

ఉప్మారవ్వ (సన్నది): ఒక కప్పు, మైదా : 3 టేబుల్ స్పూన్లు, నూనె: తగినంత,













బాలకృష్ణ అభిమానుల కుటుంబసభ్యులకు స్కాలర్‌షిప్స్


వి.ఆనంద్ ప్రసాద్, పూరి జగన్నాథ్

నందమూరి బాలకృష్ణ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో భవ్య క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న చిత్రం 'పైసా వసూల్'. ఇది బాలకృష్ణకు 101వ సినిమా కావడంతో విడుదల సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని బాలకృష్ణ అభిమానుల కుటుంబ సభ్యుల్లో పదో తరగతి, ఇంటర్ చదివే 101 మంది పేద విద్యార్థినీ, విద్యార్థులకు బాలకృష్ణ పేరు మీద స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని భవ్య క్రియేషన్స్ అధినేత వి.ఆనంద ప్రసాద్ నిర్ణయించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ అభిమాన సంఘాల అధ్యక్షులు, కన్వీనర్లతో ఆనంద ప్రసాద్, దర్శకుడు పూరి జగన్నాథ్ హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆనందప్రసాద్ మాట్లాడుతూ 'బాలకృష్ణగారితో సినిమా చేసినందుకు ఆనందంగా, గర్వంగా ఉంది. అదీ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో అభిమానులు కోరుకునే 'పైసా వసూల్' వంటి సినిమా తీసినందుకు మరింత సంతోషంగా ఉంది. సినిమా ఔట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ సందర్భంగా 101 మంది పేద విద్యార్థులకు ఈ సందర్భంగా స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని నిర్ణయించాం. బాలకృష్ణ అభిమాన సంఘాల అధ్యక్షులు, కన్వీనర్ల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనుకుంటున్నాం. పూర్తి వివరాలకు nbkpaisavasool.comను చూడండి. భవిష్యత్తులోనూ ఇటువంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేయాలనేది మా ఆలోచన" అని చెప్పారు. పూరి జగన్నాథ్ మాట్లాడుతూ "ఇన్నేళ్ళ తర్వాత బాలకృష్ణగారితో సినిమా చేసినందుకు హ్యాపీ. కానీ ఇంత ఆలస్యంగా ఎందుకు చేశామా? అని ఇప్పుడు బాధపడుతున్నా. ఆయనతో పనిచేసిన తర్వాత ఆయన్ని ఇంతమంది ఎందుకు అభిమానిస్తారో అర్థమైంది. జూబ్లీహిల్స్‌లో బాలకృష్ణగారికి అభిమాన సంఘం ఉంటే నేనే దానికి అధ్యక్షుడిని అవుతా. అంతగా ఆయనకు నేను అభిమాని అయ్యాను. ఆయనతో మళ్ళీ మళ్ళీ పనిచేయాలనుకుంటున్నా" అని చెప్పారు.

పూరిని చూస్తే జెలసీగా ఉంది

"డ్రగ్స్ కేసులో పూరి జగన్నాథ్ పేరు రాగానే నాకు జెలసీగా అనిపించింది.. ఆయనకో మంచి కథ దొరికేసిందే, ఇంట్లో కూర్చొని కథ రాసేసుకుంటారే.. అని! మనిషిగా ఆయన చాలా స్ట్రాంగ్. ఆయనది ఓషో ఫిలాసఫీ. ఆయనతో మాట్లాడితే ఆయన మనసెంత అందమైందో తెలుస్తుంది" అన్నారు సుకుమార్. నిర్మాతగా ఆయన తీసిన రెండో చిత్రం 'దర్శకుడు'. ఆయన అన్న కుమారుడు అశోక్ హీరోగా పరిచయమవుతున్నారు. హరిప్రసాద్ జక్కా దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్ పతాకంపై విజయ్‌కుమార్, థామస్‌రెడ్డితో కలిసి సుకుమార్ నిర్మించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ఆయన చెప్పిన విషయాలు...


- సుకుమార్

ప్రేక్షకుడిగా సినిమా చూశా. బాగా నచ్చింది. ఇది నా తరహా కథ కానీ, నా కథ కానీ కాదు. బహుశా అందుకే నాకు నచ్చిందేమో. ఈ కథ హరిప్రసాద్‌దే. నాకు సంబంధించిన పాత్రేమీ ఇందులో లేదు. సినిమా సెట్‌లో ఉండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్‌కూ, దర్శకుడికీ మధ్య నడిచే ప్రేమకథ. అలా చేస్తే మా ఆవిడ చంపేస్తుంది కాబట్టి నాకు అలాంటి అనుభవాలు లేవు. అశోక్ మా అన్నయ్య కొడుకు. తనకు ఎక్కువగా తెలిసిన దర్శకుడ్ని నేనే. ఎక్కువగా కళ్ల ముందు ఉండేవాడ్ని నేనే కాబట్టి, నా ప్రవర్తన తెలుసు కాబట్టి 'దర్శకుడి'గా నటించేప్పుడు నన్ను దృష్టిలో పెట్టుకొని చేసుండొచ్చేమో.

హిట్టయ్యే దాన్ని బట్టే..

ఇక 'దర్శకుడు' సినిమాకి వస్తే.. కొత్తవాళ్లతో చేస్తానని అశోక్ పేరు చెప్పాడు హరిప్రసాద్. 'వాడు చాలా నెమ్మదస్తుడు. తక్కువ మాట్లాడతాడు. అంత యాక్టివ్ కాదు. డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ అయితే ఓకే కానీ యాక్టర్‌గా కరెక్ట్ కాదు' అన్నాను. తను చేయించుకుంటానని చెప్పాడు. చెప్పినట్లే చేయించాడు. అశోక్ బాగా పెర్ఫామ్ చేశాడు. సీరియస్ ఎమోషన్స్‌ను బాగా పలికించాడు. అంతా అని చెప్పను కానీ 70 పోర్షన్‌ను మెచ్యూర్డ్ ఆర్టిస్ట్ లాగా చాలా బాగా చేశాడు. క్లైమాక్స్ ముందు వచ్చే సన్నివేశాలు చాలా ఉద్విగ్నంగా ఉంటాయి. ఈ సినిమా హిట్టయ్యే దాన్ని బట్టి అతని భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఇది సూపర్‌హిట్ అయితే తనకు రెండు మూడు అవకాశాలొస్తాయి. అలాగే బాగా రాయగలిగే విద్య అతనిలో ఉంది కాబట్టి డైరెక్టర్ అవుతాడు. ఏం కావాలనే నిర్ణయం అతనిదే. రాయడం మాత్రం మానవద్దని అతనికి చెప్పా.

సెట్ మీదకు వెళ్లలేదు

ఎంతవరకు అవసరమో అంతవరకు నేను ప్రొడక్షన్‌ను పట్టించుకుంటా. ప్రతి పైసాకు లెక్క చూసుకోవాలని అనుకోను. ఈ సినిమాకు మా రెండో అన్నయ్య విజయ్‌కుమార్, థామస్‌రెడ్డి నిర్మాతలు. అవన్నీ వాళ్లే చూసుకున్నారు. సెట్ మీదకు నేను ఒక్కసారి కూడా వెళ్లలేదు. ఎందుకంటే ఒక్కరోజు నేను సెట్‌కు వెళ్లినా సుకుమార్ డైరెక్ట్ చేశాడంటారు. హరిప్రసాద్ కష్టం ఈ సినిమా. అతడే కథ రాసుకొని, అందరి చేతా తనకు కావాల్సిన నటనను రాబట్టుకొని, షాట్ డివిజన్ చేసుకొని.. ఈ కష్టమంతా పడ్డాడు. దీని ముందు సినిమా 'కుమారి 21 ఎఫ్' సెట్స్ మీదకు కూడా నేనెప్పుడూ వెళ్లలేదు.

వృత్తిపర జీవితమే ముఖ్యం

వృత్తిమీద స్వార్థం ఉండే దర్శకుడి కథ ఇది. మనకు నిజంగా ఏదైతే ఆనందాన్ని కలిగిస్తుందో, ఆ పని చేస్తుంటాం. నేను ఈ డైరెక్షన్‌నీ, ఈ పేరునీ బాగా ఆస్వాదిస్తుంటా. నా సినిమా హిట్టయితే పడేంత ఆనందం నా కుటుంబంతో గడిపేప్పుడు పొందనేమోనని నా సందేహం. ఒకానొక సమయానికి వ్యక్తిగత జీవితం కంటే వృత్తిపర జీవితం ముఖ్యమైపోతుంది. ఎందుకంటే వృత్తిపర జీవితంలోనే వ్యక్తిగత జీవితాన్నీ మిళితం చేసేసుకుంటాం. అలాగే ఈ సినిమాలో దర్శకుడు కూడా వృత్తికే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తుంటాడు. నా అనుభవం ఒకటి గుర్తుకొస్తోంది. '100% లవ్' సినిమా చేసేప్పుడు ఒక సీన్‌లో తమన్నా కాస్ట్యూమ్స్ నచ్చలేదు. నేననుకున్న కాస్ట్యూమ్స్ వెతకడానికి మూడు గంటల సమయం పట్టింది. అప్పుడు నా వెనకే మా ఆవిడ ఉంది. "హీరోయిన్ కాస్ట్యూమ్స్ కోసం మూడు గంటలు కేటాయించావు. నా కోసం ఒక్క నిమిషం వెచ్చించలేవా?" అనేది ఆమె ప్రశ్న. ఏం చెప్పాలి!

కొత్తగా ఫీలవుతారు

'రంగస్థలం' ప్రయోగాత్మక చిత్రం కాదు. అందమైన కమర్షియల్ సినిమా. పల్లెటూరి అందాలు, కష్టాలు, ప్రేమలు, అసూయలు.. అన్నీ ఉంటాయి. చరణ్‌ను హైఫైగా చూసిన వాళ్లు ఈ సినిమాలో ఆయన్ను చూసి కొత్తగా ఫీలవుతారు. ఆయన కావడి వేసుకొంటే, పారతో మట్టి తవ్వుతుంటే జనం థ్రిల్‌గా ఫీలవుతారనిపిస్తోంది. ఒక్క మాటలో 'రంగస్థలం'ను కమర్షియల్ సెన్సిబుల్ మూవీ అని చెప్పొచ్చు. పాపికొండలు షెడ్యూల్‌లో సెల్‌ఫోన్లు, వైఫై లేకపోవడంతో సమంత బాగా ఇబ్బంది పడింది. తను చాలా కొత్తగా కనిపిస్తుంది. ఆమె పెర్ఫార్మెన్స్ వెరీ గుడ్.

ఆయన గ్రేట్

పూరి వెరీ కైండ్ పర్సన్. సీరియస్‌లీ.. ఐ లవ్ హిమ్. ఆయనను పలకరించడానికి ఆయన ఇంటి వరకూ వెళ్లాను. ఆయన లేరని చెప్పారు. ఆయనకు ఫోన్ చేస్తే, స్విచ్ఛ్ ఆఫ్ అని వచ్చింది. ఐ ఫీల్ హీ ఈజ్ గ్రేట్. ఆయనకు డ్రగ్స్‌తో ఎలాంటి సంబంధమూ ఉండదని వంద శాతం నమ్ముతున్నా.

'అన్నదాత సుఖీభవ' అంటున్న ఆర్.నారాయణమూర్తి



"పదిమందికి అన్నం పెట్టే రైతన్న పదికాలాల పాటు పచ్చగా ఉండాలి. ఆరు గాలం కష్టపడే అన్నదాత కుటుంబానికి ప్రభుత్వాలు, ప్రజలు మద్దతుగా నిలుచోవాలి" అని ఆర్.నారాయణమూర్తి అన్నారు. ఆయన హీరోగా నటిస్తూ స్నేహచిత్ర పతాకంపై స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'అన్నదాత సుఖీభవ'. ఈ సినిమా గురించి ఆర్.నారాయణమూర్తి మంగళవారం హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. "మన దేశంలో రైతులు 70 శాతం ఉన్నారు. వారి ప్రాధాన్యతను గుర్తించడం వల్లనే 'దేశానికి వెన్నెముక రైతు', 'రైతే రాజు' వంటి మాటలు పుట్టాయి. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. వెన్నెముక విరిగిపోతోంది, రైతు దరిద్రాన్ని అనుభవిస్తున్నాడు. అన్నదాత దుఃఖీభవ అన్నట్టు తయారైంది.. దీనంతటికీ ఏకైక కారణం రైతుకు గిట్టుబాటు ధర రాకపోవడమే. వీటన్నింటినీ పరిశీలించిన తర్వాత నేను 'అన్నదాత సుఖీభవ' అనే సినిమాను తీస్తున్నాను. ఈ చిత్రం ద్వారా దేశ ప్రధాని నరేంద్రమోడీగారికి, తెలంగాణ సీఎం కేసీఆర్‌గారికి, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడుగారికి తలా ఒక విజ్ఞప్తి చేయాలనుకుంటున్నాను. తెలంగాణలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల వల్ల రైతుకు నీటి సదుపాయాన్ని అందిస్తున్నారు కేసీఆర్‌గారు. అలాగే ఖరీఫ్, రబీల మీద కూడా దృష్టి పెడుతున్న ఆయన గిట్టుబాటు ధరను అన్నదాతకు అందించడానికి ప్రణాళికలు చేయాలని కోరుకుంటున్నాను. గంగ నుంచి కావేరి వరకు అన్ని నదులను అనుసంధానం చేయాలని ఎన్నడో కె.ఎల్.రావు ప్రతిపాదించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడుగారు ఆ పనుల్లోనే ఉన్నారు. గోదావరి, కృష్ణ, పెన్న నదుల అనుసంధానానికి కృషి చేస్తున్న ఆయన ఉత్తరాంధ్రలోని వంశధార, నాగావళి, ఏలేరులను కూడా అనుసంధానం చేయాలి.

ఇక ప్రధాని నరేంద్రమోడిగారికి చేసే విజ్ఞప్తి ఏం టంటే... రైతు ఆత్మహత్యలను జాతీయ విపత్తుగా పరిగణించాలి. మన దేశంలో రైతు జీవితానికి భద్రత లేదు. భరోసా లేదు. ఈ పరిస్థితుల్లో మార్పులు రావాలి. ప్రభుత్వాలు, ప్రజలు రైతన్నలకు అండగా నిలవాలి" అని అన్నారు. సినిమా ప్రోగ్రెస్ గురించి చెబుతూ "ఈ నెల 4 నుంచి షూటింగ్ మొదలుపెడతాం" అని అన్నారు.

కిరీటం కాదు.. కృతజ్ఞత


సాయిధరమ్ తేజ్

సాయిధరమ్ తేజ్ కథానాయకుడిగా బి.వి.ఎస్.రవి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'జవాన్'. 'ఇంటికొక్కడు' అన్నది ఉపశీర్షిక. మెహరీన్ కథానాయిక. దిల్ రాజు సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ నిర్మిస్తున్నారు. తమిళ నటుడు ప్రసన్న కీలక పాత్రధారుడు. సోమవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ "మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఓ యువకుడు మనోధైర్యంతో, బుద్ధిబలంలో తన కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నాడన్న కథతో రూపొందుతున్న సినిమా ఇది. దేశానికి జవాన్ ఎంత అవసరమో.. ప్రతి ఇంట్లో జవాన్‌లాంటి కుర్రాడి అవసరం ఉందని చెప్పడమే ఈ సినిమా ఉద్దేశం. 'కొంతమంది మనుషులు కలిస్తే కుటుంబం అవుతుంది. కొన్ని లక్షల కుటుంబాలు కలిస్తే దేశం అవుతుంది. దేశభక్తి అనేది కిరీటం కాదు... కృతజ్ఞత" అంటూ సాగే డైలాగ్‌తో విడుదల చేసిన టీజర్‌కు స్పందన బావుంది. కమర్షియల్ అంశాలతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని సెప్టెంబర్‌లో విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని తెలిపారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	రూపాయి Vs డాలర్	ముడి చమురు
▲ 60.23	▲ 37.55	▼ 45	▼ 95	▲	▼
32575.17	10114.65	28,645	38,260	64.07	52.10
		10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	కిలో (రూపాయల్లో)		బ్యారల్ ధర (డాలర్లలో..)



రూ.700కే ఇంటెక్స్ 4జి ఫోన్

న్యూఢిల్లీ: రిలయన్స్ జియో 4జి ఫీచర్ ఫోన్ కంటే ముందే మార్కెట్లో 4జి ఫీచర్ ఫోన్లు విడుదలవుతున్నాయి. దేశీయ మొబైల్ ఫోన్ల తయారీ కంపెనీ ఇంటెక్స్ టెక్నాలజీస్ మంగళవారం తన నవరత్న సీరిస్‌లో కొత్త 4జి వోల్టే ఫీచర్ ఫోన్లను విడుదల చేసింది. ఈ ఫోన్లతో పాటు కంపెనీ ఇదే సీరిస్‌లో మరో ఎనిమిది 2జి ఫీచర్ ఫోన్లనూ విడుదల చేసింది. వీటి ధర ఫీచర్లను బట్టి రూ.700 నుంచి రూ.1,500 వరకు ఉంది. టర్బో + 4జి పేరుతో విడుదల చేసిన 4జి వోల్ట్ ఫీచర్స్ ఫోన్ల స్పెసిఫికేషన్స్ ఇలా ఉన్నాయి.

డిస్‌ప్లే	: 2.4 అంగుళాల క్యువిజిఎ
ఆపరేటింగ్ సిస్టమ్	: కాయ్ ఒఎస్
ర్యామ్	: 512 ఎంబి
ఇంటర్నల్ స్టోరేజ్	: 4 జిబి (32 జిబి వరకు పెంచుకోవచ్చు)
కెమెరా	: వెనక 2 ఎంపి, ముందు విజిఎ షూటర్
బ్యాటరీ	: 2000 ఎంఎహెచ్

రూ.40 కోట్లతో మాక్సివిజన్ విస్తరణ

ప్రతి జిల్లా కేంద్రంలో మినీ హబ్స్.. మూడేళ్లలో రూ.200 కోట్ల టర్నోవర్


జిఎస్‌కె వేలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కంటి వ్యాధులకు సంబంధించి అత్యాధునిక శస్త్ర చికిత్సలకు పేరొందిన మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెద్ద ఎత్తున కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రతి జిల్లా కేంద్రంలో కొత్తగా ఆస్పత్రులు ప్రారంభించబోతోంది. ఈ కేంద్రాలు ప్రధాన నగరాల్లో ఉన్న మాక్సివిజన్ హాస్పిటల్స్ ప్రధాన కేంద్రాలకు మినీ హబ్‌ల్లా పని చేస్తాయి. కంటి వ్యాధులకు సంబంధించిన 70-80 సమస్యలకు ఈ మినీ హబ్‌ల్లోనే పరిష్కారం లభిస్తుంది. వచ్చే 12-18 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ జిఎస్‌కె వేలు చెప్పారు. ఇంకా కంటి వ్యాధులకు సంబంధించి ప్రాథమిక ఆరోగ్య సేవల కోసం రెండు రాష్ట్రాల్లోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లో 60 వరకు ప్రైమరీ ఐ కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. వచ్చే రెండేళ్లలో ఈ కేంద్రాల ఏర్పాటు పూర్తవుతుంది. ఇవిగాక తమిళనాడు లేదా కేరళలో ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా ఒకటి రెండు 'మాక్సివిజన్ ఐ హాస్పిటల్ ప్రధాన కేంద్రాలు ఏర్పాటు చేయబోతోంది. 'ఈ విస్తరణ కార్యక్రమాల కోసం రూ.30 నుంచి రూ.40 కోట్ల వరకు ఖర్చవుతుంది. ఈ నిధులను పూర్తిగా అంతర్గత వనరుల ద్వారానే సమకూర్చుకుంటాం' అని హాస్పిటల్స్ ఛైర్మన్ వేలు చెప్పారు.

మినీ హబ్స్, ప్రైమరీ ఐ కేర్ సెంటర్ల ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. ఎపి, తెలంగాణల్లో విస్తరణ పూర్తయ్యాక తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో విస్తరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మాక్సివిజన్ హాస్పిటల్స్ భావిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం మాక్సివిజన్ రూ.100 కోట్ల టర్నోవర్ సాధించింది. ఈ విస్తరణతో వచ్చే రెండు మూడు సంవత్సరాల్లో కంపెనీ టర్నోవర్ రూ.200 కోట్లకు చేరుకుంటుందని ఆశిస్తున్నట్టు ఛైర్మన్ వేలు చెప్పారు.

మాక్సివిజన్ ద్వారానే టెక్నాలజీ


కెపి రెడ్డి

నేత్ర చికిత్సకు సంబంధించి భారత్‌లో ఏ సరికొత్త టెక్నాలజీ వచ్చినా అది మాక్సివిజన్ తోనే ప్రారంభమైందని మాక్సివిజన్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, కో ఛైర్మన్ డాక్టర్ కాసు ప్రసాద రెడ్డి చెప్పారు. ఇపుడు విస్తృతంగా వాడుకలోకి వచ్చిన లేసిక్ సర్జరీని 1996లో దేశంలో తొలిసారిగా తానే నిర్వహించినట్టు తెలిపారు. లేసిక్ సర్జరీ పని చేయని కేసుల్లో కళ్లజోడు అవసరం లేకుండా కంటిలోనే లెన్స్ అమర్చే ప్రక్రియ కూడా మాక్సివిజన్‌లోనే ప్రారంభమైనట్టు చెప్పారు. ప్రపంచంలో తొలిసారిగా కాటరాక్ట్ సర్జరీ కోసం ఒక జర్మనీ కంపెనీతో కలిసి ఫెంటో లేజర్ మెషిన్ ఉపయోగించిన ఘనత కూడా తమదేనన్నారు. ప్రస్తుతం నీటి కాసులతో వచ్చే అంధత్వాన్ని అడ్డుకునేందుకు ఒక బెల్జియం కంపెనీతో కలిసి పరిశోధనలు చేస్తున్నట్టు చెప్పారు.

రూ.12 కోట్లతో క్లిక్2క్లినిక్ విస్తరణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న హెల్త్ టెక్నాలజీ స్టార్టప్ క్లిక్2క్లినిక్ పెద్ద ఎత్తున కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్, బెంగళూరుల్లో కార్యలాపాలు సాగిస్తున్న క్లిక్2క్లినిక్‌ను మరో 35 నగరాలకు విస్తరించనున్నట్టు సంస్థ ఫౌండర్, ఛైర్మన్ సుజిత్ ఆర్ పున్నం వెల్లడించారు. మంగళవారం నాడిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విస్తరణలో భాగంగానే బెంగళూరుకు చెందిన హోమ్ హెల్త్ కేర్‌ను 4 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఈ సంస్థ కొనుగోలుతో హోమ్ హెల్త్ సర్వీసుల్లో కార్యకలాపాలను మరింతగా విస్తరించే అవకాశం లభిస్తుందని తెలిపారు. హోమ్ హెల్త్ సర్వీసుల కోసం ప్రత్యేకంగా క్లినికోపీడియా పేరుతో హెల్త్ అప్లికేషన్‌ను తీసుకువచ్చినట్లు చెప్పారు. ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన నర్సులతో ఇంటి వద్దే వైద్య సేవలను అందించనున్నామని, రోగి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే వైద్యులను టెలిమెడిసిన్ ద్వారా సంప్రదిస్తారని ఆయన చెప్పారు. కాగా విస్తరణలో భాగంగా ఢిల్లీ, ముంబై నగరాలతో పాటు ద్వితీయ శ్రేణి నగరాలకు క్లిక్2క్లినిక్‌ను చేరువ చేయాలని చూస్తున్నట్లు సంస్థ సిఇఒ మురళి భరద్వాజ్ తెలిపారు. కంపెనీ కార్యకలాపాల కోసం ఇప్పటి వరకు 4 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టగా ఈ ఏడాది మరో 6.5 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఫౌండర్ సుజిత్ తెలిపారు. అమెరికాకు చెందిన ఇన్వెస్టర్ల నుంచి ఈ మొత్తాలను సమీకరించామని, వచ్చే ఏడాది మరో 10 లక్షల డాలర్లను సమీకరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు.



క్లిక్2క్లినిక్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు చేర్చే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు సాగించినట్లు ఆయన పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సి)ను అనుసంధానం చేయటం ద్వారా ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి టెక్నాలజీని అభివృద్ధి చేశామని, రానున్న కొద్ది వారాల్లో దీన్ని ప్రారంభించనున్నట్లు సుజిత్ తెలిపారు. కాగా నర్సులను ఎంపిక చేసుకునేందుకు గాను నర్సింగ్ కాలేజీలతో చర్చలు సాగిస్తున్నామని, ఎంపికైన వారికి ప్రత్యేకంగా శిక్షణను అందించనున్నట్లు సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వివేక్ రెడ్డి చెప్పారు.

హెచ్‌పిసిఎల్ బంకుల్లో ఎయిర్‌టెల్ పేమెంట్స్ సేవలు

న్యూఢిల్లీ: ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు సేవలను ఇక హెచ్‌పిసిఎల్ బంకుల్లోనూ అందుకోవచ్చు. అకౌంట్ ప్రారంభం, నగదు జమ, ఉపసంహరణ, బదిలీ సేవలను ఈ బంకుల్లో అందుకోవచ్చు. ఈ మేరకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. దేశవ్యాప్తంగా ఉన్న 14,000 హెచ్‌పిసిఎల్ బంకులు ఇక ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ బ్యాంకింగ్ పాయింట్లలా ఉపయోగపడతాయి. ప్రస్తుతం ఉన్న మూడు లక్షల ఎయిర్‌టెల్ రిటైల్ పాయింట్లకు ఇది అదనం. హెచ్‌పిసిఎల్ బంకుల్లో పెట్రోల్ పోయించుకునే ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్లు తమ మొబైల్ ఫోన్ల ద్వారా చెల్లింపులూ చేయవచ్చు. తమ పేమెంట్స్ బ్యాంకు సేవింగ్స్ ఖాతా డిపాజిట్లపై 7.25 శాతం వడ్డీని ఎయిర్‌టెల్ అందిస్తోంది.

వాట్సప్‌కు పోటీగా పేటీఎం మెసేజింగ్ సర్వీస్!

న్యూఢిల్లీ: ఫేస్‌బుక్ సంస్థకు చెందిన వాట్సప్ మెసేజింగ్ సర్వీస్‌కు త్వరలో గట్టి పోటీ ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఆన్‌లైన్ పేమెంట్స్ సంస్థ పేటీఎం త్వరలో ప్రత్యేక మెసేజింగ్ యాప్‌ను మార్కెట్లో విడుదల చేయబోతున్నట్టు సమాచారం. ఇందుకోసం పేటీఎం ప్లాట్‌ఫామ్ లోనే కొత్త ఫీచర్ యాడ్ చేస్తుందని భావిస్తున్నారు. ఈ అదనపు ఫీచర్ ద్వారా పేటీఎం వినియోగదారులు చాటింగ్‌తో పాటు ఆడియో, వీడియో, ఫొటోలూ ఎక్స్ఛేంజ్ చేసుకోవచ్చు. వాట్సప్ వినియోగదారుల్లో ఎక్కువ మంది భారతీయులే. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే పేటీఎం కొత్త మెసేజింగ్ సర్వీస్ ప్రారంభిస్తోందని భావిస్తున్నారు.

మార్కెట్ బుల్లిష్.. డాక్టర్ రెడ్డీస్ బేరిష్



అమెరికా రెగ్యులేటరీ సంస్థ దెబ్బకు కుదేలైన షేరు
రెడీగా సంక్లిష్ట ఔషధాలు.. ఎఫ్‌డిఎ అనుమతులే కీలకం

దేశీయ ఔషధ దిగ్గజం, హైదరాబాద్ కేంద్రంగా ఉన్న డాక్టర్ రెడ్డీస్ లాబ్ స్టాక్ ఇన్వెస్టర్ల డార్లింగ్ షేర్లలో ఒకటి. అయితే గత రెండేళ్లుగా స్టాక్ మార్కెట్ దూసుకుపోతున్నా ఈ షేరు మాత్రం నష్టాలను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది జనవరి నుంచి సెన్సెక్స్ 22 శాతం లాభపడగా డాక్టర్ రెడ్డీస్ షేరు 21 శాతం నష్టపోయింది. పటిష్ఠమైన పోర్ట్‌ఫోలియో, మార్కెటింగ్ నెట్‌వర్క్, సమర్థవంతమైన మేనేజ్‌మెంట్, బ్రాండ్ ఇమేజ్ ఉన్నప్పటికీ ఇన్వెస్టర్ల అంచనాలను అందుకోవడంలో డాక్టర్ రెడ్డీస్ షేరు విఫలమవుతోంది. డాక్టర్ రెడ్డీస్ రాబడుల్లో సింహభాగం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తాయి. అత్యంత కీలకమైన అమెరికా మార్కెట్లో ఎదురవుతున్న రెగ్యులేటరీ సవాళ్లే సంస్థ పనితీరును, షేరు ధరలను ప్రభావితం చేస్తున్నాయి.

పెదవి విరుస్తున్న బ్రోకరేజ్ సంస్థలు

బ్లూమ్‌బర్గ్ సమాచారం ప్రకారం డాక్టర్ రెడ్డీస్ షేరుపై 45 బ్రోకరేజ్ సంస్థలను సర్వే చేయగా 17 సంస్థలు అమ్మాల్సిందిగా సిఫారసు చేయగా కేవలం 9 సంస్థలు కొనుగోలు సిఫారసు చేశాయి. 19 సంస్థలు అట్టేపెట్టుకోవాల్సిందిగా సూచించాయి. కంపెనీ షేరు ధరపై ఒత్తిడి 2015 నవంబర్‌లో తొలిసారిగా మొదలైంది. డాక్టర్ రెడ్డీస్ ఉత్పత్తి కేంద్రాల నాణ్యతా ప్రమాణాలకు సంబంధించి అమెరికా ఎఫ్‌డిఎ నుంచి మొదట 2015 నవంబర్‌లో హెచ్చరికలు రావడంతో షేరు ధర భారీగా పతనమైంది. 2015 జనవరిలో 3,200 రూపాయల స్థాయిలో ఉన్న షేరు నవంబర్‌లో 4,300 రూపాయల గరిష్ఠ స్థాయిని తాకి అక్కడి నుంచి డిసెంబర్ నాటికి 3,100 స్థాయికి పడిపోయింది. 2015ను ఈ షేరు ధర నష్టంతోనే ముగించింది. 2016లోనూ పెద్దగా రాణించలేదు. 2016 జనవరిలో 3,100 రూపాయల వద్ద ఉన్న షేరు ఆటుపోట్ల మధ్య డిసెంబర్ నాటికి 3,058 వద్ద ముగిసింది. ఈ ఏడాది జనవరిలో దాదాపు ఇదే స్థాయి వద్ద ప్రారంభమైనప్పటికీ మంగళవారం నాడు 2,426 రూపాయల దగ్గర ముగిసింది. 2015 నవంబర్ నాటి 4,300 రూపాయల గరిష్ఠ స్థాయితో పోలిస్తే షేరు ధర 43 శాతం నష్టపోయింది. ఈ ఏడాది జనవరి ఒకటి నాటి క్లోజింగ్ ధర 3,087 రూపాయలతో పోలిస్తే షేరు ధర 21 శాతం పైగా నష్టపోయింది.

ఇతర కంపెనీల కంటే ముందున్నా..

ఐసిఐసిఐ సెక్యూరిటీస్ సమాచారం ప్రకారం, అమెరికా మార్కెట్లో ఆవిష్కరణ కోసం డాక్టర్ రెడ్డీస్ దాదాపు 99 ఔషధాలను మొహరించింది. వీటికి ఎఫ్‌డిఐ అనుమతులు రావాల్సి ఉంది. ఈ ఔషధాల్లో కొపాగ్జాన్, సుబొగ్జాన్, నువారింగ్ వంటి ఔషధాల జెనరిక్ వెర్షన్స్ ఉన్నాయి. ఎఫ్‌డిఎ అనుమతుల కోసం దరఖాస్తు చేసిన ఔషధాల్లో అత్యధిక కాంప్లెక్స్ ఔషధాలు కావడంతో వీటి పరిశీలన కూడా కఠినమైన నిబంధనలకు లోబడి ఉంటుంది. పైగా ఎప్పుడు ఆమోదం వస్తుందో ఊహించడం కూడా కష్టం. అమెరికా ఎఫ్‌డిఎ ఆమోదం కోసం డాక్టర్ రెడ్డీస్ దాఖలు చేసిన పాతిక కాంప్లెక్స్ ఔషధాల మార్కెట్ విలువ కనీసం 1,800 కోట్ల డాలర్లు ఉంటుందని యస్ బ్యాంక్ ఒక నివేదికలో వెల్లడించింది. ఇతర భారతీయ ఔషధ కంపెనీలు ఏవీ కూడా ఈ స్థాయి ప్రొడక్ట్ పైప్‌లైన్‌తో లేవు. ఇందులో కొన్నింటికి అమెరికా ఆమోదం లభించినా డాక్టర్ రెడ్డీస్ షేరు ధర రెట్టించిన వేగంతో దూసుకుపోతుంది. అయితే ఇది అనుకున్నంత తేలికైన వ్యవహారం కాదు. ఉత్పత్తి కేంద్రాల నాణ్యతా ప్రమాణాల విషయంలో అమెరికా ఎఫ్‌డిఎతో తలెత్తిన విభేదాలను పరిష్కరించుకోవడం, ఔషధ పేటెంట్స్‌కు సంబంధించిన కోర్టు కేసులను తేల్చుకోవడం... ఈ విషయంలో వేగంగా ముందుకు పోతేనే కొత్త ఔషధాల అనుమతులు, మార్కెట్ ఆవిష్కరణల విషయంలో సంస్థకు ప్రతిబంధకాలు తొలిగిపోతాయి.

ఎఫ్‌డిఎనే కీలకం..

దువ్వాడ, శ్రీకాకుళంలోని డాక్టర్ రెడ్డీస్ ఉత్పత్తి కేంద్రాలకు సంబంధించి ఎఫ్‌డిఎ మొదట 2015 నవంబర్‌లో హెచ్చరిక నోటీసులు జారీచేసింది. హైదరాబాద్‌లోని బాచుపల్లి యూనిట్‌కు సంబంధించి ఈ ఏడాది ఫారమ్ 483 జారీ చేశారు. ఎఫ్‌డిఎ బృందం ఉత్పత్తి కేంద్రాన్ని తనిఖీ చేసిన తర్వాత వారు గుర్తించిన అభ్యంతరకర అంశాలను పేర్కొంటూ ఫారమ్ 483ని జారీ చేస్తారు. డాక్టర్ రెడ్డీస్ వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టినప్పటికీ సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదు. ఈ ఏడాది మొదట్లో మళ్లీ జరిపిన తనిఖీల్లోనూ నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన సమస్యలు ఇంకా ఉన్నట్టు ఎఫ్‌డిఎ బృందం పేర్కొంది. ఎఫ్‌డిఎతో తలెత్తిన సమస్యల ప్రభావం ఈ ఏడాది తొలి త్రైమాసికం ఫలితాల్లో స్పష్టంగా కనిపించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ నికరలాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 57 శాతం పతనమైంది. ఎఫ్‌డిఎ అభ్యంతరాలు, హెచ్చరికల ప్రభావం వల్ల నీరసపడిన కంపెనీ మళ్లీ వృద్ధిపథంలో దూసుకుపోవాలంటే కూడా ఎఫ్‌డిఎ పాత్రనే కీలకమని విశ్లేషకుల అభిప్రాయం. డాక్టర్ రెడ్డీస్ అమెరికా మార్కెట్లో ఇప్పటికే విక్రయిస్తున్న ఔషధాలకు సంబంధించి పోటీ పెరిగింది. దీనివల్ల రాబడులు తగ్గాయి. ఇప్పుడిక కొత్త ఔషధాలకు అనుమతులు తెచ్చుకోవడంపైనే వ్యాపార విస్తరణ ఆధారపడి ఉందని ఎనలిస్టులు చెబుతున్నారు.

'రెరా'తో బిల్డర్లలో గుబులు



డ్రాఫ్ట్ రెడీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. రెరా, జిఎస్‌టిలతో నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావమంటున్న బిల్డర్లు

విజయవాడ (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ క్రమబద్దీకరణ చట్టం (రెరా) బిల్డర్లను వణికిస్తోంది. ఇప్పటికే అనేక సమస్యలతో అతలాకుతలమవుతున్న భవన నిర్మాణ రంగం 'రెరా' దెబ్బతో పూర్తిగా కుదేలవుతుందని బిల్డర్లు వ్యాఖ్యానిస్తున్నారు. రెరా చట్టం పూర్తిగా వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్టు ఉంది తప్ప కోట్ల రూపాయలు తెచ్చి వ్యాపారం చేసే బిల్డర్లకు ఎక్కడా రక్షణ లేదని క్రెడాయి ఆందోళన వ్యక్తం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రెరా (ఆర్ఇఆర్ఎ)ను అమలులోకి తెచ్చింది. మూల చట్టంలోని నిబంధనల జోలికి వెళ్లకుండా స్థానిక అవసరాలు, పరిస్థితులను బట్టి మార్పులు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించింది. రెరా చట్టం బిల్లు 2017 మే నెలలో పార్లమెంటులో ఆమోదం పొందింది. మూడు నెలల్లోగా దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చట్టాలను అమల్లోకి తేవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెరా చట్టం డ్రాఫ్ట్‌ను సిద్ధం చేసి తుది మెరుగులు దిద్దే పనిలో వుంది.

ఇవే రెరా నిబంధనలు....

- నగరాలలో 500 చదరపు గజాలలో 8 ప్లాట్లు లోపు నిర్మిస్తే రెరా చట్టంలోకి రాదు. 8 ప్లాట్లు దాటితే మాత్రం ఈ చట్ట ప్రకారం నిర్మాణం చెయ్యాలి. ప్రాజెక్టు సమగ్ర వివరాలను, కల్పించే సదుపాయాలు, సౌకర్యాలతో సహా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.
- ప్లాట్ అమ్మకం ధర వివరాలను ప్రకటించడంతో పాటు, నిర్మాణం పూర్తయిన నాటి నుంచి అయిదేళ్ల పాటు స్ట్రక్చర్ నిర్మాణం, అందులోకి వాడిన మెటీరియల్ నాణ్యతకు బిల్డర్ బాధ్యత వహించాలి. అయిదేళ్ల పాటు నిర్వహణ బాధ్యత బిల్డర్‌దే. జనరేటర్, లిఫ్ట్ వంటి వాటికి కూడా ఐదేళ్ల గ్యారెంటీ ఇవ్వాలి.
- ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న అపార్ట్‌మెంట్ 50 శాతం సేల్ డీడ్స్ పూర్తయితే 'రెరా' లో రిజిస్టర్ చేయించాలి
- లేఔట్స్ వేసిన వారు ప్లాన్‌లో ఉన్న విధంగా మొత్తం రోడ్లన్నీ వేసి పంచాయతీకి అప్పగించాలి.
- రెరా చట్టం ప్రకారం బాధితులేకాక ఎవరైనా బిల్డర్లపై కోర్టులో కేసు దాఖలు చేయవచ్చు.

పెరిగిన పన్నుల భారం

- రెరా అమల్లోకి రాక ముందు ఫ్లాట్ల అమ్మకాలపై 1.25 శాతం వ్యాట్, 4.5 శాతం సర్వీసు పన్ను ఉండేవి. జిఎస్‌టి అమలులోకి వచ్చిన దగ్గర నుంచి 18 శాతం పన్ను పరిధిలోకి వచ్చింది. అంటే దాదాపు 12 శాతం అధికం.
- రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల చార్జీలు పెరిగాయి. చదరపు అడుగుకు సుమారు 90 నుంచి 100 రూపాయలు పెంచడంతో రిజిస్ట్రేషన్ భారం కూడా పెరుగుతుంది. జిఎస్‌టి ప్రకారం బిల్డర్లు నిర్మాణ సమయంలో కొనుగోలు చేసే మెటీరియల్‌పై కట్టే పన్నును వెనక్కి తీసుకోవచ్చు. అయితే దీనిని ప్లాట్ల కొనుగోలు దారులకు బదిలీ చేయాల్సి ఉంటుంది.


దెబ్బ మీద దెబ్బ....

ఇప్పటికే పలు కారణాల వల్ల భవన నిర్మాణ రంగం ఒడిదుడుకులలో ఉందని రియల్ ఎస్టేట్ డవలపర్స్ సమాఖ్య (క్రెడాయ్) ఆవేదన వ్యక్తం చేస్తోంది. నాలా, ఖాళీ స్థలాలు పన్ను (విఎల్‌టి), నిలకడలేని సిమెంటు, స్టీల్ ధరలు, ఇసుక కొరత వంటి సమస్యలతో అపార్ట్‌మెంట్ల నిర్మాణం తగ్గింది. తమ సమస్యల మీద క్రెడాయ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి జూన్ నెలలో ఒక వినతి పత్రం ఇచ్చింది. ప్రభుత్వ పనులకు బస్తా సిమెంటు 240 రూపాయలకు ఇస్తున్న కంపెనీలు తమకు కూడా అదే ధరలో ఇవ్వాలని వారు కోరుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇసుక విధానంలో ఉన్న లొసుగును సరిదిద్దాలని బిల్డర్లు కోరుతున్నారు. వ్యవసాయ భూమిని నివాస ప్రాంతంగా మారిస్తే కట్టవలసిన నాలా పన్నును కూడా సవరించాలని క్రెడాయ్ సిఎం చంద్రబాబును కోరింది.

విఎల్‌టి పేరిట లూటీ....

ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాల యజమానుల నుంచి ఏటా 5 శాతం అయినా ఖాళీ స్థలాలపై పన్ను కట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే దీని పట్ల తీవ్ర వ్యతిరేకత ఎదరవుతోంది. స్థోమత లేక స్థలం ఖాళీగా ఉంచితే ఏటా వేలాది రూపాయల పన్ను చెల్లించాల్సి వస్తోంది.

నిర్మాణ రంగం అతలాకుతలం: శివారెడ్డి, క్రెడాయ్



రెరా వల్ల నిర్మాణ రంగం కుంటుపడే అవకాశాలు ఉన్నాయి. ఐదు వందల చదరపు మీటర్ల పైన నిర్మాణం చేసే వారెవరైనా సరే.. రెరా చట్టం పరిధిలోకి వస్తారు. రెరాలో డెవలపర్లకు కొన్ని సమస్యలు ఉన్నాయి. పెద్ద నోట్ల రద్దు తర్వాత ఇబ్బంది పడిన వాటిలో నిర్మాణ రంగం కూడా ఒకటి. గతంలో వ్యాట్ , సర్వీస్ ట్యాక్స్ కలుపుకుని 5.75 శాతం చెల్లించే వాళ్లం. ఇప్పుడు .జిఎస్‌టి పరిధిలోకి రావటం వల్ల 18 శాతం చెల్లించాల్సి వస్తోంది.

భారాలను మోస్తున్నాం: సుధాకర్, క్రెడాయ్ చాప్టర్



నిర్మాణ రంగం ఇప్పటికే ఇబ్బందులలో ఉంది. రూ. లక్షలు చెల్లించి ప్లాన్ తీసుకుంటున్నాం. తీరా చూస్తే.. భవన నిర్మాణ కాలానికి కూడా విఎల్‌టి పేరున రూ. లక్షలు చెల్లిస్తున్నాం. నిర్మాణకాలం రెండు సంవత్సరాలు అయితే రెండేళ్ల పాటు విఎల్‌టి చెల్లించాలి. నిర్మాణ ఖర్చుకు సంబంధించి మైనింగ్ సెస్సు 1 శాతాన్ని ముందే కడుతున్నాం. వాల్యూ అడిషన్స్ జరుగుతున్నాయని మైనింగ్ శాఖ నోటీసులు ఇస్తోంది. సర్వేలు కూడా చేయిస్తోంది. బుక్స్ వెరిఫికేషన్స్ కూడా చేస్తోంది. మేము ఎండ్ యూజర్లు మాత్రమే.

10100 ఎగువన నిలకడ ముగింపు

టెక్ వ్యూ

నిఫ్టీ ప్రారంభంలోనే అప్‌ట్రెండ్ కనబరుస్తూ 10100 పాయింట్లను అధిగమించింది. అనంతరం ఇంట్రాడేలో సుదీర్ఘ మైనర్ కరెక్షన్‌ను కనబరుస్తూ కన్సాలిడేషన్ ట్రెండ్‌లో సాగింది. ద్వితీయార్థంలో రికవరీ సాధించి చివరకు 10100 ఎగువన క్లోజయి సానుకూల ట్రెండ్‌ను సూచించింది. స్వల్పకాలిక ట్రెండ్ మాత్రం ఓవర్‌బాట్ స్థితిలోనే కొనసాగుతుండటంతో గరిష్ఠ స్థాయిల వద్ద స్వల్పకాలిక ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి.

బుధవారం స్థాయిలివే...

నిరోధం: 10200 మద్దతు: 10070

- మరింత అప్‌ట్రెండ్ కోసం మానసిక అవధి స్థాయిలైన 10200 కన్నా పైన నిలదొక్కుకోవాలి.
- 10100 స్థాయిలో నిలదొక్కుకోలేకపోతే కరెక్షన్‌ను సూచిస్తుంది.
- మద్దతు స్థాయిలైన 10070 దిగువకు చేరితే ఇంట్రాడే కరెక్షన్‌ను చవిచూస్తుంది. తదుపరి మద్దతు స్థాయి 10000
- బ్యాంక్ నిఫ్టీ కీలక స్థాయి 25000 కన్నా పైనే ముగిసింది. మరింత అప్‌ట్రెండ్‌కు అవకాశం ఉంది.

■ వి.సుందర్ రాజా

ఆర్‌బిఐ పాలసీ కీలకం!

ఆస్ట్రో వ్యూ

తిథి: శ్రావణ శుక్ల దశమి (మధ్యాహ్నం 2.15 వరకు), **నక్షత్రం:** అనూరాధ భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్ర జాతకులు, ధనుస్సు, మేష రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

ట్రెండ్ మార్పు వేళలు: ఉదయం 10.00, మధ్యాహ్నం 2.15, 3.13

ధోరణి: గ్రహగతులను బట్టి నిస్తేజంగా 10.25 నుంచి 12.30 వరకు మెరుగ్గా ట్రేడవుతుంది. తర్వాత 12.30నుంచి నిలకడ/స్తబ్దుగా మారి 3.10 తర్వాత రికవరీ కనబరుస్తుంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 10.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. ఒంటి గంట సమయానికి ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు: 10155, 10190

మద్దతు స్థాయిలు: 10075, 10040

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

ఆసియాలో రెండో అతి పెద్ద సంపన్నుడు ముకేశ్

- టాప్-200 జాబితాలో 14 మంది భారతీయులు



న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్ ర్యాలీతో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సంపద విలువ రోజు రోజుకు పెరిగిపోతోంది. ప్రస్తుతం అంబానీ సంపద విలువ 3,520 కోట్ల డాలర్లు. ప్రస్తుత మారకం రేటు ప్రకారం ఇది దాదాపు రూ.2.25 లక్షల కోట్లకు సమానం. దీంతో బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ జాబితాలో గత ఏడాది 29వ స్థానంలో ఉన్న అంబానీ ఈ సంవత్సరం ఏకంగా 19వ స్థానానికి ఎదిగారు. ఆసియాలో చైనా ఇ-కామర్స్ ఆలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా (4,350 కోట్ల డాలర్లు) తర్వాత ముకేశ్ రెండో అత్యంత సంపన్నుడిగా నిలిచారు. గత సంవత్సరం వరకు హాంకాంగ్‌కు చెందిన లీ కాంగ్ ఈ స్థానంలో ఉన్నారు. ఈ ఏడాది అంబానీ ఆ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. స్టాక్ మార్కెట్ జోరుతో గత ఏడు నెలల్లోనే అంబానీ ఆస్తుల విలువ 1,250 కోట్ల డాలర్లు (సుమారు రూ.77,000 కోట్లు) పెరిగిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ పేర్కొంది. ఈ తాజా ఇండెక్స్‌లోని టాప్-200 సంపన్నుల జాబితాలో అంబానీతో పాటు భారత్‌కు చెందిన మొత్తం 14 మందికి చోటు దక్కింది. వీరిలో స్టీల్ జార్ లక్ష్మీ మిట్టల్ (1680 కోట్ల డాలర్లు), అజిమ్ ప్రేమ్‌జీ (1,580 కోట్ల డాలర్లు), పల్లోంజీ మిస్త్రీ (1,560 కోట్ల డాలర్లు), శివ్ నాడార్ (1,350 కోట్ల డాలర్లు) టాప్-100 జాబితాలో ఉండగా, దిలీప్ సంఘ్వి, ఉదయ్ కోటక్, కుమార మంగళం బిర్లా, సైరస్ పూనావాలా, గౌతమ్ అదానీలకు టాప్-200 జాబితాలో చోటు దొరికింది.






బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల జాబితాలో భారతీయులు

పేరు	స్థానం	సంపద విలువ (కోట్ల డాలర్లు)
ముకేశ్ అంబానీ	19	3,520
లక్ష్మీ నివాస్ మిట్టల్	56	1,680
అజిమ్ ప్రేమ్‌జీ	68	1,580
పల్లోంజీ మిస్త్రీ	71	1,560
శివ్ నాడార్	89	1,350
దిలీప్ సంఘ్వి	119	1,170
ఉదయ్ కోటక్	134	1,030
కుమార మంగళం బిర్లా	157	916
సైరస్ పూనావాలా	163	896
గౌతమ్ అదానీ	166	862

అదరగొట్టిన ఆటో షేర్లు

సెన్సెక్స్ 60, నిఫ్టీ 37 పాయింట్లు అప్.. కొనసాగుతున్న ర్యాలీతో కొత్త శిఖరాలకు

మార్కెట్ పటిష్ఠంగా ముగిసింది. కీలక సూచీ సెన్సెక్స్ 60 పాయింట్ల లాభంతో 32575 పాయింట్ల వద్ద, నిఫ్టీ 37 పాయింట్ల లాభంతో 10114 వద్ద ముగిసాయి. స్థూలంగా చూస్తే మాత్రం మార్కెట్ మొగ్గు నెగెటివ్‌గానే ఉంది. మొత్తం 1,627 షేర్లు నష్టాలతో ముగియగా 1,046 షేర్లు మాత్రమే లాభాలతో ముగిసాయి. మంగళవారం నాడు మార్కెట్‌ను నడిపించిన కీలక విభాగం ఆటో అని చెప్పవచ్చు. బజాజ్, మారుతి సుజుకీ, ఐషర్ మోటార్స్, హీరో మోటోకార్ప్... భారీగా లాభపడ్డాయి. అంతర్జాతీయ సంకేతాలు కూడా కలిసివచ్చాయి. జూలైలో అమ్మకాల్లో వృద్ధి ఆటోమొబైల్ షేర్లకు ఉద్దీపన ఇచ్చింది.



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్రవ్యపరపతి విధాన సమీక్ష నేపథ్యంలో మార్కెట్లో కొంత అప్రమత్తత కనిపించినప్పటికీ ఎంపిక చేసిన షేర్లలో రిటైల్ ఇన్వెస్టర్లు, సంస్థాగత మదుపరులు ఉత్సాహంగా కొనుగోళ్లు జరిపారు. మంగళవారం నాడు ప్రారంభమైన ఆర్‌బిఐ సమావేశాలు బుధవారం నాడు ముగుస్తాయి. బుధవారం నాడే వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. వడ్డీ రేట్లతో పాటు ఉత్పత్తుల రంగంపై జిఎస్‌టి ప్రభావానికి సంబంధించిన ప్రైవేట్ సర్వే నివేదిక కూడా మార్కెట్ దూకుడుకు కళ్లెం వేసింది. జూలైలో కొత్త ఆర్డర్లు లేకపోవడంతో ఉత్పత్తి కూడా మందగించినట్టుగా నిక్కీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) కదలికలు వెల్లడించాయి. జూన్‌లో 50.9 ఉన్న ఈ సూచీ జూలైలో 47.9కి పడిపోయింది. ఆటో షేర్లతో పాటు కీలకసూచీలను కొత్త గరిష్ఠ స్థాయికి తీసుకువెళ్లిన షేర్లలో విప్రో, హిందుస్థాన్ లీవర్, అదానీ పోర్ట్స్, డాక్టర్ రెడ్డీస్, కోల్ ఇండియా ఉన్నాయి. బ్యాంకింగ్ షేర్లు నష్టాలతో ముగిసాయి. క్యూ 1 ఫలితాలు ఇచ్చిన కిక్కుతో టెక్ మహీంద్రా షేరు ధర 7.5 శాతం వరకు దూసుకుపోయింది. ఆఖరులో 5 శాతం లాభపడి 402 రూపాయల వద్ద ముగిసింది. సోమవారం నాడు ఎఫ్‌ఐఐలు దాదాపు 1,196 కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయ ఇన్వెస్టర్లు 1,768 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

సెక్యూరిటీ అండ్ ఇంటెలిజెన్స్ సర్వీసెస్ ఇండియా (ఎస్ఐఎస్) పబ్లిక్ ఇష్యూ మంగళవారం రెండో రోజు నాటికి 1.3 రెట్లు ఓవర్ సబ్‌స్క్రయిబ్ అయింది. ఈ ఇష్యూ ద్వారా ఎస్ఐఎస్ మొత్తం 780 కోట్ల రూపాయలను సమీకరిస్తోంది. ఆఫర్ ధరను 805-815 రూపాయలుగా నిర్ణయించారు. ఇష్యూ బుధవారం ముగుస్తుంది.

- తొలి త్రైమాసికం ఫలితాల కారణంగా మారికో షేరు ధర 2.5 శాతం పడిపోయింది. సంస్థ నికర లాభం దాదాపు 12 శాతం పడిపోవడంతో షేర్లు తీవ్రమైన ఒత్తిడిని చవిచూశాయి.

Q1 ఫలితాలు

- పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ ఏప్రిల్ -జూన్ త్రైమాసికంలో 247 కోట్ల రూపాయల నికర లాభం ప్రకటించింది. గతేడాది ఇదే కాలం (172 కోట్ల రూపాయలు)తో పోలిస్తే వృద్ధి 43 శాతం ఉంది. ఈ త్రైమాసికంలో రాబడి 29 శాతం వృద్ధితో 1,829 కోట్ల రూపాయలను 2,337 కోట్ల రూపాయలకు దూసుకుపోయింది.
- ఓరియెంట్ పేపర్ మళ్లీ లాభాల్లోకి వచ్చింది. గతేడాది 4.3 కోట్ల రూపాయల నష్టాన్ని ప్రకటించిన ఈ సంస్థ క్యూ 1లో 8 కోట్ల రూపాయల లాభాన్ని కళ్లజూసింది. రాబడి 60 శాతం వృద్ధితో 155.2 కోట్ల రూపాయలకు చేరింది.
- పిసి జువెలర్స్ క్యూ1 ఫలితాలు అదిరాయి. నికరలాభం గతేడాదితో పోలిస్తే 27 శాతం వృద్ధితో 135.8 కోట్ల రూపాయలకు చేరింది. ఈ త్రైమాసికంలో రాబడి 28 శాతం వృద్ధితో 2140 కోట్ల రూపాయలకు చేరింది. గతేడాది రాబడి 1674 కోట్ల రూపాయలుండగా లాభం 106 కోట్ల రూపాయలుంది.
- జెఎస్‌డబ్ల్యు నికర లాభం తొలి త్రైమాసికంలో భారీగా తగ్గింది. గతేడాది 1,120 కోట్ల రూపాయల నికరలాభం ప్రకటించిన సంస్థ ఈ త్రైమాసికంలో అంతకంటే 44 శాతం తక్కువగా 626 కోట్ల రూపాయల నికరలాభం సాధించింది. అయితే రాబడి మాత్రం 12,886 కోట్ల రూపాయల నుంచి 15,977 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ త్రైమాసికంలో స్థూల వ్యయంలో వృద్ధి దాదాపు 33 శాతం వరకు ఉండటం లాభాలను ప్రభావితం చేసింది.
- డిసిఎం శ్రీరామ్ జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 233 కోట్ల రూపాయల నికర లాభం ప్రకటించింది. గతేడాది నికర లాభం 167 కోట్ల రూపాయలతో పోలిస్తే వృద్ధి 40 శాతం ఉంది. ఈ త్రైమాసికంలో సంస్థ రాబడి కూడా 35 శాతం వృద్ధితో 1,524 కోట్ల రూపాయల నుంచి 2,065 కోట్ల రూపాయలకు చేరింది.

ఎన్ఎస్ఇ-500 NSE

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 560.95(565.85)7929
AARTIIND 954.7(972.05)26410
ABAN 185.2(184.5)492351
ABB 1426.8(1421)22933
ABFRL 172.4(172.5)655685
ABGSHIP 13.2(13.3)18142
ACC 1737.75(1733.2)217585
ADANIENT 140.2(137.9)2635910
ADANIPORTS 404(395.9)3391013
ADANIPOWER 33.35(33.5)3488648
ADANITRANS 125.8(125.05)325274
AEGISCHEM 188.9(189.65)92067
AHLUCONT 280.35(279.35)24682
AIAENG 1472.7(1450.3)12336
AJANTPHARM 1388.85(1397.15)140187
AKZOINDIA 1786.85(1786.05)10192
ALBK 74.15(74.85)1968767
ALLCARGO 171.6(171.6)126957
ALOKTEXT 3.4(3.65)11554381
AMARAJABAT 847.45(834.4)171042
AMBUJACEM 260.8(263.15)2370928
AMTEKAUTO 27.9(28.45)780191
ANANTRAJ 62.75(63.45)681386
ANDHRABANK 56.6(57.15)1454828
APARINDS 783.9(784.75)6853
APLLTD 524.6(530.4)38458
APOLLOHOSP 1267.8(1259)119289
APOLLOTYRE 266.95(266.5)2285358
ARVIND 365.55(365.9)752634
ASHIANA 180.25(183.5)37404
ASHOKA 179.95(185.55)86648
ASHOKLEY 111.05(109.5)17902937
ASIANPAINT 1148.2(1161.7)1176561
ASTRAL 622.35(624.7)13572
ASTRAZEN 915.3(922.25)4423
ATUL 2185.6(2198.85)28595
AUROPHARMA 734.45(718.6)2540358
AVANTIFEED 1702.25(1635.75)243921
AXISBANK 516.55(519.8)4562630
BAJAJ-AUTO 2823.4(2808.55)190726
BAJAJCORP 411.75(401.9)50154
BAJAJELEC 323.05(327.7)78526
BAJAJFINSV 5067.25(4991.85)146487
BAJAJHIND 15.75(15.9)3078263
BAJAJHLDNG 2423.2(2420.9)9363
BALKRISIND 1604.1(1625.7)91977
BALLARPUR 16.6(16.6)1154024
BALMLAWRIE 249.3(250.35)125233
BALRAMCHIN 162.45(165.4)3163387
BANKBARODA 163.5(166.05)7847054
BANKINDIA 162.3(166)4327687
BASF 1430.55(1480.5)32848
BATAINDIA 586.1(588.15)777533
BBTC 878.95(876.2)68918
BEML 1717(1726.15)596675
BERGEPAINT 248.75(247.8)395205
BFUTILITIE 381.45(380.55)230252
BGRENERGY 147.7(150.25)60226
BHARATFIN 851.8(844.8)1300144
BHARATFORG 1150.1(1148.7)309426
BHARTIARTL 417.05(418.95)2206614
BHEL 144.6(145.1)2776932
BHUSANSTL 71.3(73.15)742691
BIOCON 376.7(384.7)3282809
BIRLACORPN 949.25(950.1)48508
BLISSGVS 165.75(163.95)205578
BLUEDART 4247.45(4263.2)5986
BLUESTARCO 687.5(700.65)55747
BOMDYEING 83.15(83.6)705792
BOSCHLTD 24666.5(24178.1)18007
BPCL 485.6(471.15)3492479
BRFL 150.1(151.65)95465
BRIGADE 275.95(279.8)50701
BRITANNIA 3907.5(3921.6)114470
CADILAHC 540.65(543.65)913963
CANBK 362.7(368.1)2017458
CANFINHOME 3086.85(3088.9)61977
CAPF 774.9(772.65)151734
CARERATING 1633.95(1618.55)35837
CASTEXTECH 6.85(7)449852
CASTROLIND 399.95(400.65)360391
CCL 283.5(283.55)25528
CEATLTD 1876.95(1877.15)408148
CENTRALBK 90.2(90.55)1716036
CENTURYPLY 280.45(295.2)915377
CENTURYTEX 1176.85(1188.2)302838
CERA 2911(2942.65)2753
CESC 946.05(942.75)653585
CHAMBLFERT 135.2(135.45)461860
CHENNPETRO 414.3(387)4317748
CHOLAFIN 1175.3(1198.2)318081
CIPLA 562.45(560.1)712732
CLNINDIA 674.8(676.35)29350
COALINDIA 251.45(249.1)5248187
COLPAL 1069.75(1079.55)119519
CONCOR 1175.7(1143.85)896563
COROMANDEL 446.6(449.55)263165
CORPBANK 50.15(50.65)337570
COX&KINGS 289.3(284.85)309361
CRISIL 1845.25(1857.8)25408
CUB 174.95(176.35)845643
CUMMINSIND 970.6(987.75)242615
CYIENT 525.6(524.85)20751
DABUR 301.7(310)1760770
DALMIABHA 2590.45(2659.35)120899
DBCORP 379.95(374.45)55416
DBREALTY 42.65(44.35)1521258
DCBBANK 199.9(195.5)1791042
DCMSHRIRAM 386.85(369.05)2169898
DEEPAKFERT 364.3(359.35)371510
DELTACORP 168.55(170.75)2080455
DEN 84.2(84.45)65416
DENABANK 34.95(34)1732956
DHANUKA 758.1(749.35)22452
DHFL 465.95(456.75)1503150
DISHTV 81(83.3)2869644
DIVISLAB 667.75(672.9)971964
DLF 193.55(193.35)6750072
DREDGECORP 621.2(626.7)99316
DRREDDY 2431.55(2383.2)1034078
DYNAMATECH 2367.9(2396.95)542
ECLERX 1280.45(1298.05)6735
EDELWEISS 204.3(204.95)802914
EICHERMOT 31504.8(30081.2)128219
EIDPARRY 338.65(336.85)247795
EIHOTEL 131.85(138.75)163328
ELECTCAST 33.2(32.9)153979
ELGIEQUIP 233.05(236.4)39600
EMAMILTD 1072(1108.1)186421
ENGINERSIN 161(158.85)1527118
EROSMEDIA 219.85(221.9)1027079
ESCORTS 701.05(669.35)4670857
ESSDEE 38.55(39.1)96895
ESSELPACK 239.9(246.2)71943
EVEREADY 303.2(307.8)34773
EXIDEIND 223.8(217.5)3035465
FCONSUMER 42.25(42.2)5687444
FDC 180(180.95)37411
FEDERALBNK 115.1(115.25)6973313
FINCABLES 477.55(466.8)70969
FINPIPE 607.75(607.15)22322
FLFL 313.8(313.1)35192
FORTIS 155.45(155.55)6563699
FSL 35.6(36.45)2919936
GAIL 373.85(376.75)2225107
GATI 119.15(121.2)404999
GDL 272.25(274.1)641284
GEPIL 705(715.55)81565
GESHIP 394.85(397.6)32407
GET&D 379.7(394.6)156246
GILLETTE 5258.85(5243.4)2317
GLAXO 2385.65(2400.95)6298
GLENMARK 699.85(697.05)1093719
GLOBOFFS 37.15(37.6)15959
GMDCLTD 143.3(142.3)593423
GMRINFRA 18.7(18.8)20289231
GODFRYPHLP 1123.95(1130.6)91999
GODREJCP 964.4(1037.25)2971850
GODREJIND 654.65(663)322811
GODREJPROP 515.05(522.15)108654
GPPL 146.75(147.1)155927
GRANULES 137.8(136.2)1151210
GREAVESCOT 160.8(160.8)144375
GREENPLY 274.9(267.55)28124
GRINDWELL 420.7(423.6)18944
GRUH 504.3(491.05)436470
GSFC 135.45(137.7)1075210
GSKCONS 5467.5(5469.65)9537
GSPL 190(194.75)875281
GUJFLUORO 765.75(777.55)172227
GUJGASLTD 759(758.75)4230
GULFOILLUB 811.35(818)5877
GVKPIL 12.95(12.85)16198648
HATHWAY 32.55(32.35)133535
HAVELLS 467.6(472.8)1170715
HCC 40.75(41)2589318
HCL-INSYS 47.9(48.6)945023
HCLTECH 884.2(892.9)1332277
HDFC 1779.1(1789.25)3259641
HDFCBANK 1797.2(1784.4)2129215
HDIL 85.45(86.75)7746527
HEIDELBERG 128.1(128.65)251610
HEROMOTOCO 3727.85(3655.75)685598
HEXAWARE 256.45(261.95)3276195
HFCL 17.7(18.15)4734012
HIMATSEIDE 349.2(354.65)40350
HINDALCO 225.75(219.65)10837725
HINDCOPPER 70.55(69.65)1156741
HINDPETRO 386.75(383.2)4466496
HINDUNILVR 1173.95(1155.75)1359063
HINDZINC 282.25(282.9)1316008
HMT 36.25(37.5)1534
HMVL 276.4(276.4)27687
HONAUT 12449.05(12518.2)218
HOTELEELA 23.95(22.85)1419326
HSIL 369.15(378.45)50792
HTMEDIA 90.45(92.15)299235
IBREALEST 233(227.2)11218974
IBULHSGFIN 1225.2(1175.25)2694072
ICICIBANK 302.6(302.6)10722862
ICRA 3923.55(3939.45)749
IDBI 59.65(59.45)3147048
IDEA 92.55(92.45)10279578
IDFC 58.7(58.75)4789084
IFBIND 702.55(709.1)8226
IFCI 26.85(27.05)3096316
IGARASHI 993(1012.15)78585
IGL 1189.95(1179.1)331050
IIFL 597.2(598.2)63239
IL&FSTRANS 90.25(92)412185
INDHOTEL 127.1(124.65)261149
INDIACEM 203.5(203.95)4505967
INDIANB 306.55(313.35)1237908
INDOCO 200.05(200.05)7572
INDUSINDBK 1665.7(1645.75)1150244
INEOSSTYRO 1071.15(1082.3)6028
INFRATEL 403.7(401.4)1633983
INFY 1005.55(1011.2)3844699
INGERRAND 873.5(861.95)28703
INOXLEISUR 257.3(256.65)125837
INOXWIND 135(137.55)787721
INTELLECT 111.1(110.15)265680
IOB 25.15(24.95)717003
IOC 370.35(367.65)4757745
IPAPPM 317.6(321.15)22959
IPCALAB 481.4(478.6)37526
IRB 227.9(225.3)2505875
ITC 287.85(285.25)13542016
J&KBANK 83.45(83.25)282033
JAGRAN 181.95(176.05)202487
JAICORPLTD 84.7(85.85)507917
JBCHEPHARM 305.6(309.9)19712
JBFIND 213.45(209.3)546285
JCHAC 2035.4(2033.55)3561
JETAIRWAYS 595.5(596.7)1257476
JINDALPOLY 390.65(378)103295
JINDALSTEL 155.05(153.4)6201163
JISLJALEQS 105.35(106.05)2478310
JKCEMENT 1018.3(1018)7120
JKIL 295(290.25)44662
JKLAKSHMI 454.95(457.65)22092
JKTYRE 163.5(161.9)1399706
JMFINANCIL 119.9(120.15)409253
JPASSOCIAT 28.45(29.4)93706856
JPINFRATEC 21.55(21.85)4149533
JPPOWER 7.65(7.4)15748390
JSWENERGY 70(70.45)7464286
JSWHL 1736.5(1733.2)7108
JUBILANT 716.5(714.95)143023
JUBLFOOD 1293.95(1317.75)563946
JUSTDIAL 371(378.55)1095311
JYOTHYLAB 372.65(370.6)435634
KALPATPOWR 349.95(348.55)17742
KANSAINER 456.45(457.5)146005
KEC 306.7(304.6)642131
KESORAMIND 140.15(141.1)131727
KIRLOSENG 403.2(403.7)9374
KITEX 265.85(262.05)134585
KOLTEPATIL 164.6(168.05)84300
KOTAKBANK 1015.3(1021.65)2063948
KPIT 129.2(127.95)1201499
KRBL 470.4(459.3)171119
KSCL 681.75(692.35)466271
KSK 8.3(8.55)611701
KTKBANK 152.9(153.9)1079399
KWALITY 144(145.75)1540698
L&TFH 173.45(175)3314173
LAKSHVILAS 180.65(178.45)695474
LAOPALA 508.8(515)4589
LAXMIMACH 5900.7(5913.5)6010
LICHSGFIN 690.95(690.45)3597159
LITL 1.3(1.25)43734023
LT 1190.05(1193.95)2721660
LUPIN 1017.9(1032)2668911
M&M 1429.25(1403.3)1941740
M&MFIN 400.65(401)1631761
MAGMA 166.15(168.95)55478
MAHINDCIE 248.8(250.35)120399
MAHLIFE 424.55(422.3)27395
MANAPPURAM 105.8(106.75)1996226
MANPASAND 803.05(799.4)38333
MARICO 326.35(334.7)5253719
MARKSANS 42.8(42.45)1570216
MARUTI 7856.1(7750.05)1096934
MAYURUNIQ 360.45(361.35)18219
MCDOWELL-N 2643.55(2535.7)633610
MCLEODRUSS 179.25(176)438529
MERCK 1248.55(1233.95)10933
MHRIL 399.7(407.95)35854
MINDACORP 106.4(105.35)73394
MINDTREE 472.6(477.45)371419
MMTC 60.55(61.25)363410
MOIL 340.75(353.95)367903
MONSANTO 2724.95(2733.35)2124
MOTHERSUMI 329.5(325)2633261
MOTILALOFS 1058.35(1067.65)107476
MPHASIS 592.75(604.6)74127
MRF 69393.1(69198.75)7528
MRPL 128.85(124.25)4240173
MTNL 20.6(20.75)587620
MUTHOOTFIN 470.55(474.15)289288
NATCOPHARM 968.2(972.85)124472
NATIONALUM 69.8(69.85)1815218
NAUKRI 984.8(993.9)18065
NAVKARCORP 202(202.95)25724
NCC 88.9(88.9)2417176
NETWORK18 55.25(55.6)398585
NHPC 30.3(30.35)5308602
NIITTECH 505.65(515.5)405903
NITINFIRE 6.15(6.3)914430
NLCINDIA 100.5(101)137314
NMDC 125.95(126.75)2703800
NTPC 165.2(164.2)5942810
OBEROIRLTY 386.9(386.35)183765
OFSS 3615.1(3622.65)8334
OIL 286.15(287.5)464923
OMAXE 202.7(204.6)704858
ONGC 167.4(169.4)6705176
ORIENTBANK 145.5(148.05)2142488
ORIENTCEM 153.65(156.05)143712
ORISSAMINE 1980.35(1984.1)4109
PAGEIND 17132.8(16378.45)15879
PARSVNATH 22.8(23.35)500724
PCJEWELLER 251.75(255.1)3717338
PEL 2957.9(2952.5)526040
PERSISTENT 644(646.6)259947
PETRONET 211.65(203.95)7353278
PFC 122.25(124.4)7924110
PFIZER 1795.9(1782.6)6366
PFS 40.15(40.05)426296
PGHH 8119.5(8041.95)2508
PHOENIXLTD 485.85(487.4)101737
PIDILITIND 795.95(795.85)454420
PIIND 763.2(765.75)65947
PNB 157.5(162.3)11446128
POLARIS 228.05(230.55)96402
POWERGRID 224.4(223.3)8585870
PRAJIND 76.95(76.95)163130
PRESTIGE 271.1(268.7)301485
PRISMCEM 121.6(119.8)126015
PTC 119.25(120.5)2769617
PUNJLLOYD 20.8(21.25)1605601
PURVA 75.3(75.7)140567
PVR 1375.1(1340.55)301429
RADICO 141.65(141.5)739257
RAIN 128.6(129.85)544537
RAJESHEXPO 721.45(711.2)326074
RALLIS 238.95(240.85)80057
RAMCOCEM 687(678.7)76888
RAMCOSYS 428.7(431.85)41937
RATNAMANI 833.5(820.4)17349
RAYMOND 789.3(791.75)268893
RCF 88.2(87.2)2401183
RCOM 25.8(26.25)8980784
RDEL 61.95(62.25)1358740
RECLTD 174.85(175.05)5797184
REDINGTON 148.4(149.05)252293
RELAXO 472.4(475.4)2041
RELCAPITAL 723.3(724.4)2761906
RELIANCE 1603.6(1615.2)2814298
RELINFRA 526.6(528.65)1296488
RENUKA 17.8(18.15)4343236
REPCOHOME 759.75(741.45)145842
RIIL 460(465.7)150436
ROFGE 563.7(526.7)150631
ROLTA 60(58.1)2228676
RPOWER 44.3(45.35)2986051
RTNPOWER 6.55(6.65)2132837
RUCHISOYA 23.45(23.3)361443
SADBHAV 292(293.4)15031
SADBHIN 105.3(104.6)7575
SAIL 63.1(63.25)2346252
SANOFI 4288.8(4304.5)1203
SBIN 309(312.5)14888804
SCHAEFFLER 4508(4540.05)5067
SCHNEIDER 129.75(131.6)45530
SCI 82.3(82.8)290117
SHARDACROP 465.1(473.4)27544
SHILPAMED 663.75(660.35)32048
SHK 268.3(264.65)136277
SHOPERSTOP 360.9(348.7)112761
SHREECEM 18631.7(18601.7)21000
SHRIRAMCIT 2350.2(2298.1)64066
SIEMENS 1396.85(1455.15)292511
SIMPLEXINF 479.25(484.55)4938
SINTEX 36.2(37.2)18593093
SITINET 25.85(25.9)215112
SJVN 32.95(33.3)642119
SKFINDIA 1549.75(1555.9)40703
SMLISUZU 1116.65(1125.9)13230
SNOWMAN 55.6(56.1)238271
SOBHA 394.75(399.3)386404
SOMANYCERA 791.2(802.25)7689
SONATSOFTW 167.95(166.75)111077
SOUTHBANK 29.9(30.15)5423710
SPARC 375.4(378.75)416363
SREINFRA 122.45(117.05)4506593
SRF 1513.6(1518.75)167510
SRTRANSFIN 1033.8(1017)1871867
STAR 1053.2(1058.9)126125
STCINDIA 176(178.4)210857
SUNDARMFIN 1677.15(1677.2)11318
SUNDRMFAST 404.7(414.5)281240
SUNPHARMA 533.8(531.65)3699349
SUNTV 782.45(780.35)1079849
SUPREMEIND 1113.75(1120.8)45262
SUVEN 170.6(166.7)205664
SUZLON 18.9(18.95)18555600
SWANENERGY 133.65(132.55)171080
SYMPHONY 1390(1448.55)24019
SYNDIBANK 73.05(73.7)2272650
SYNGENE 464.85(474.2)85865
TAKE 151.25(149.3)129318
TATACHEM 614.1(619.9)315243
TATACOFFEE 130.4(129.2)359404
TATACOMM 657.4(671.1)265625
TATAELXSI 1740.95(1753.15)208054
TATAGLOBAL 167.5(169.55)2140964
TATAMOTORS 446.9(444.6)4012791
TATAMTRDVR 262.6(260.5)1254081
TATAPOWER 82.8(82)2365558
TATASPONGE 831.45(833.95)175829
TATASTEEL 572.4(567.1)5091142
TBZ 112.45(109.95)1070702
TCS 2501.65(2491.8)873730
TECHM 402.45(385.85)12617014
TECHNO 369.5(367.55)42526
TEXRAIL 93.65(93.45)332772
THERMAX 876.65(870.25)33314
THOMASCOOK 224.55(224.95)179767
TIDEWATER 5872.85(5884.55)1032
TIMKEN 718.25(719.95)7500
TITAN 539.35(544.25)1346764
TNPL 368.7(371.95)99526
TORNTPHARM 1292.15(1318.05)310603
TORNTPOWER 181.9(181.95)7090360
TREEHOUSE 16.25(16.1)76711
TRIDENT 85.6(82.55)718025
TRITURBINE 140.95(142.65)24093
TTKPRESTIG 6320.5(6382.25)2838
TTML 7.65(7.85)4735315
TUBEINVEST 776.6(775.6)20195
TV18BRDCST 39.65(40.05)2488877
TVSMOTOR 596.4(582.1)1291424
TVSSRICHAK 3652.85(3611.5)7137
TVTODAY 242.2(241.3)128156
UBL 816.7(820.6)212498
UCOBANK 33.55(33.1)449700
UFLEX 438.5(444.2)221130
ULTRACEMCO 4067.85(4056.9)243417
UNICHEMLAB 265.55(265.45)82985
UNIONBANK 154.2(158.05)3829223
UNITECH 8.55(8.7)31888620
UPL 894.1(877.15)1702074
VAIBHAVGBL 532(532.55)3460
VAKRANGEE 446.55(441.25)701196
VEDL 282.05(279.85)6301465
VIDEOIND 23.65(24.7)939276
VIJAYABANK 70.05(70)523827
VINATIORGA 1033.85(1037.75)53427
VIPIND 176.6(172.45)283387
VOLTAS 533.65(504.25)3099028
VRLLOG 325.4(327.25)33062
VSTIND 3016.65(3100.5)3330
VTL 1226.5(1218.65)30633
WABAG 609.25(610.05)37355
WABCOINDIA 5509.05(5463.7)3118
WELCORP 127.8(129.25)301155
WELSPUNIND 82.25(82.2)878920
WHIRLPOOL 1161.35(1170.65)18168
WIPRO 294.8(288.45)4035172
WOCKPHARMA 602.7(607)365224
WONDERLA 349.95(351.9)35564
YESBANK 1827.25(1809.5)2910564
ZEEL 543.6(541.75)1854664
ZEELEARN 43(43.3)238267
ZENSARTECH 791.55(800.25)4110
ZYDUSWELL 890.15(892.65)3975

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

ADITYA SPIN. 9.02(9.03)1990
AGRO TECH FO 511.25(512)2290
AISHWARYA TE 4.31(4.51)1750
ALPHAGEO (I) 855.45(854.35)4349
ALU FLUORIDE 59.05(59.95)3642
AMAR RAJA BA 848.6(834.5)11687
ANDHRA BANK 56.65(57)69076
ANDHRA CEMEN 9.8(9.91)16617
ANDHRA PETRO 26.3(26.8)35991
ANJANI PORTL 224.25(223.15)1401
ASTRA MICRO 133.9(134.2)109812
AUROB.PHARMA 734.5(719.4)221698
AVANTEL LTD 231(241.35)7311
AVANTI FEEDS 1706.15(1638.6)47783
B.N.RATHI SE 36.25(36.9)9291
BALAJI AMINE 331.75(330.2)2387
BAMBINO AGRO 198.5(199)76
BARTRONICSIN 15.35(15.46)7374
BHAGIRA.CHEM 185.25(187.2)7474
BHAGYA INL 24.45(24.8)4572
BHARATFIN 851.6(845.9)112072
BNR UDYOG 38.3(38.25)172
CAMBRIDGE 76.25(77.4)23633
CAT TECHN. .61(.59)201
CCHHL 14.78(14.86)16797
CCL PRODUCTS 282.85(283)1687
CELESTIAL 24.7(24.8)13764
CIL SECURITS 41.25(39.6)1296
COROM INTER 446.45(448.7)544138
CUBEX TUBING 18.15(18.5)3500
CYBERMATE 3.48(3.41)59487
CYIENT 525.05(525)7679
DANLAW TECH. 53.9(54.75)4160
DECAN CEMENT 1144(1159.95)1478
DHAN ROTO SP 22.8(22.8)20
DIAMONPOWER 26.7(26.85)34470
DIVI'S LAB. 668.35(671.9)61408
DIVYA.GRANIT 106.3(104)1840
DQ ENT 14.05(14.16)4108
DR.REDDY'S 2426.75(2385.5)80773
EMPEE SUGARS 5.76(5.66)6805
EVEREST ORG. 96.35(100)236
FACOR ALLOYS 4.11(4.08)127560
FIRSTOBJ 15.75(16.3)437
GATI LTD. 119.4(120.9)43642
GAYATRI PROJ 168.75(169.35)1962
GENNEX LAB 4.56(4.46)155270
GMR INFRASTR 18.7(18.75)1283281
GODAVARI DRU 40.25(40.15)2332
GOLDST INFRA 71.65(70.15)21358
GOLDSTONE EN 8.61(8.2)21099
GRANULES (I) 137.8(136.1)106568
GVK POWERINF 12.93(12.83)3024581
HBL P SYS 47.45(47.7)29970
HERITGFOOD 1255.3(1239)965
HINDUSTN BIO .97(1.02)500
I.C.S.A. IND 3.2(3.3)227437
IKF TECHNO .66(.68)183268
INCAP LTD. 43.6(42.85)4517
IPAPPM 317.6(321)14298
IVRCL LTD 6.47(6.77)576560
KAKATIYA CEM 381.65(384.9)1787
KALLAM SPG. 27.5(28)23493
KARAN WOO-SN 1.04(1.09)1500
KAVERI SEED 682.2(691.95)21691
KCP LTD 102.8(103.65)26816
KERNEX MICRO 36.25(36.15)6692
KNR CONST 211.5(211.25)1855
KREBS BIOCHM 103(101)1570
LANCO INFRA 1.27(1.21)25363493
LOKESH MACH 79.55(81.05)18427
MADHUCON PRJ 31.75(32.05)20257
MOLD-TEK TEC 50(49.8)2824
MOSCHIP SEMI 45.85(46.55)44418
MSR INDIA 24.6(25.75)113763
N C L IND. 209.55(196.25)16120
NAGAR.AGRICH 37.45(38.4)19031
NATCO PHARM 967(973.55)29469
NCC 88.9(88.85)403523
NEHA INTER. 6(6.09)66833
NETTLINX LTD 98.5(92.85)15981
NEULAND LAB. 1440.4(1446.4)706
NIHAR INFO 16.05(17.6)2082
NILE LTD. 617.5(623.1)9340
NTL 4.82(4.96)40473
OIL COUNTRY 45.85(46.85)2947
PADMALAYA TE 9.49(9.04)31240
PALRED 109(110.95)1409
PANYAM CEMEN 66.25(66.6)14334
PENNAR STEEL 55.3(54.75)89459
PHYTOCHEM I. 59.25(59.9)2295
PITTI LAMIN. 56.05(54.95)10889
POKARNA LTD 1356.3(1294.65)387
PRAJAY ENGS. 9.38(9.33)20098
PREMIER EXPL 481.7(487.15)5646
PRISM CEMENT 121.4(119.75)16204
RAIN 128.45(129.9)107455
RAJ PACKAGIN 58.25(57.85)1478
REG.CERAMIC 5.9(5.9)4501
RESTILE CER. 5.65(5.5)299
SAAMYA BIO 1.88(1.8)40
SAGAR CEM. 829.85(839.3)1720
SAMKRG PIST. 298.6(296.45)10247
SAMPRE NUTRI 48(46.5)13306
SANGHI IND. 87.35(89.5)73225
SATVAH.ISPAT 44(42.05)7362
SAVEN TECHNO 22.9(22.8)3053
SMPL 1.99(2.13)57153
SMS PHARMACE 77.1(77.55)11003
SREE RAYALA 133.35(134.6)2619
STEEL EXCH 92(94.1)172810
SUJANA INDUS 1.2(1.29)14633
SURANATP 5.25(5.15)5799
SURYACHAKRA 1.65(1.68)114989
SURYAVA SPIN 8.84(9.28)148
SURYLAK.COTT 109.7(110.4)6989
SUVEN LIFE S 170.1(166.4)47954
TAJ GVK HOTL166.4(163.45)106184
TANLA 37.45(39.05)52610
TRANSCORP IN 18.55(19.1)9625
TRANSGENE BI 2.63(2.76)48040
TRANSPORT CO 303.95(313.7)12129
USHER AGRO 8.22(8.07)10101
VICEROY HOTE 19.15(19.25)33777
VIJAY TEXTIL 61.45(60)16942
VIMTA LABS 146.65(150.1)6989
VIRAT CRANE 36.7(36.5)3483
VIRINCHI 88(88.4)10618
VISAKA IND. 469.6(473.9)8583
VISTA PHARMA 31.2(32.1)23045
VIVIMED LABS 121.75(124.85)128251
VST INDUS. 3019.8(3097.65)303
WATERBASE 108.3(106.3)125430
YBRANTDIGI 6.94(7.3)108394
ZEN TECH 56.25(57.1)6037
ZENOTECH 56.95(54.8)308697

తగ్గిన తాజ్ జివికె లాభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో తాజ్ జివికె హోటల్స్ 1.96 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నికర లాభం 2.46 కోట్ల రూపాయలుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం రాబడులు 58.34 కోట్ల రూపాయల నుంచి 59.63 కోట్ల రూపాయలకు పెరిగాయి.

కరీంనగర్‌కు కార్జ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): మల్టీ బ్రాండ్ కార్ రిపైర్, మెయింటెనెన్స్ సంస్థ కార్జ్... తెలంగాణలోని కరీంనగర్‌కు కార్యకలాపాలు విస్తరించింది. ఈ నెల 4 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్.. కార్జ్ ఫ్రాంఛైజీని ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కార్యకలాపాలను విస్తరించుకుంటూ వస్తున్నామని, ఇందులో భాగంగా కరీంనగర్‌లో ఫ్రాంఛైజీని ప్రారంభిస్తున్నట్లు కార్జ్ మేనేజింగ్ డైరెక్టర్ వేణు దోనేపూడి తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 2.5 లక్షలకు పైగా కస్టమర్లకు సేవలందించినట్లు చెప్పారు.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	29,480	29,700	29,570	28,645	--
క్రితం ముగింపు	29,330	29,650	29,500	28,690	--
22 క్యారెట్లు	28,890	27,600	27,470	28,495	27,360
క్రితం ముగింపు	28,740	27,500	27,460	28,540	27,350
వెండి (కిలో)	39,400	39,600	39,700	38,260	--
క్రితం ముగింపు	39,400	39,600	39,500	38,355	--

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	67.00	గోదావరి	67.00
కరీంనగర్	68.00	విజయవాడ	69.00
వరంగల్	67.00	గుంటూరు	70.00
మహబూబ్‌నగర్	67.00	ఒంగోలు	71.00
కర్నూలు	67.00	చిత్తూరు	79.00
విశాఖపట్నం	57.00	నెల్లూరు	79.00

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.70 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	310.00	వరంగల్	312.00
విజయవాడ	308.00	చెన్నై	372.00
గోదావరి	308.00	నమక్కల్	360.00
బెంగళూరు	360.00	చిత్తూరు	365.00
విశాఖపట్నం	318.00	ముంబై	360.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)



కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.34	67.64
పౌండ్	77.09	89.42
యూరో	68.98	80.00
ఆస్ట్రేలియా డాలర్	46.84	54.21
బహ్రెయిన్ దినార్	158.06	181.04
కువైట్ దినార్	175.24	219.24
ఒమని రియాల్	154.67	177.00
సౌదీ రియాల్	15.51	18.39
సింగపూర్ డాలర్	43.02	50.95
యుఎఇ దిరమ్	15.88	18.56

ఏపీకి 15 లక్షల కోట్ల పెట్టుబడులు!



- రాష్ట్ర ప్రభుత్వంతో వివిధ సంస్థల ఒప్పందాలు
- రాజ్యసభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో రూ.15.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి వివిధ సంస్థలు ముందుకొచ్చాయని కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ వెల్లడించారు. 2016, 2017లో వరుసగా నిర్వహించిన పెట్టుబడుల సదస్సుల్లో 996 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని ఆయన తెలిపారు. మంగళవారం రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ఓ ప్రశ్నకు మేఘవాల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 996 సంస్థలకు చెందిన సుమారు రూ.15 లక్షల కోట్ల విలువైన 1629 ప్రాజెక్టుల అమలు వివిధ దశల్లో ఉన్నాయని ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఒక్క పెట్టుబడుల సదస్సు కూడా నిర్వహించలేదని వెల్లడించారు.

ఏ టూ జడ్‌కు ఇక ఫుల్‌స్టాప్

బాధ్యతల వికేంద్రీకరణ
కీలక సమావేశాలకే సీఎం హాజరు
సమీక్షలు, వీడియో కాన్ఫరెన్స్ బాధ్యత సీఎస్‌దే

అమరావతి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టు పనులైనా, ఒక పరిశ్రమను తీసుకురావాలన్నా.. రహదారికి భూసేకరణ విషయమైనా.. పని ఏదైనా.. ఏ టూ జడ్ మొత్తం తన భుజానే వేసుకుని నడిపించడం సీఎం చంద్రబాబుకు ఆది నుంచీ అలవాటు. ప్రారంభం నుంచి పూర్తయ్యేవరకు అన్నిటినీ స్వయంగా చూసుకోవాల్సిందే. ప్రతి పనినీ, ప్రతి స్థాయిలోనూ పర్యవేక్షిస్తూ నడిపించాల్సిందే. ఈ క్రమంలో పార్టీ వ్యవహారాలపై దృష్టిపెట్టేందుకు ఆయనకు సమయం దొరకడం లేదు. అదే సమయంలో రోజూ 14 గంటలు పనిచేసినా అన్ని విషయాలూ చూసుకోవడం ఆయనకు కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో పాలనాపరమైన వ్యవహారాల్లో కొంత మార్పు దిశగా సీఎం ఆలోచిస్తున్నారని సమాచారం. తన పనిగంటలను కొనసాగిస్తూనే.. బాధ్యతలను మాత్రం వికేంద్రీకరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. కీలక అంశాలు, తుది దశకు చేరుకున్నవాటికే అధిక సమయం కేటాయించాలని భావిస్తున్నారు. పాలనాపరమైన సమావేశాల్లో కొన్నిటిని పంచుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్‌కు ఇప్పటికే ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల సమీక్షలతో పాటు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు బాధ్యత కూడా ఆయనే తీసుకోవాలని నిర్దేశించినట్లు సమాచారం. ఫలితంగా జిల్లాల్లో వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు, వివిధ ప్రాజెక్టుల అమలు, పరిశ్రమలకు భూసేకరణ వరకు అన్నిటినీ ఇక సీఎస్ సమీక్షించనున్నారు. అవసరమైన పక్షంలో, కీలక నిర్ణయాల సమయంలో మాత్రం సీఎం స్వయంగా సమావేశాలు నిర్వహిస్తారు. తాజాగా సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్లందరితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల్లో అభివృద్ధి పనుల పురోగతి, బెల్టుషాపుల తొలగింపు, వివిధ ప్రాజెక్టులకు భూసమీకరణ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

బెల్టు మూత భేష్



- 'బెల్టు' నిర్ణయంపై ప్రజల మద్దతు
- మూతపడ్డాయని వెల్లడి
- ఇంకా నడుస్తున్నాయన్నవారు
- పింఛన్లపై సంతృప్తి
- రేషన్‌పై ఓకే

- ప్రభుత్వ నిర్ణయంపై భారీగా సానుకూలత

అమరావతి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై 80 శాతం ప్రజల్లో సంతృప్తి రావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార వర్గాలకు, టీడీపీ నేతలకు పదే పదే చెబుతున్న మాట. మిగతా విషయాల్లో ఎలా ఉన్నా... ఇటీవల ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయానికి మాత్రం అనూహ్య రీతిలో ఏకంగా 98 శాతం మద్దతు లభించింది! అదే మద్యం బెల్టు షాపుల మూసివేత. రాష్ట్రంలో నెలలోపు బెల్టు షాపు అనేదే కనిపించకూడదని గత కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడం, దానికి అనుగుణంగా ఎక్సైజ్-పోలీసు శాఖలు రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం, అది అమలవుతున్న తీరుపై పరిష్కారం కాల్ సెంటర్ (1100) నుంచి పెద్దఎత్తున ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. 3,39,302 మందికి ఫోన్‌చేసి అభిప్రాయాలు కోరారు. అందులో 1,84,499 మంది అభిప్రాయాలను వెల్లడించారు. బెల్టు షాపులు మూసివేయాలన్న నిర్ణయం సరైనదేనా అన్న ప్రశ్నకు వారిలో 98 శాతం మంది సానుకూలంగా స్పందించారు. మద్యం విక్రయాల సమయాన్ని కుదించడంపైనా భారీగా సానుకూలత వచ్చింది. మద్యం విక్రయాలను ఇదివరకు రాత్రి 11 గంటలదాకా నిర్వహించేవారు. ఇటీవల రాత్రి 10 గంటల వరకే పరిమితం చేశారు. బెల్టు షాపులను మూసివేశారని 81 శాతం మంది చెప్పగా.. ఇంకా నడుస్తున్నాయని 19 శాతం మంది చెప్పారు. దీంతో... ఇంకా ఎక్కడెక్కడ నడుస్తున్నాయో వివరాలు తీసుకుని కాల్ సెంటర్ నుంచి జిల్లాల వారీగా ఎక్సైజ్, పోలీసు అధికారులకు వెంటనే సమాచారం పంపారు. 'ప్రజలే ముందు' పేరిట రాష్ట్ర ప్రభుత్వం కాల్ సెంటర్ ద్వారా చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మద్యంపై 14 ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. మొత్తంగా ప్రభుత్వ చర్యలు బాగున్నాయని 91 శాతం మంది చెప్పారు. సర్వే ఫలితాలను మంగళవారమిక్కడ ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆ వివరాలను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు మీడియాకు వెల్లడించారు.

జనావాసాల మధ్య అమ్మకాలపై ఎక్కువ వ్యతిరేకత

మద్యం విధానంపై 10 కేటగిరీల్లో ప్రజలను ప్రశ్నలు అడిగారు. ఒక్కో కేటగిరీలో ఒక్కో మోతాదులో సానుకూల, వ్యతిరేకతలు వ్యక్తమయ్యాయి. బెల్టు షాపుల బంద్ నిర్ణయమే పాజిటివ్ అయినందున... దానికి అనుబంధంగా అడిగిన ప్రశ్నలపై ఎక్కువగా సానుకూలతే వ్యక్తమైంది. అత్యంత ఎక్కువగా ప్రతికూల స్పందన వచ్చింది మాత్రం... జనావాసాల మధ్య మద్యం అమ్మకాలపైనే..! ప్రజాభిప్రాయ సేకరణలో 31 శాతం మంది దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

76 శాతం మంది ప్రజల అభిప్రాయం ఇదే

విశాఖపట్నంలో జరిగిన భూ కుంభకోణంలో రాజకీయ నాయకుల పాత్ర ఉందని నమ్ముతున్న ప్రజలు 76 శాతం వరకు ఉన్నారు. కాల్ సెంటర్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఇది వెల్లడైంది. పెన్షన్లపై గత సర్వేనాటి కంటే తాజాగా సానుకూలత పెరిగింది. గత సర్వేలో 92 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేయగా.. ఇప్పుడు 97 శాతం మంది బాగుందని చెప్పారు. రేషన్ విషయంలో ఇది 93 శాతంగా ఉంది. కాగా, విధానాల్లో లోపాల దిద్దుబాటు, అవినీతి తగ్గించడం లక్ష్యాలుగా చేపట్టిన 'కాల్ సెంటర్' సర్వే కార్యక్రమం విజయవంతమవుతోందని కుటుంబరావు చెప్పారు. ప్రభుత్వ విధానాలపై లక్షల మంది నుంచి అభిప్రాయం సేకరించడంలో ప్రధానోద్దేశం లోపాలను సరి చేయాలన్నదేనని పేర్కొన్నారు. 'ఈ ప్రయత్నంతో అవినీతి తగ్గిపోతోంది. భయం పెరుగుతోంది. ప్రజల నుంచి డబ్బు వసూలు చేసినవారు భయంతో తిరిగి చెల్లిస్తున్నారు' అని తెలిపారు. ఇంత విస్తృతంగా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనని, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని వ్యాఖ్యానించారు. అవినీతికి పాల్పడిన అధికారులు, ఉద్యోగుల వార్తలను ప్రస్తావించిన కుటుంబరావు... వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని ప్రజా ప్రయోజనం కోసం ఖర్చు చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని చెప్పారు. 'నెలలు కాదు.. కొద్ది వారాల్లోనే ఈ దిశగా చర్యలు మొదలవుతాయి' అని ఉద్ఘాటించారు.

కాళ్లరిగేలా తిరగాలా?

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్న వెంటనే.. వాటిపై స్పందించాలని సూచించారు. ప్రభుత్వ శాఖల మధ్య సమాచార అనుసంధాన ప్రక్రియతో చేపట్టే 'ఈ-ప్రగతి' కార్యక్రమం అమల్లోకి వస్తే.. భారత చరిత్రలో ఆంధ్రప్రదేశ్ చిరస్థాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో.. ఈ-ప్రగతి 'డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇన్ పబ్లిక్ గవర్నెన్స్'లో భాగంగా ప్రభుత్వ అధికారులకు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ)తో ఆరు నెలల పాటు శిక్షణను అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐఎస్‌బీ ఏర్పాటును ఒక చరిత్రగా అభివర్ణించారు. 15 ఏళ్ల కింద దీని ఏర్పాటుకు తాను చేసిన కృషిని వివరించారు. గతంలో తాను సీఎంగా ఉన్న సమయంలో పని విషయంలో అధికారులను తప్పుబట్టేవాడినని.. ఇప్పుడు వారి పనితీరును ప్రశంసిస్తున్నానని చెప్పారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే.. అభివృద్ధి వేగవంతంగా సాగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ-ప్రగతి రూపకర్త, ప్రభుత్వ సలహాదారు జె.సత్యనారాయణతో తన ప్రయాణం దశాబ్దాల నాటిదని వివరించారు. రిజిస్ట్రేషన్ శాఖలో ఆయన బాధ్యతలు నిర్వరిస్తున్న సమయంలోనే ఈ-సేవకు అంకురార్పణ చేశారని అన్నారు. దీనిని మీ-సేవగా మార్చినా అందులో కంటెంట్ మాత్రం మారలేదని చెప్పారు. దేశంలో ఒకే పన్ను విధానం వచ్చినట్లుగా.. 'ఒకే పౌరుడు-ఒకే పాలన' నినాదంతో ముందుకు సాగాల్సి ఉందన్నారు. హుద్‌హుద్ తుఫాను సమయంలో విశాఖ అతలాకుతలమైందని సీఎం గుర్తుచేశారు. వీధి దీపాలు కొట్టుకుపోయాయన్నారు. ఈ వీధిదీపాల ఏర్పాటుపై జరిపిన మేథోమథనంలో ఎల్‌ఈడీ బల్బులను ఏర్పాటు చేయాలన్న ఆలోచన వచ్చిందని అన్నారు. ఫలితంగా రూ.40 వేల కోట్ల విలువైన విద్యుత్ ఆదా జరిగిందని చెప్పారు. ప్రభుత్వం సాంకేతికతను వినియోగించుకోకపోతే.. ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని చంద్రబాబు పేర్కొన్నారు. సాంకేతికత వినియోగం కారణంగా పీడీఎస్‌లో 15 శాతం, పింఛన్లలో 6 శాతం, స్కాలర్ షిప్‌లలో 25 శాతం దుర్వినియోగాన్ని అరికట్టి.. అర్హులైన లబ్ధిదారులకు అందించగలిగామని చెప్పారు.

నా మనవడు నాకంటే బెటర్..

'నాకంటే.. నా మనవడు టెక్నాలజీలో బెటర్ .. రెండేళ్ల దేవాన్ష్ అప్పుడే.. స్మార్ట్ ఫోన్ వాడుతున్నాడు' అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ-ప్రగతి శిక్షణలో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు చరిత్రను సృష్టిస్తారని, పాలనా విధానంలో సమూల మార్పు తెస్తారన్న నమ్మకం తనకుందన్నారు. శిక్షణపై నెలకోసారి సమీక్షించుకుందామని చెప్పారు.



ఒంగోలులో విలేకరులతో మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

అవన్నీ వదంతులే.. నమ్మొద్దు

- 60 ఏళ్ల వరకు ఢోకా లేదు
- ఉద్యోగులు ఆందోళన చెందొద్దు
- ముఖ్యమంత్రి మనకు సానుకూలం
- ఏపీజేఏసీ చైర్మన్ బొప్పరాజు వెల్లడి

ఒంగోలు, ఆగస్టు 1: రాష్ట్రంలో గత వారం రోజుల నుంచి ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యం ఆధారంగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయిస్తారని, ఇందుకు జీవో కూడా విడుదలైందని వస్తున్న వార్తలన్నీ వదంతులేనని ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. వీటిని ఉద్యోగులెవరూ నమ్మొద్దని కోరారు. మంగళవారం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ వివాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రూఢి చేసుకున్నామని, అలాంటిదేమీ లేదని తేలిందని తెలిపారు. 'అసలు ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యం ఆధారంగా స్వచ్ఛంద పదవీ విరమణను ప్రభుత్వం చేయించబోతోందన్న ప్రచారం ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. కేంద్ర ప్రభుత్వంలో 56(జె) నిబంధన ప్రకారం దీర్ఘకాలం సెలవుల్లో ఉండి, విధి నిర్వహణలో అలసత్వం వహించే ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ చేసే నిబంధన ఉంది. ఆ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని ప్రచారం జరగడంతో ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చెందారు. రాష్ట్రం నలుమూలల నుంచి వారి నుంచి మాపై ఒత్తిడి పెరిగింది. దీనిపై సీఎంతో సోమవారం చర్చించాం. 30 ఏళ్ల సర్వీసు లేదా 55 ఏళ్లకే పదవీ విరమణ అనేది వాస్తవం కాదని ప్రభుత్వం కూడా స్పష్టం చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా స్వేచ్ఛగా ఉద్యోగం చేసుకోవాలి' అని పిలుపిచ్చారు. ముఖ్యమంత్రి ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉంటూ అనేక సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీజేఏసీ అమరావతి ఆవిర్భావం తర్వాత గత 3 నెలల్లో ఆయన అనేక పెండింగ్ సమస్యలను పరిష్కరించారని చెప్పారు. అటువంటి ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులకు వ్యతిరేకంగా ఎందుకు పనిచేస్తారని ప్రశ్నించారు. 'అమరావతి జేఏసీ విజ్ఞప్తి మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్(సీపీఎస్) స్కీం పరిధిలో పనిచేస్తున్న లక్షా 87వేల మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ, పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సీపీఎస్ ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించారు. సీపీఎస్ స్కీం 2004 నుంచి ప్రారంభమైంది. అప్పటినుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 183 మంది చనిపోయారు. వారందరికీ గ్రాట్యుటీ, రూ.6500కి తగ్గకుండా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఇందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు అన్ని జిల్లాల్లో ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం' అని వివరించారు.

సచివాలయ ఉద్యోగులకు ఉచిత ఆవాసం పొడిగింపు

అమరావతి: సచివాలయంలో పనిచేసే పురుష ఉద్యోగులకు ఉచిత ఆవాస సదుపాయాన్ని రాష్ట్రప్రభుత్వం పొడిగించింది. మరో ఆరునెలలు పొడిగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. మహిళా ఉద్యోగులకు ఇప్పటికే పొడిగింపు ఇచ్చారు.

మీజిల్స్, రుబెల్లా నుంచి పిల్లలను రక్షిద్దాం

- వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభంలో సీఎం చంద్రబాబు



గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న కోడెల

అమరావతి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మీజిల్స్, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకమని, ఈ వ్యాధుల నుంచి పిల్లలను రక్షించేందుకు ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఉండవల్లిలో తన నివాసంలో సీఎం చంద్రబాబు మంగళవారం ప్రారంభించారు. ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ స్వయంగా ఇద్దరు చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మీజిల్స్, రుబెల్లా భయంకరమైన వ్యాధులని, వాటి నివారణకు ఒకే టీకా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, యూనిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, లైన్స్ ఇంటర్నేషనల్ సహకారంతో టీకా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకుతీసుకెళ్తుందన్నారు. ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 9 - 15 ఏళ్ల చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఆయన సూచించారు. ఇదిలా ఉండగా, ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలని ఆరోగ్యశాఖ నిర్ణయించింది. గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని కమ్యూనిటీ వైద్యశాలలో స్పీకర్ కోడెల శివప్రసాదరావు వ్యాక్సినేషన్‌ను ప్రారంభించారు.

రాజకీయ కళ.. రాదేమి!

(మొదటి పేజీ తరువాయి)

ఇసుమంతైనా కనిపించడంలేదు. దీనికి అనేక కారణాలున్నాయి.

కుదుట పడని పార్టీ ఆఫీసులు

అధికార పార్టీ టీడీపీ రాష్ట్ర కార్యాలయాన్ని గుంటూరులో ఏర్పాటు చేశారు. అది మరీ దూరంగా ఉండటంతో పార్టీ అధినేత చంద్రబాబు కూడా అక్కడికి వెళ్లడం లేదు. పార్టీ సమావేశాలు ఉంటే పార్టీ నేతలే ఆయన ఇంటికి వెళ్తున్నారు. గతంలో హైదరాబాద్‌లో టీడీపీ రాష్ట్ర కార్యాలయానికి క్రమం తప్పకుండా చంద్రబాబు వెళ్లేవారు. ఇప్పుడు గుంటూరు కార్యాలయం కేవలం బ్యాక్ ఆఫీస్ పనులకు ఉపయోగపడే కేంద్రంగా మిగిలిపోయింది. ఈ లోపం గుర్తించిన టీడీపీ అధిష్ఠానం కొత్త కార్యాలయ నిర్మాణానికి నడుం బిగించింది. వెలగపూడి సచివాలయానికి కొంత చేరువలో, మంగళగిరిలో కొత్త కార్యాలయం నిర్మాణానికి రంగం సిద్ధం చేశారు.

వైసీపీ కేరాఫ్ హైదరాబాద్

ప్రధాన ప్రతిపక్షం వైసీపీ ఇంకా తన రాజకీయ కార్యకలాపాలు విజయవాడకు తరలించలేదు. హైదరాబాద్ నుంచే ఆ పార్టీ కార్యకలాపాలు నడుస్తున్నాయి. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కూడా అక్కడే నివసిస్తుండటంతో... వైసీపీ నేతలకు అమరావతివైపు చూడాల్సిన అవసరం రావడంలేదు. తాజాగా పార్టీ రాష్ట్ర కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. జగన్ త్వరలో ఇక్కడకు మకాం మారుస్తారని కూడా అంటున్నారు. ఇక ఇతర పార్టీల విషయానికొస్తే... కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయాన్ని విజయవాడకు తరలించినా, పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి మాత్రం ఇక్కడ ఉండటం లేదు. వెరసి... ఆ పార్టీకి సంబంధించి రాజధాని ప్రాంతంలో పూర్తి స్తబ్దతే! బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు విశాఖలో ఉంటున్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర కార్యాలయాలు విజయవాడ నుంచే పనిచేస్తున్నా... ఇంకా స్థానిక నాయకులే తెర ముందు కనిపిస్తున్నారు.

ఎందుకు ఉండాలి?

ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ నియోజకవర్గాల్లోనే ప్రజలకు అందుబాటులో ఉండాలి. సమావేశాల సమయంలోనే అమరావతి లేదా ఢిల్లీకి వెళ్లాలి. ఇది నిజమే! అయితే... రాష్ట్ర విభజనకు ముందున్న పరిస్థితి వేరు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలకు ప్రభుత్వ క్వార్టర్లు ఉండేవి. కొన్ని ప్రభుత్వాలు వారికి నివాస స్థలాలు ఇవ్వడంతో వాటిలో ఇళ్లు కట్టుకొన్నారు. ఏళ్ల తరబడి కొనసాగిన సంబంధాలు, వ్యాపారాలు, పిల్లల చదువుల నేపథ్యంలో హైదరాబాద్‌లోనే మకాం వేసేవారు. ప్రస్తుతానికి ఇలాంటి బంధం 'అమరావతి'తో వీరికి ఏర్పడలేదు. "గత పాతికేళ్లుగా ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున వలసలు చోటు చేసుకొన్నాయి. చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలకు అదే కేంద్రం అయింది. దీంతో అందరికీ అక్కడ బంధువులు, స్నేహితులు ఉంటున్నారు. విజయవాడతో అటువంటి సంబంధాలు లేవు. సాయంత్రం పని అయిన తర్వాత పలకరిద్దామంటే ఇక్కడ తెలిసిన వారు లేరు. మా దగ్గరకు వచ్చి పలకరించే వారూ లేరు. దీంతో స్థిరంగా విజయవాడలో ఉండటానికి ఇంకా ఆసక్తి ఏర్పడటం లేదు. పని చూసుకొని వెంటనే వెళ్లిపోతున్నాం" అని అని ఒక మంత్రి చెప్పారు. నిజానికి... సీమాంధ్రకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల్లో చాలా మంది ఇప్పుడు హైదరాబాద్ కూడా పెద్దగా వెళ్లడం లేదు. "మా కుటుంబాలను అక్కడ నుంచి నియోజకవర్గాలకు తరలించేశాం. ఇప్పుడు హైదరాబాద్‌తో పెద్దగా పని ఉండటం లేదు. ప్రస్తుతం సంధి యుగం మాదిరిగా ఉంది" అని గోదావరి జిల్లాలకు చెందిన ఒక ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

టైమ్ పడుతుంది..

రాజధాని అమరావతిలో మంత్రులు, అధికారులు, న్యాయమూర్తులు, ఎమ్మెల్యేలకు నివాస భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అది జరిగితే కొంత మార్పు రాగలదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. "ఇటువంటి మార్పులు ఒకేసారి రావు. నెమ్మదిగా వస్తాయి. అధికారులు, ఉద్యోగులకు తప్పదు కాబట్టి వెంటనే వచ్చేశారు. రాజకీయ నాయకులు అటు నియోజకవర్గాలు, ఇటు పార్టీ సంబంధిత పనులు చూసుకోవాలి. వచ్చే ఎన్నికల నాటికి అమరావతికీ రాజకీయ కళ వచ్చే అవకాశం ఉంది" అని ఒక సీనియర్ నేత అభిప్రాయపడ్డారు.

తరలిరాని కుటుంబాలు..

మంత్రులంతా లాంఛన ప్రాయంగా మాత్రమే అమరావతిలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. కానీ, కుటుంబంతోపాటు ఇక్కడుంటున్న వారు చాలాచాలా తక్కువ. ఎక్కువమంది మకాం తమ నియోజకవర్గాల్లోనో, హైదరాబాద్‌లోనో ఉంటోంది. పిల్లల చదువులు, వ్యాపారాలు, ఇతర అనుబంధాల కారణంతో కుటుంబాలను హైదరాబాద్‌లో ఉంచిన వారే అధికం. అధికార పార్టీ ఎమ్మెల్యేలదీ అదే పరిస్థితి. ఇక... ప్రధాన ప్రతిపక్షం వైసీపీ ఎమ్మెల్యేల్లో చాలామంది కనీసం నివాసాలు కూడా ఇక్కడ ఏర్పాటు చేసుకోలేదు. ఇక... టీడీపీ, వైసీపీ ఎంపీల్లో ఒక్కరంటే ఒక్కరికీ రాజధానిలో నివాసాల్లేవు.

లీడ్ ఎల్‌ఈడీ!

- రాష్ట్రానికి అరుదైన పురస్కారం
- 29 రాష్ట్రాల టాస్క్‌ఫోర్స్‌కు ఏపీఎస్ఈసీఎం సమన్వయం
- ఇంధన పొదుపు, సంరక్షణలో దేశంలోనే ముందున్న ఏపీ

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఎల్‌ఈడీ దీపాల వాడకంలో ఏపీ దేశానికే ప్రధాన సమన్వయకర్తగా బాధ్యతలు వహించనుంది. ఎల్‌ఈడీ బల్బుల వాడకంతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించడంలో ఏపీ చూపిన చొరవకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. జాతీయ స్థాయిలో ఎల్‌ఈడీ బల్బుల వినియోగంపై కేంద్ర ఇంధన శాఖ నియమించిన టాస్క్ ఫోర్స్‌కు ఏపీ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్(ఏపీఎస్ఈసీఎం)ను ప్రధాన సమన్వయ సంస్థగా నియమించింది. దేశంలోని 29 రాష్ట్రాల్లోని విద్యుత్ శాఖలకు ఏపీ ఎస్ఈసీఎం నాయకత్వ బాధ్యతలు చేపట్టే అరుదైన గౌరవం లభించడం పట్ల సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో ఎల్‌ఈడీ బల్బులపై నియమించిన టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఏపీఎస్ ఈసీఎంని ప్రధాన సమన్వయ సంస్థగా నియమించిన సమాచారాన్ని సీఎం దృష్టికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్, సీఎంవో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర, ఇంధశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్, ఐటీ ముఖ్య కార్యదర్శి, ట్రాన్స్‌కో సీఎండీ కె. విజయానంద్ తీసుకువెళ్లారు.

దేశభక్తికి నిర్వచనం పింగళి: సీఎం నివాళి

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): సగర్వంగా రెపరెపలాడే దేశ జాతీయ జెండాను చూసిన వెంటనే పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య స్ఫురణకు వస్తారని సీఎం చంద్రబాబు అన్నారు. బుధవారం ఆయన జయంతిని పురస్కరించుకుని ఘన నివాళులు అర్పించారు. 1876 ఆగస్టు 2న కృష్ణా జిల్లా భట్లపెనుమర్రులో జన్మించిన ఆయన ఒక్క మన రాష్ట్రానికే కాక, దేశానికే ముద్దుబిడ్డగా ఎదిగారని, తుది శ్వాసదాకా విలువలకు నిబద్ధుడై, నిజాయతీగా జీవించారన్నారు.

పాఠశాలల మరుగుదొడ్లకు నీటి సౌకర్యం

- మంత్రి గంటా ఆదేశం.. లోటుపాట్లపై ఆగ్రహం

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ మరుగుదొడ్లకు తప్పనిసరిగా నీటి సౌకర్యం ఉండాల్సిందేనని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలోనూ గతంలో యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్డి సౌకర్యం కల్పించి, వాటికి నిరంతర నీటి సౌకర్యం అందించే ఏర్పాటు చేసినా.. కొందరు అధికారులు, ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఓ ప్రకటనలో మండిపడ్డారు.

అధికారులకు రాజధానిలో గృహ వసతి!

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): వచ్చే నెల ఆఖరులోగా నిర్మాణ పనులు ప్రారంభం కానున్న రాజధానిలోని పరిపాలన, న్యాయ నగరాల్లో వివిధ విభాగాల అధికారులకు గృహ వసతి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి సీఆర్డీఏ పలు విభాగాలతో విస్తృత సమాలోచనలు జరుపుతోంది. బుధవారం సీఎం సమక్షంలో దీనిపై కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు సమాచారం.

పీజీ సర్వీస్ వైద్యులకు నేడు మళ్లీ కౌన్సెలింగ్

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పోస్టు పీజీ సర్వీస్ వైద్యులకు పోస్టింగ్ ఇచ్చేందుకు మళ్లీ కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఆరోగ్య శాఖ అధికారులు సిద్ధమయ్యారు. బుధవారం ఉదయం గొల్లపూడిలోని డీహెచ్ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహణకు ఏర్పాటు చేశారు. తొలివిడత కౌన్సెలింగ్‌లో అధికారులు ఇష్టారాజ్యంగా పోస్టింగ్‌లు ఇచ్చారని ఆరోపణలు రావడంతో మంత్రి కామినేని శ్రీనివాస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పీజీ సర్వీసు సమయంలో శ్రీకాకుళం జిల్లాల్లో విధులు నిర్వహించిన వారికి నెల్లూరు, అనంతపురం.. ఇలా సుదూర ప్రాంతాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారు. మరోవైపు వివిధ విభాగల్లో వందల సంఖ్యలో ఖాళీలున్నప్పటికి కేవలం పది, ఇరవై ఖాళీలు చూపించి పోస్టింగ్‌లు ఇచ్చారని వైద్యులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వైద్యులు సమస్య విన్న ఆయన ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులపై మండిపడ్డారు. మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

పోలవరం అంచనా 48 వేల కోట్లు

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.48 వేల కోట్లుగా లెక్కగట్టారు. 2013-14 వ్యయాల అంచనా మేరకు దీనిని నిర్ణయించారు. ఎర్త్ డ్యామ్ గ్యాప్-1, 3, ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ గ్యాప్-2, స్పిల్ చానల్, అప్రోచ్ చానల్, పైలట్ చానల్, స్పిల్‌వే చానల్ 25.72 మీటర్ల ఎగువకు, టెయిల్ రేస్ చానల్, టెయిల్ రేస్ పూల్ నిర్మాణానికి రూ.6,982 కోట్లవుతుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ సభ్య కార్యదర్శి ఆర్ కే గుప్తా సారథ్యంలోని బృందం లెక్కలు వేసింది. పవర్ హౌస్ నిర్మాణానికి రూ. 2984.75 కోట్లుకుడి ప్రధాన కాలువలో రెగ్యులేటర్లు, ఫాల్స్, క్రాస్ డ్రైనేజీలు, బ్రిడ్జిలు, ఎస్కేప్‌లు, నావిగేషన్ పనులు, డిస్ట్రిబ్యూటరీలు, ఇతర పనుల కోసం రూ.2577.929 కోట్లు, ఎడమ ప్రధాన కాలువలో రెగ్యులేటర్లు, ఇతర పనుల కోసం రూ.3455.58 కోట్లు, భూ సేకరణ, సహాయ పునరావాసం కోసం రూ.32 వేల కోట్లు అవుతాయని లెక్కగట్టారు.

'మోడల్ టీచర్ల వేతనాల బడ్జెట్ ఆమోదించాలి'

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా 163 మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న 2,100 మంది రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి మూడు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదని మోడల్ స్కూల్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్(ఎంఎస్పీటీఏ) ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తమ వేతన బడ్జెట్ సీఎం వద్దకు చేరిందని, దానిని వెంటనే ఆమోదించాలని సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు వంటేరు శ్రీనివాసులురెడ్డి, జేఏసీ చైర్మన్, ప్రధాన కార్యదర్శి పి.మోహన్‌రెడ్డి, కె.శివశంకరరెడ్డి డిమాండ్ చేశారు.

ఎల్పీ అప్‌గ్రేడేషన్ పదోన్నతులపై ఆదేశాలు

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): భాషోపాధ్యాయుల(ఎల్పీ) అప్‌గ్రేడేషన్ ద్వారా చేపట్టే పదోన్నతులపై పాఠశాల విద్యా కమిషనర్ కె.సంధ్యారాణి ఆదేశాలు జారీచేశారని రాష్ట్ర భాషా ఉపాధ్యాయుల సంఘం(ఎస్ఎల్‌టీఏ) గౌరవాధ్యక్షులు వంటేరు శ్రీనివాసులురెడ్డి, అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, ప్రధాన కార్యదర్శి జి.శివానందరెడ్డి తెలిపారు.

వైద్యపరికరాలకు ఎమ్మార్పీ తప్పనిసరి

న్యూఢిల్లీ, ఆగస్టు 1: వైద్యపరికరాల గరిష్ఠ చిల్లర ధర(ఎమ్మార్పీ)ను ప్యాక్‌పై తప్పనిసరిగా ముద్రించాలని కేంద్రం స్పష్టం చేసింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఇది అమల్లోకి రానుందని కేంద్ర సహాయ మంత్రి మన్సుఖ్ ఎల్ మాండవీయ మంగళవారం లోక్‌సభకు రాతపూర్వకంగా తెలిపారు. దీనికి సంబంధించి తూనికలు, కొలతల శాఖ నిబంధనలకు సవరణలు తెస్తున్నామన్నారు.

యువజనాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్!

(మొదటి పేజీ తరువాయి)



కూడా చదువుకున్నారు. వాస్తవానికి చదువు పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారికే నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నది ప్రభుత్వ ఆలోచన. అలాంటివారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం వద్ద సమాచారం లేదు. చదువు అంటే ఎంతవరకో కొలమానమూ లేదు. దీంతో.. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు భృతి చెల్లించాలన్నది ప్రభుత్వ ప్రాథమిక ఉద్దేశంగా ఉంది.

కేరళ, బెంగాల్లో 20 వేల మందికే!

దేశంలోని పలు రాష్ట్రాల్లో నిరుద్యోగ భృతి అమల్లో ఉంది. కేరళలో గ్రామపంచాయతీల ద్వారా నిరుద్యోగ యువతకు నెలకు రూ.125 చొప్పున గత 25 ఏళ్లుగా అందిస్తున్నారు. కానీ లబ్ధిదారుల సంఖ్య 20 వేలు మాత్రమే. పశ్చిమబెంగాల్‌లో డిగ్రీ కంటే ఎక్కువ విద్యాభ్యాసం చేసిన వారికి నెలకు రూ.1800 చొప్పున, డిగ్రీ కంటే తక్కువ చదివిన వారికి నెలకు రూ.1600 చొప్పున ఇస్తున్నారు. ఇక్కడా ఈ భృతి అందుకుంటున్న వారి సంఖ్య 20 వేలకే పరిమితం. దేశ వ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో నిరుద్యోగ భృతి అమల్లో ఉన్నా.. ఎక్కడా 30,000 మందికి మించి ఇవ్వడం లేదు. మన రాష్ట్రంలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీ లెక్కలు తీసుకుంటే 9.5 లక్షల మంది నిరుద్యోగులు కనబడుతున్నారు. వాస్తవ సమాచారం ఆధారంగా నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నా.. ఈ సంఖ్య 15 లక్షలకు మించే ఉంటుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. రెండు వారాల్లో దీనిపై స్పష్టత వస్తుందని.. తర్వాత సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తారని సమాచారం.

సెట్విన్‌గా ప్రాచుర్యం..


మర్రి చెన్నారెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 'ఏపీ స్టేట్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్-ఏపీ స్టెప్'ను ఏర్పాటు చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద శిక్షణ తరగతులు నిర్వహించి.. వాటి ఏర్పాటుకు 20% మార్జిన్ మనీ రుణాన్ని అందించే సొసైటీలివి. సికింద్రాబాద్-హైదరాబాద్ జంట నగరాల్లో ఇవి 'సెట్విన్'గా ప్రాచుర్యం పొందాయి. ఇలాంటి తరుణంలో.. రాష్ట్రంలో యువజనాభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వంటగ్యాస్ సిలిండర్ రేటు రూ. 2 పెంపు

న్యూఢిల్లీ, ఆగస్టు 1: సబ్సిడీ వంటగ్యాస్(ఎల్‌పీజీ) సిలిండర్ ధరను మంగళవారం ప్రభుత్వం రూ.2 పెంచింది. దీంతో ఢిల్లీ మార్కెట్లో సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.477.46 నుంచి రూ.479.77కు పెరిగినట్లు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తెలిపింది. వచ్చే మార్చికల్లా వంటగ్యాస్‌పై సబ్సిడీని పూర్తిగా ఎత్తివేసే క్రమంలో ప్రతి నెల సిలిండర్ ధర రూ.4 పెంచాల్సిందిగా చమురుశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆయిల్ కంపెనీలకు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. కాగా, ఎల్పీజీపై సబ్సిడీని క్రమేపీ తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై పార్లమెంటులో విపక్షాలు విరుచుకుపడ్డాయి. తక్షణమే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి.

ఖద్దరు.. ఖాకీ.. ఓ బుకీ!

- ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలపై వేటు
- నెల్లూరు, గూడూరు డీఎస్పీలు వీఆర్‌కు
- పోలీసుల అదుపులో 50 మంది బుకీలు



బుకీ కృష్ణ సింగ్

అమరావతి/నెల్లూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్.. కుటుంబాలను కుదేలు చేస్తున్న జూదం. ఈ బెట్టింగ్ దందాలో అధికార, ప్రతిపక్షం అన్న తేడా లేకుండా నాయకులందరూ భాగస్వాములే. ఖద్దరుకు ఖాకీ అండతోడు కావడంతో బెట్టింగ్ దందాకు అడ్డుఅదుపులేకుండా పోతోంది. సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఒక్క రోజులో వందల కోట్లు చేతులు మారుతున్నాయి. ఈ జూదం వలలో చిక్కుకొని ఎందరో అమాయకులు ఆస్తులు పోగొట్టుకొని ఆత్మహత్యలకు పాల్పడిన ఉదంతాలు ఇటీవల ఎన్నో వెలుగుచూశాయి. ఈ నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌లపై పోలీసులు ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమయ్యారు. ఓవైపు బుకీలను అదుపులోకి తీసుకుంటూనే మరోవైపు ఇంతకాలం వారికి అండగా నిలిచిన పోలీసు సిబ్బందిపైనా వేటు వేస్తున్నారు. అందులో భాగంగా నెల్లూరు డీఎస్పీ రాముడు, గూడూరు డీఎస్పీ బి.శ్రీనివాసులను వీఆర్‌కు పంపుతూ డీజీపీ సాంబశివరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరుకు చెందిన కృష్ణసింగ్ క్రికెట్ బెట్టింగ్‌ల్లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇతని ఆధ్వర్యంలో జిల్లాలో రోజుకి రూ.50 కోట్ల మేర బెట్టింగ్ నడుస్తున్నట్లు విచారణలో తేలింది. పొదలకూరుకు చెందిన మన్నం శ్యాం ప్రసాద్, బుచ్చికి చెందిన అరుణ్‌కుమార్, నెల్లూరుకు చెందిన షంషేర్, నాగార్జునరెడ్డి, సూళ్లూరుపేటకు చెందిన అల్లూరు అనీల్‌రెడ్డి తదితరులు బెట్టింగ్ దందాలో సూత్రధారులుగా ఉన్నారు. వీరందరికీ కృష్ణ సింగ్ బాస్‌గా వ్యవహరిస్తూ పోలీసు అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. జిల్లా పోలీసుబాస్‌గా పని చేసిన ఓ ఐపీఎస్ అధికారికి ఈయన భారీగా ముడుపుఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ క్రికెట్ బెట్టింగ్‌లు, బుకీలపై దృష్టి పెట్టడంతో మొత్తం డొంక కదిలింది. కృష్ణ సింగ్‌ను అదుపులోకి తీసుకొని విచారించడంతో ఈ దందాలో భాగమైన రాజకీయ నాయకులు, పోలీసుల పేర్లు వెలుగులోకి వచ్చాయి. కృష్ణ సింగ్ ఇచ్చిన సమాచారంతో నెల్లూరు జిల్లాలో ఇప్పటి వరకు 50 మంది బుకీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అన్ని జిల్లాల్లోనూ అదే తీరు

ఇటీవల ముంబైలో క్రికెట్ బుకీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు విరుచుకుపడ్డారు. ఆ సమయంలో వారి నుంచి సేకరించిన సమాచారాన్ని అన్ని రాష్ట్రాల పోలీసులకు ఈడీ పంపింది. పలువురు పోలీసుల సహకారంతోనే బెట్టింగ్ దందా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఆ జాబితాలో.. కడప, అనంతపురం, నెల్లూరు, గుంటూరు, విజయవాడ సిటీ, ఉభయ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు చెందిన పలువురు సీఐల పేర్లు ఉన్నాయి. ఇంటెలిజెన్స్ వర్గాల నుంచీ డీజీపీ వివరాలు సేకరించినట్లు తెలిసింది. విజయవాడలో క్రికెట్ బుకీ అవతారమెత్తిన వ్యక్తి అనతి కాలంలోనే భారీ ఇల్లు నిర్మించాడు. ఆ గృహ ప్రవేశానికి వెళ్లిన పోలీసుల వివరాలను ఉన్నతాధికారులు సేకరించారు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన బుకీతో సంబంధాలు నెరిపారన్న ఆరోపణలతో అనంతపురంలో ఒక సీఐ వీఆర్‌కు వెళ్లాల్సి వచ్చింది. తూర్పు గోదావరిలో ఒక డీఎస్పీపై బెట్టింగ్‌తోపాటు ఇసుక ఆరోపణలు వచ్చాయి. విజయవాడలో నలుగురు పోలీసు అధికారుల పాత్రపై సమాచారం సేకరించారు. ఒకటి, రెండు రోజుల్లో వారిపై వేటు పడే అవకాశముంది. హైదరాబాద్‌లో ఉంటున్న బుకీ ఒకరు కోస్తా ప్రాంతానికి 'చక్రవర్తి'లా తయారయ్యారు. అతడి కోసం పోలీసులు వల సిద్ధం చేసినట్లు తెలిసింది. విజయవాడలో అధికార పార్టీకి చెందిన ఒక ప్రజాప్రతినిధి అనుచరుడిగా చెప్పుకొంటూ ఓ బుకీ సం'పూర్ణం'గా పని పూర్తి చేస్తున్నాడని సమాచారముంది. తూర్పు గోదావరి జిల్లాలో క్రికెట్ బుకీలతో సంబంధాలు నెరపుతూ బాగా సంపాదిస్తున్న ఒక డీఎస్పీ, ముగ్గురు సీఐల మెడకు బెట్టింగ్ వ్యవహారం చుట్టుకోబోతున్నట్లు సమాచారం. కోస్తా జిల్లాల్లో ఒక ఐపీఎస్ అధికారి పేరు కూడా బెట్టింగ్ దందాలో కీలకంగా వినిపిస్తోంది. ఆయన తండ్రి పుట్టిన రోజుకు ఖరీదైన కారును బుకీలు బహుమతిగా ఇచ్చారని పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది.

బెట్టింగ్ దందాలో వైసీపీ నేతలు!

నెల్లూరు జిల్లా పోలీసులు ఇటీవల బెంగళూరులో ఓ బుకీని అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా సంచలన విషయాలు వెలుగుచూశాయి. బెట్టింగ్ దందాకు పలువురు పోలీసు అధికారులు సహకరిస్తున్న విషయం వెలుగుచూసింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ రామకృష్ణ ఉన్నతాధికారులకు నివేదించారు. ఆయన పంపిన నివేదిక ఆధారంగా నెల్లూరు, గూడూరు డీఎస్పీలతోపాటు ముగ్గురు సీఐలపై డీజీపీ వేటు వేశారు. మరోవైపు నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు వైసీపీ నేతలకూ ఈ దందాలో భాగస్వామ్యం ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నెల్లూరు నగరపాలక సంస్థ ఫ్లోర్‌లీడర్ రూప్‌కుమార్ యాదవ్ పాత్రపై స్పష్టమైన ఆధారాలు సేకరించారు. వైసీపీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌కు రూప్‌కుమార్ బంధువు. మరో వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ముఖ్య అనుచరుడైన ఎల్. శ్రీధర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. వీరితోపాటు అధికారపార్టీకి చెందిన వారికీ బెట్టింగ్ దందాలో భాగస్వామ్యం ఉన్నట్లు తేలింది. టీడీపీ మాజీ కార్పొరేటర్, బంగారం వ్యాపారం చేసే ఆయన కుమారుడి పేర్లు బయటికొచ్చాయి. నెల్లూరు తెలుగు యువత నాయకుడు బ్రహ్మనాయుడు పేరు కూడా బయటపడింది. బెట్టింగ్ దందాతో సంబంధమున్న సంగం మాజీ జెడ్పీటీసీ కోసం గాలిస్తున్నారు.

యువత డమ్మీ!

(మొదటి పేజీ తరువాయి)

క్రితం విజయవాడలో జరిగిన ఒక ఆత్మహత్య వెనుక ఆన్‌లైన్ రమ్మీ ప్రధాన కారణమని తెలుసుకున్న పోలీసులు ఇతర జిల్లాల్లో ఇలాంటి ఘటనలపై ఆరా తీయడంతో పలు కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆన్‌లైన్ రమ్మీ సైట్లు ఇటీవలి కాలంలో బాగా ఎక్కువయ్యాయి. రమ్మీ సర్కిల్, ఏస్ 2 త్రీ, అడ్డా 52, ఖేల్ ప్లే రమ్మీ, జంగ్లీ రమ్మీ, డెక్కన్ రమ్మీ, క్లాసిక్ రమ్మీ వంటి సైట్లు జోరుగా 13 ముక్కల ఆట ఆడిస్తున్నాయి. అది పాతది కావడంతో కొంత కాలం నుంచీ 21 ముక్కల ఆట మొదలుపెట్టాయి. అందులో మూడు, నాలుగు సీక్వెన్స్‌కు బదులూ మూడు ఐదులు, రెండు మూళ్లు ఉండేలా సీక్వెన్స్ పెడుతున్నాయి. ఇలాంటి వాటికి అలవాటు పడ్డి విజయవాడలోని ఓ హాస్టల్‌లో ఉంటున్న కేరళకు చెందిన ఉద్యమన్ వ్యక్తి భారీగా అప్పులపాలయ్యాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో మే చివరి వారంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంతకు ముందు హైదరాబాద్‌లో కూడా ఇలాంటి ఘటనలు రెండు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ రమ్మీ తమను ఏ విధంగా అప్పులపాలు చేసిందో పలువురు బాధితులు సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకొంటున్నారు. ఇటువంటి సమాచారమే ఉద్యమన్ కేసులోనూ పోలీసులకు చేరింది. దీంతో రంగంలోకి దిగిన ఏపీ పోలీసులు అన్ని జిల్లాల్లోనూ ఆన్‌లైన్ రమ్మీ విస్తరించిన తీరుపై సమాచారం సేకరించారు. ఏపీలో గ్యాంబ్లింగ్‌పై నిషేధం ఉన్నా సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను ఆసరాగా చేసుకొని ఆన్‌లైన్ రమ్మీ నిర్వాహకులు తమ వ్యాపారాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. బయట పేకాట ఆడాలంటే తోడుకు జూదగాళ్లను వెతుక్కోవాలి. క్లబ్‌కు వెళ్లడం అందరికీ సాధ్యంకాదు. రహస్యంగా ఆడదామంటే పోలీసులతో ఇబ్బంది. ఆన్‌లైన్ రమ్మీలో ఇలాంటి ఇబ్బందులేవీ లేకపోవడంతో యువత ఎక్కువగా అటువైపు మొగ్గుచూపుతోందని పోలీసు శాఖ గుర్తించింది. ఆన్‌లైన్‌లో వన్ టూ వన్, ఆరుగురు ఆటగాళ్లతో టేబుల్, ఏకంగా టోర్నమెంట్లు కూడా ఆడొచ్చు. సింగిల్‌గా ఆడినప్పుడు బెస్ట్ ఆఫ్ త్రీ అని మూడు గేమ్స్ నిర్వహించి తక్కువ స్కోరున్న వారు విన్నర్‌గా డిక్లేర్ చేస్తారు. అదే టేబుల్ అయితే క్యాష్ గేమ్స్ చాలా ఉంటాయి. అందులో ఒక పాయింట్‌కు రూ.4 నుంచి రూ.1000 వరకూ ఉంటాయి. ఈ పాయింట్ రమ్మీలో 80 కౌంట్‌కు రూ.320 నుంచి రూ.80 వేలు వరకు



పోయే అవకాశం ఉంది. టేబుల్‌లో వచ్చిన మొత్తం డబ్బులో నిర్వాహకులు 15% తీసుకుని 85% ఆటగాడికి ఇస్తారు. ఇక టోర్నమెంట్‌లో అయితే బెట్టింగ్ తక్కువ, గెలిస్తే వచ్చేది ఎక్కువ అంటూ వల వేస్తున్నారు. వందల మంది టోర్నమెంట్‌లో పాల్గొంటుంటారు. ఉదాహరణకు ఒకేసారి 150 మంది ఆడితే 25 టేబుల్స్ (ఆరుగురి చొప్పున) ఏర్పాటు చేస్తారు. అందులో సభ్యత్వం కోసం రూ.1000 అనుకుంటే మొత్తం టోర్నమెంట్ విలువ లక్షన్నర. నిర్వాహకులు ఆ మొత్తంలో రూ.22,500 కమీషన్‌గా (15 శాతం) తీసుకొని 85 శాతం విన్నర్‌కు ఇచ్చేస్తారు. అయితే ఇలా గెలుచుకునే వారి సంఖ్య చాలా స్వల్పంగా ఉంటే... ఆస్తులు సైతం కోల్పోయే వారి సంఖ్య భారీగా ఉంటోందని పోలీసులు చెబుతున్నారు.

ఆఫర్లతో ఉచ్చులోకి

రమ్మీ ఆటలోకి ఒకసారి దిగి ఎవరైనా డబ్బులు పోగొట్టుకొని మళ్లీ అటువైపు వెళ్లకుంటే ఆఫర్ల పేరుతో వారి ఫోన్ నంబర్లకు మెజేస్‌లు వెళ్తాయి. రూ.50 నుంచి రూ.500 వరకూ బోనస్ ఇస్తామంటూ మళ్లీ ఈ ఉచ్చులోకి లాగుతారు. ఆన్‌లైన్ రమ్మీలో అకౌంట్ ఓపెన్ చేసి రూ.1000 డిపాజిట్ చేసి పేకాట ఆడితే రూ.50 నుంచి రూ.500వరకూ బోనస్ డిపాజిట్ చేస్తామని నిర్వాహకులు చెబుతారు. ఇవేగాక స్మార్ట్ ఫోన్లలో యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నా, కొత్త వ్యక్తులను రెఫర్ చేసి ఆటలో దింపినా బోనస్ శాతాన్ని పెంచుతారు. ఈ జూదం నుంచి తప్పుకోవాలనుకున్నా ఆఫర్ల పేరుతో నిర్వాహకులు వారిని మరింత వ్యసనపరులుగా మార్చేస్తున్నారు. చివరికి ఆస్తులు పోగొట్టుకొని, అప్పుల ఊబిలో చిక్కుకొని వారిని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి చేరుస్తున్నారు.

తెలంగాణ బాటలో చెక్!

యువతను పెడదోవ పట్టిస్తూ భవితను నాశనం చేస్తున్న ఈ మహమ్మారికి చట్టపరంగా ఎలా బ్రేకులేయాలన్న దానిపై ఏపీ పోలీసు ఉన్నతాధికారులు ఆలోచిస్తున్నారు. గ్యాంబ్లింగ్, బెట్టింగ్ నిర్వహణకు సంబంధించి దేశంలోని వేర్వేరు రాష్ట్రాల్లో వివిధ చట్టాలు అమల్లో ఉన్నాయి. అయితే దేశంలోనే మొదటిసారిగా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి తెలంగాణ ప్రభుత్వం ఆన్‌లైన్ రమ్మీకి బ్రేకులేసింది. దీనిని పరిశీలించి అదే బాటలో ఏపీలోనూ ఈ జూదాన్ని అరికట్టాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. దీనిపై మరింత కసరత్తు చేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లబోతున్నట్లు తెలిసింది.

'పల్స్'ని బట్టి గూడు!

- బైక్, ఫోన్ ఉన్నా 'పీఎంఏవై' ఇల్లు

అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పీఎంఏవై పథకంలో కేంద్రం విధించిన నిబంధనలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టింది. 2011 జనగణన ప్రకారం ద్విచక్ర వాహనం, ల్యాండ్ ఫోన్ ఉంటే పక్కా ఇంటికి అర్హులు కారని కేంద్రం నిబంధనలు పెట్టడం, రాష్ట్రంలోని పేదలకు అవరోధంగా మారింది. దీనిని సవరించాలని మూడుసార్లు కేంద్రానికి రాష్ట్రం లేఖలు రాసినా స్పందన రాలేదు. దీంతో.. కేంద్రం మార్గదర్శకాలు కాకుండా తాము ఇటీవల నిర్వహించిన పల్స్ సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపికకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం తాజాగా కేంద్రాన్ని కోరింది. అయితే పల్స్ సర్వే వివరాలను గ్రామ సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించిన తర్వాత వివరాలు ఇవ్వాలని కేంద్రం సూచించింది. దానికి అనుగుణంగా ఈ నెల 20లోపు తమ నివేదికలు పంపాలని జిల్లాల అధికారులను ఆదేశించింది. ఆ వివరాలను అధ్యయనం చేసి కేంద్రానికి సమగ్ర నివేదిక పంపాలని నిర్ణయించారు. ఈ పథకంలో లబ్ధిదారులు తాము సూచించిన 13 మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని కేంద్రం స్పష్టంచేసింది. వాటిలో ముఖ్యమైనవి ల్యాండు ఫోన్, ద్విచక్రవాహనం లాంటివి ఉండరాదని షరతు పెట్టింది. ఈ నిబంధనలకు అనుగుణంగా ఉన్న పేదలను గుర్తించడం అధికారులకు కష్టమైంది. ఎన్టీఆర్ పథకంలో కేటాయించిన ఇళ్లకు ఆగస్టు నెలాఖరు నాటికి లబ్ధిదారుల ఎంపిక ఈనెల 15 నాటికి 2017-18, నెలాఖరునాటికి 2018-19 కేటాయింపులకు లబ్ధిదారులు తుది జాబితా సిద్ధం కావాలని..మంగళవారం జరిగిన ప్రాజెక్టు డైరెక్టర్ల సమావేశం నిర్ణయించింది.

అసంపూర్తి ఇళ్లకు 25వేలు!

కాంగ్రెస్ హయాంలో ప్రారంభించి మధ్యలో ఆగిపోయి న ఇళ్లకు అదనంగా రూ.25వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల రెండు లక్షల మంది లబ్ధిదారులకు మేలు జరగనుంది. అప్పట్లో ఇందిరమ్మ పథ కం కింద చేపట్టిన ఇళ్లు..నిధుల విడుదల కాక మధ్యలోనే అగిపోయాయి. అప్పటి రాయితీకి అదనంగా రూ.25 వేలు ఇవ్వాలంటూ.. మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది.



పవన్‌ను వేరు చేసి మాట్లాడతారా?

- అదేం భాష.. ఏం రాస్తున్నారు?
- ముద్రగడ లేఖపై సీఎం ఆశ్చర్యం
- పార్టీ సమన్వయ భేటీలో చర్చ



అమరావతి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ముద్రగడ పద్మనాభం రాసిన లేఖపై తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముద్రగడ లేఖలో 'మా జాతి' అని వాడడాన్ని ప్రస్తావిస్తూ 'మరి పవన్‌ది ఏ జాతి? ముద్రగడ జాతి కాదా! ఆయన చివరకు తనవాళ్లను కూడా వేరు చేసి మాట్లాడుతున్నారు' అని టీడీపీ నేతల వద్ద వ్యాఖ్యానించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ సమన్వయ కమిటీ భేటీ జరిగింది. ఈ సందర్భగా ముద్రగడ లేఖ ప్రస్తావనకు వచ్చింది. ఆయన ఏం రాస్తున్నారో... ఎవరిని ఉద్దేశించి రాస్తున్నారో మరచిపోయినట్లుగా ఉందని సీఎం వ్యాఖ్యానించారు. ముద్రగడ లేఖ, అందులో వాడిన భాష చూస్తేనే ఆయన ఎవరి తరపున పని చేస్తున్నారో అర్థమవుతోందన్నారు. బెల్టు షాపులు మూసివేయాలన్న నిర్ణయం చాలావరకు అమలైందని, రాష్ట్రంలో 500 నుంచి 600 వరకు మాత్రమే మిగిలాయని చెప్పారు. వీటిని కూడా మరో 48 గంటల్లో మూసివేయించాలని నిర్ణయించారు. నిరుద్యోగ భృతి ప్రస్తావనకు వచ్చినప్పుడు... ఏ కేటగిరీలో ఎంతమంది అనే డేటా వచ్చాక నిర్ణయిద్దామని సీఎం చెప్పారు.

జగన్‌ఉచ్చులో ముద్రగడ: మంత్రి నారాయణ

ముద్రగడ పద్మనాభమే ప్రతిపక్ష నేత జగన్ ఉచ్చులో ఉన్నారని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. పవన్ ముఖ్యమంత్రి ఉచ్చులో ఉన్నారంటూ లేఖ రాయడం దారుణమని ఆక్షేపించారు. సమన్వయ సమావేశం తర్వాత నారాయణ మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఉచ్చులో నుంచి ముద్రగడ బయటపడాలని హితవు పలికారు. ఉద్దానం కిడ్నీ వ్యాధి బాధితుల సమస్యపై చంద్రబాబు, పవన్ కలసి కృషి చేస్తున్నారని, సమస్య పరిష్కారం కోసమే పవన్ సీఎం వద్దకు వచ్చారని పేర్కొన్నారు. కాపుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ముద్రగడ ఏనాడైనా చంద్రబాబు వద్దకు వచ్చారా అని ప్రశ్నించారు.

సీఎంతో ప్రయాణించి పరపతి తగ్గించుకోవద్దు

- పవన్‌కల్యాణ్‌కు ముద్రగడ లేఖ



కిర్లంపూడి/ప్రత్తిపాడు, ఆగస్టు 1: ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రయాణించి పరపతిని తగ్గించుకోవద్దంటూ సినీ నటుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం లేఖ రాశారు. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో మంగళవారం లేఖప్రతులను విలేకరులకు ఆయన అందజేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో వర్గాల వారికి హామీలు ఇచ్చారని, అవన్నీ నీటిమీద రాతల్లాగే ఉన్నాయన్న సంగతి గమనించాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు 2016 ఫిబ్రవరి 8న కిర్లంపూడి విచ్చేసి... ఏడు నెలల వ్యవధిలోగా బీసీ కమిషన్ నివేదికను తెప్పించుకుంటామని, అసెంబ్లీలో తీర్మానం చేస్తామని, తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రానికి పంపుతామని చెప్పారని ముద్రగడ తెలిపారు. కమిషన్ వేసి 18 నెలలు పూర్తయిందని, పల్స్ సర్వే నిర్వహించి సంవత్సరం గడిచిందని, అయినా నేటికీ వారి మాటలు వినడానికి తమ జాతి సిద్ధంగా లేదన్నారు. తమకు చెప్పిన అబద్ధాలు మీకు తెలియాలంటే గతంలో వచ్చిన పత్రికా కథనాలు పరిశీలించాలని లేఖలో పవన్‌కల్యాణ్‌కు సూచించారు.

మాన్సాస్‌ను ముంచారు!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారు. ఈ విద్యాసంస్థలు నిధుల కొరతతో మూతపడకూడదన్న ఉద్దేశంతో విజయనగరం, విశాఖ జిల్లాల్లో ట్రస్టుకు కొన్ని వేల ఎకరాలను కేటాయించారు. విశాఖ జిల్లాలోనే సుమారు 2 వేల ఎకరాలను ట్రస్ట్‌కు కేటాయించారు. విశాఖ జిల్లాలో ట్రస్టుకు కేటాయించిన భూముల్లో ఏడాది పొడవునా పంటలు పండుతాయి. నగరానికి దగ్గరగా ఉన్న కొన్ని భూముల విలువ ఎకరా రూ.5 కోట్లపైచిలుకు ఉంటుంది. ఇలాంటి భూములపై అక్రమార్కుల కన్నుపడింది. వీరికి రెవెన్యూ అధికారుల అండ తోడైంది. ఇంకేముంది. సుమారు 378 ఎకరాల ట్రస్టు భూముల రికార్డులు ట్యాంపరింగ్‌కు గురయ్యాయి. ట్రస్టు పేరిట ఉండాల్సిన భూములు ప్రైవేటు వ్యక్తుల పేరిట మారిపోయాయి.

981 ఎకరాలకు 378 ఎకరాలు మాయం

మాన్సాస్ ట్రస్టు భూములకు రెండేళ్లకోసారి వేలం నిర్వహించి రైతులకు కౌలుకు ఇచ్చేవారు. ఇటీవల ఈ భూముల వివరాలను 'మీభూమి' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసే సమయంలో ట్రస్టు పేరిట ఉండాల్సిన భూములు చేతులు మారిపోయినట్లు దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు. ఆయా భూములను పరిరక్షించేందుకు పటిష్ఠ వ్యవస్థ లేకపోవడం, పర్యవేక్షణ అంతంత మాత్రంగా ఉండటం అక్రమార్కులకు కలిసొచ్చింది. విశాఖ జిల్లాలోని భీమిలి, పద్మనాభం, పొట్నూరు, పాండ్రంకి, ఆనందపురం, అనకాపల్లి, అయినాడ, కుసులువాడ, గంధవరం, పీకేరు, వెల్లంకి, గొట్టిపల్లి, తోటకూరపాలెం, ఇరువాడ, ఎరుకునాయుడుపాలెం, గొంప, లక్ష్మీపురం, ఖండేపల్లి, సీతానగరం, కుంచంగి, చిప్పాడ, అన్నవరం, నిడిగట్టు, నేరెళ్లవలస, బోని గ్రామాల్లో మాన్సాస్‌కు 981 ఎకరాల భూములు ఉన్నాయి. అందులో 378 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు ట్యాంపరింగ్ అయినట్టు అధికారులు గుర్తించారు. ట్రస్టు పేరిట ఉండాల్సిన భూముల సర్వే నెంబర్లను పరిశీలిస్తే... సంబంధం లేని వ్యక్తుల పేర్లు ప్రత్యక్షమవుతున్నాయి. భీమిలి మండలం నేరెళ్లవలస సర్వే నెంబరు 86లో ఆనంద్, వెంకటసత్యవేణి, అభిషేక్, రామకృష్ణ, అన్నపూర్ణ, సుధ, రాధారాణి, వెంకటరమణ, కాత్యాయని, పద్మజ, రాధిక పేర్లు కనిపిస్తున్నాయి. ఆయా భూములు వీరికి కొనుగోలు ద్వారా సంక్రమించినట్టు వివరాలు నమోదు చేశారు. దీంతో ట్రస్ట్ భూములను వీరు ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేశారన్న ప్రశ్న తలెత్తుతుంది.

ట్యాంపరింగ్ అయిన రికార్డులు ఇవీ..

- గంధవరం గ్రామంలో సర్వే నెంబరు 315/ఎలో 1.13 ఎకరాలు, 315/2జిలో 1.02 ఎకరాలు, 318/4లో 12 సెంట్లు, 316/2లో 40 సెంట్లు, 316/6లో 6 సెంట్లు, 317/1ఎ లో 1.13 ఎకరాలు, 317/1, 2లో 1.13 ఎకరాలు, 314లో 5.37 ఎకరాల రికార్డులను ట్యాంపరింగ్ చేశారు.
- పొట్నూరులో సర్వే నెంబరు 181-1లో 3.31 ఎకరాలు, 181-2లో 3.76 ఎకరాలు, సర్వే నెంబరు 186లో 67 సెంట్లు, 184-2లో 5 ఎకరాలు, 184-1లో 77 సెంట్లు, 461-4లో 1.44 ఎకరాలు, సర్వే నెంబరు 432-1లో 18 సెంట్లు, 423-2లో 20సెంట్లు, 423-3లో 3.20 ఎకరాలు, 423-4లో 1.50 ఎకరాల రికార్డులు ట్యాంపర్ చేసి ప్రైవేటు వ్యక్తుల పేర్లు నమోదు చేశారు.
- భీమిలి నియోజకవర్గ పరిధిలో ఐనాడ సర్వే నెంబరు 96లో 16 ఎకరాలు, 97లో 5.33 ఎకరాలు, 99లో 2.32 ఎకరాలకు సంబంధించిన రికార్డులు తారుమారయ్యాయి.
- ఆనందపురం మండలం పీకేరులో సర్వే నెంబరు 84/3లో 2.64 ఎకరాలు, 102/6లో 2.43 ఎకరాలు, వెల్లంకిలో 1.6 ఎకరాలు ప్రభుత్వ భూమిగా రికార్డులో నమోదై ఉన్నాయి. కుసులువాడ సర్వే నెంబరు 92లో 12.44 ఎకరాలు, 144లో 6.4 ఎకరాలను ప్రైవేటు వ్యక్తుల పేర్లతో నమోదు చేశారు. అలాగే గొట్టిపల్లి సర్వే నెంబరు 63/1లో 60 సెంట్లు, తోటకూరపాలెం సర్వే నెంబరు 182/20లో 44 సెంట్లు, సబ్బవరం మండలం ఇరువాడలో సర్వే నెంబరు 145లో 2.75 ఎకరాలు, ఎరుకునాయుడుపాలెంలో సర్వే నెంబరు 22/1ఎ, 1సీలలో 1.62 ఎకరాలు, రావికమతం మండలం గొంపలో సర్వే నెంబరు 89/1లో 68 సెంట్లు, పెందుర్తి మండలం లక్ష్మీపురంలో సర్వే నెంబరు 75/2లో 2.35 ఎకరాలు, సర్వే నెంబరు 32లో 92 సెంట్లు, చోడవరం మండలం ఖండేపల్లిలో సర్వే నెంబరు 137/7లో 2.6 ఎకరాలు, సర్వే నెంబరు 333లో 4.47 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేశారు.
- భీమిలి మండలం చిప్పాడలో 124.31 ఎకరాలను ప్రైవేటు వ్యక్తుల పరంచేశారు. ఈ గ్రామంలో మాన్సాస్‌కు 125.69 ఎకరాల్లో 1.50 ఎకరం మాత్రమే ట్రస్టు పేరిట ఉంది. భీమిలి మండలం అన్నవరంలో 68.62 ఎకరాలు, నిడిగట్టులో 12.1 ఎకరాలు, నేరేళ్లవలసలో 17.53 ఎకరా లు ప్రైవేటు వ్యక్తుల పేర్లతో రికార్డులు మార్చేశారు.
- ఆనందపురం మండలం బోని గ్రామంలో ట్రస్టుకు 603.69 ఎకరాల భూమిని పీవీజీ రాజు కేటాయించారు. అయితే ఆయా భూములకు సంబంధించిన ఇనాం సెటిల్‌మెంట్ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. సాంకేతికంగా ఉన్న ఇబ్బందుల నేపథ్యంలో ఆయా భూములను ప్రభుత్వ భూములుగా లేదా మాన్సాస్ ట్రస్ట్ పేరిట రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉంది. కానీ చాలా భూములకు ప్రైవేటు వ్యక్తుల పేరిట పాస్ పుస్తకాలు మంజూరు చేశారు.
- అనకాపల్లి మండలంలో సీతానగరం సర్వే నెంబరు 370లో 1.6 ఎకరాలు, 330/1లో 2.58 ఎకరాలు, 353లో 2.67 ఎకరాలు, 330/2లో 29 సెంట్లు, 389/1లో 66 సెంట్లు, 389/6లో 63 సెంట్లు, 389/7లో 4 సెంట్లు, 389/3లో 23 సెంట్లు, 389/4లో 5 సెంట్లు, 380/1లో 58 సెంట్లు, 380/2లో 38 సెంట్లు, 382/1లో 58 సెంట్లు, 383/2లో 1.83 ఎకరాల భూములను ఇతరుల పేరిట పట్టాదారు పాస్ పుస్తకాలు జారీచేశారు.

ఆంధ్రజ్యోతి
స్పోర్ట్స్
విజయవాడ బుధవారం 2 ఆగస్టు 2017

ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

STAR SPORTS 2	గుజరాత్ x హరియాణా రాత్రి 8.గం
maa movies	టైటాన్స్ x బెంగాల్ రాత్రి 9.గం

పాత ఫార్మాట్‌లోనే రంజీ

- తటస్థ వేదికల ప్రయోగం ఫ్లాప్
- ఈసారి నాలుగు గ్రూప్‌లు



కోల్‌కతా: రంజీ ట్రోఫీలో వివాదాస్పదమైన తటస్థ వేదికల ఫార్మాట్‌ను బీసీసీఐ బుట్టదాఖలు చేసింది. పాత 'ఇంట-బయట' ఫార్మాట్‌ను మళ్లీ ప్రవేశ పెట్టింది. ప్రయోగాత్మకంగా చేపట్టిన తటస్థ వేదిక ఫార్మాట్‌పై జట్ల కెప్టెన్లు, ఆటగాళ్లు, కోచ్‌లు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో అక్టోబర్ 6 నుంచి ఆరంభమయ్యే 2017-18 సీజన్‌ను పాత ఫార్మాట్‌లోనే నిర్వహించాలని మంగళవారం జరిగిన సమావేశంలో సౌరవ్ గంగూలీ నేతృత్వంలోని బీసీసీఐ టెక్నికల్ కమిటీ నిర్ణయించింది. అంతేకాకుండా 28 జట్లను మూడుకు బదులు నాలుగు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూప్‌లో ఏడు జట్లు ఉండనున్నాయి. అయితే నాకౌట్ మ్యాచ్‌లను మాత్రం తటస్థ వేదికలపైనే నిర్వహించనున్నట్టు బీసీసీఐ కార్యదర్శి అమితాబ్ చౌదరి చెప్పాడు. వేర్వేరు వేదికల్లో ఆడడం వల్ల ప్రయాణానికే ఎక్కువ సమయం తీసుకుంటుందని, స్థానిక జట్టు లేకపోవడంతో అభిమానులు కూడా స్టేడియాలకు రావడానికి ఆసక్తి ప్రదర్శించలేదనే ప్రతికూల స్పందన వచ్చింది. దీంతో పాత విధానాన్నే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్టు గంగూలీ చెప్పాడు. చత్తీస్‌గఢ్ కూడా చేరడంతో మొత్తం రంజీ జట్ల సంఖ్య 28కి చేరింది. గత ఏడాది ఎ, బి గ్రూపుల్లో తొమ్మిది, సి గ్రూప్‌లో 10 జట్లకు స్థానం కల్పించారు. కానీ ఈ సీజన్‌లో ఎ, బి, సి, డి గ్రూప్‌లుగా విభజించారు. ఏడు టీమ్‌లు ఆరు లీగ్ మ్యాచ్‌లు ఆడనున్నాయి. గ్రూప్‌లో టాప్-2లో నిలిచిన జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. కాగా, దులీప్ ట్రోఫీలో 'గులాబీ బంతి' ప్రయోగం కొనసాగుతుందని అమితాబ్ చెప్పాడు.



కొలంబో వేదికగా శ్రీలంకతో గురువారం మొదలయ్యే రెండో టెస్టు మ్యాచ్ కోసం మంగళవారమిక్కడ ప్రాక్టీస్ చేసిన భారత ఆటగాళ్లు.. అనంతరం ఇలా సేదదీరారు

బధిర ఒలింపియన్లకు చేదు అనుభవం

- ఢిల్లీలో స్వాగతానికి రాని సాయ్ అధికారులు
- భారత బృందానికి తెలుగమ్మాయి జఫ్రీన్ నాయకత్వం



జఫ్రీన్

న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి): బధిర ఒలింపిక్స్‌లో సత్తాచాటిన భారత క్రీడాకారులకు ఢిల్లీ విమానాశ్రయంలో చేదు అనుభవం ఎదురైంది. ఐదు పతకాలు సాధించిన తమకు ఘన స్వాగతం లభిస్తుందని భావించినా, భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) నుంచి కనీసం స్వాగతం పలికేవారు కూడా రాకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. జూలై 18 నుంచి 30 వరకు టర్కీలో జరిగిన బధిర ఒలింపిక్స్‌ల్లో పాల్గొన్న ప్లేయర్లు మంగళవారం ఉదయం ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆగస్టు ఒకటిన తాము భారత్‌కు వస్తున్నామని అధికారులకు ముందే చెప్పామని 46 మంది అథ్లెట్లు, సహాయ సిబ్బందితో కూడిన జట్టు తెలిపింది. తమకోసం క్రీడాశాఖ అధికారులు ఎవరూ రాకపోవడంపై వారంతా నిరసన వ్యక్తం చేస్తూ అక్కడే బైటాయించారు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో అధికారులు మేల్కొని వారికి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి స్పోర్ట్స్ అకాడమీకి తీసుకొచ్చారు. తమకు ఎదురైన అనుభవం కొంత బాధించిందని భారత బృందానికి నాయకత్వం వహించిన తెలుగమ్మాయి, టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్ తెలిపింది. ప్రభుత్వం నుంచి సహకారం లభిస్తే తాము మరింత రాణిస్తామని ఆశాభావం వ్యక్తం చేసింది. తన కూతురి కోచింగ్ కోసం కర్నూలు లోని తన ఇళ్లు, స్థలాలు అమ్ముకోవాల్సి వచ్చిందని జఫ్రీన్ తండ్రి తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఏదైనా ఉద్యోగం ఇచ్చి ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబును కోరుతున్నామని చెప్పారు.

విశాఖకు వన్డే.. హైదరాబాద్‌కు టీ20

- హోమ్ షెడ్యూల్ ఖరారు చేసిన బీసీసీఐ
- కొత్తగా గువహటి స్టేడియానికి టీ20 చాన్స్



కోల్‌కతా/విశాఖపట్టణం: ఈ ఏడాది చివర్లో భారత క్రికెట్ జట్టు స్వదేశంలో బిజీ షెడ్యూల్‌తో గడపనుంది. త్వరలో భారత్‌కు రానున్న ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ మంగళవారం విడుదల చేసింది. ఈ హోమ్ సీజన్‌లో శ్రీలంకతో ఒక వన్డేకు విశాఖపట్టణం, ఆస్ట్రేలియాతో ఒక టీ20 మ్యాచ్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తాయి. అలాగే ఆస్ట్రేలియాతో ఒక టీ20 మ్యాచ్‌ను గువహటిలోని బారాసపారాలో కొత్తగా నిర్మించిన స్టేడియానికి కేటాయించింది. సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకూ జరిగే హోమ్ సీజన్‌లో టీమిండియా సొంతగడ్డపై మొత్తం 23 మ్యాచ్‌లు ఆడనుంది. బీసీసీఐ టూర్స్ అండ్ ఫిక్చర్స్ కమిటీ ఈ మ్యాచ్‌లకు సంబంధించిన తేదీలను ప్రకటించనప్పటికీ.. వేదికలను మాత్రం వెల్లడించింది. సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో ఐదు వనేలు.. చెన్నై, బెంగళూరు, నాగపూర్, ఇండోర్, కోల్‌కతా వేదికలపై జరుగుతాయి. ఆ తర్వాత మూడు టీ20ల సిరీస్ హైదరాబాద్, రాంచీ, గువహటిల్లో జరగనుంది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో మూడు వన్డేల (పుణె, ముంబై, కాన్పూర్) సిరీస్.. ఆపై మూడు టీ20లు (ఢిల్లీ, కటక్, రాజ్‌కోట్) ఉంటాయి. నవంబర్-డిసెంబర్‌లో శ్రీలంకతో జరిగే పూర్తి సిరీస్‌తో ఈ సీజన్ ముగుస్తుంది. శ్రీలంకతో మూడేసి టెస్టులు, వన్డేలు, టీ20లు ఆడనుంది. టెస్టులను కోల్‌కతా, నాగపూర్, ఢిల్లీ వేదికల్లో నిర్వహించనున్నారు. వన్డేలను ధర్మశాల, మొహాలీ, వైజాగ్‌కు కేటాయించారు. టీ20లకు ఇండోర్, ముంబైతోపాటు కొచ్చి లేదా తిరువనంతపురంలో ఒకటి వేదికకానుంది.

టైటిల్ రేస్‌లో హరికృష్ణ

బీల్ (స్విట్జర్లాండ్): భారత గ్రాండ్ మాస్టర్ పెంట్యాల హరికృష్ణ.. బీల్ చెస్ ఫెస్టివల్‌లో టైటిల్‌కు చేరువయ్యాడు. మంగళవారం జరిగిన ఎనిమిదో రౌండ్‌లో ఉక్రెయిన్ గ్రాండ్ మాస్టర్ రుస్లాన్ పనోమరియోవ్‌పై హరి అద్భుత విజయం సాధించాడు. నల్లపావులతో ఆడిన హరి.. 58 ఎత్తుల్లో రుస్లాన్ ఆటకట్టించాడు. ఈ విజయంతో హరికృష్ణ మొత్తం 8 రౌండ్ల నుంచి 5.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టోర్నీలో మరో రౌండ్ మాత్రమే మిగిలి ఉంది.

టైటాన్స్ చెత్తాట..



నీలేష్‌ను టాకిల్ చేస్తున్న యూపీ

- యూపీ చేతిలో చిత్తు
- తెలుగు టీమ్ హ్యాట్రిక్ ఓటమి
- ఢిల్లీపై గుజరాత్ గెలుపు

తెలుగు టైటాన్స్ ఆట మారలేదు..! తొలి మ్యాచ్‌లోనే మురిపించిన ఆతిథ్య జట్టు... తర్వాత నిరాశ పరుస్తోంది..! రోజు రోజుకూ మరింత దిగజారే ప్రదర్శన చేస్తోంది..! సొంతగడ్డపై వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఓడి పరాజయాల హ్యాట్రిక్ నమోదు చేసింది..! కొత్త జట్టు యూపీ యోధా చేతిలోనూ తెలుగు జట్టు చిత్తుగా ఓడిపోయి అభిమానులను నిరుత్సాహపరిచింది..!

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): సొంతగడ్డపై తెలుగు టైటాన్స్‌కు మళ్లీ నిరాశే ఎదురైంది. అన్ని విభాగాల్లోనూ విఫలమైన రాహుల్‌సేన వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఓడిపోయింది. మంగళవారం ఇక్కడి గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో కొత్త జట్టు యూపీ యోధా 31-18తో తెలుగు జట్టును చిత్తుగా ఓడించింది. తొలుత పోటాపోటీగా ఆడి తొలి అర్ధ భాగాన్ని 11-12తో ముగించిన టైటాన్స్ సెకండాఫ్‌లో తేలిపోయింది. కెప్టెన్ రాహుల్ చౌదరి (7 పాయింట్లు) ఫర్వాలేదనిపించినా.. కీలక సమయాల్లో మాత్రం విఫలయ్యాడు. మరో స్టార్ రైడర్ నీలేష్ సాలుంకె (2), ఆల్‌రౌండర్ రాకేశ్ కుమార్ (2) తీవ్రంగా నిరాశ పరిచారు. డిఫెండర్ విశాల్ భరద్వాజ్ (3), వికాస్ (3) కూడా ఆశించిన ప్రభావం చూపలేకపోయారు. పేలవ డిఫెన్స్‌తో చేజేతులా పాయింట్లు వదులుకున్న ఆతిథ్య జట్టు రైడింగ్‌లోనూ ప్రభావం చూపలేదు. కేవలం 4 టాకిల్ పాయింట్లే రాబట్టిన టైటాన్స్ ఒకసారి ఆలౌటైంది. ఇక, అఫెన్స్, డిఫెన్స్‌లో తిరుగులేని ప్రదర్శన చేసిన యూపీ జట్టు.. మెగా లీగ్‌లో ఘనమైన బోణీ కొట్టింది. నితిన్ తోమర్ (6), రిశాంక్ దేవడిగ (5), నితేశ్ కుమార్ (5) సత్తా చాటారు. కాగా, మరో కొత్త జట్టు గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ 26-20తో దబాంగ్ ఢిల్లీని ఓడించింది. జెయింట్స్ తరపున ఫజెల్ అత్రాచలి (4), సుకేశ్ హెగ్డే (3), రాకేశ్ (3) రాణించారు.

టైటాన్స్ ఫ్లాప్ షో..: యూపీ, టైటాన్స్ మ్యాచ్ ఆరంభంలో హోరాహోరీగా నడిచింది. ఇరు జట్లూ చెరో పాయింట్ సాధిస్తూ వెళ్లడంతో ఆట 2-2, 3-3, 6-6, 8-8 నువ్వానేనా అన్నట్టుగా సాగింది. తొలి రైడ్‌లోనే ఖాతా తెరిచిన కెప్టెన్ రాహుల్ మొదటి ఆరు రైడ్స్‌లో నాలుగు పాయింట్లు రాబట్టాడు. యూపీ రైడర్లు నితిన్ తోమర్, రిశాంక్ దేవడిగా కూడా పోటాపోటీగా పాయింట్లు తీసుకెళ్లారు. అయితే, 12వ నిమిషంలో రాహుల్‌ను టాకిల్ చేసిన యోధా 10-8తో ఆధిక్యంలోకి వెళ్లింది. రిశాంక్ ధాటిగా ఆడుతున్నా.. రాకేశ్ కుమార్, వికాస్ ప్రత్యర్థికి గట్టిపోటీ ఇచ్చారు. దాంతో 11-12తో టైటాన్స్ ఫస్టాఫ్‌ను ముగించింది. ఇక, ద్వితీయార్థం ప్రారంభంలోనూ ఆట నువ్వానేనా అన్నట్టు సాగింది. నీలేష్, రాహుల్ చాకచక్యంగా చెరో టచ్ పాయింట్ తేవడంతో ఆతిథ్య జట్టు 13-14తో నిలిచింది. కానీ, 16వ నిమిషంలో సురేందర్ సింగ్.. సూపర్ రైడ్ చేయడంతో యూపీ 17-13తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అక్కడి నుంచి తెలుగు జట్టు కోలుకోలేకపోయింది. డూ ఆర్ డై రైడ్‌లో రాహుల్ విఫలమవగా.. కోర్టులో మిగిలిన రాకేష్, నీలేష్ కూడా అవుటవడంతో 29వ నిమిషంలో టైటాన్స్ ఆలౌటైంది. దాంతో, 14-23 తో కోలుకోలేని విధంగా వెనుకంజవేసింది. తర్వాత రాహుల్‌సేన పోరాడుతున్నా.. యోధా జట్టు ఆధిక్యాన్ని కాపాడుకుంది. 37వ నిమిషంలో టైటాన్స్ 18-25తో నిలిచింది. ఈ దశలో ప్రత్యర్థి కోర్టులో ముగ్గురు ప్లేయర్లే మిగ లడంతో వారిని ఆలౌట్ చేస్తే తెలుగు టీమ్‌కు లాభించేది. కానీ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో లేకపోయింది. పాయింట్లు తేవాలన్న ఒత్తిడిలో నీలేష్ సూపర్ టాకిల్ అవగా.. ఆపై, రాహుల్ కూడా అవుట్ కావడంతో ఆతిథ్య జట్టుకు భారీ ఓటమి తప్పలేదు.

క్రికెటర్, నటుడు ధృవ మృతి

ఆంధ్రజ్యోతి, బెంగళూరు: మూడు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ప్రముఖ కన్నడ నటుడు ధృవ శర్మ (35) చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. అతడు టీమిండియా డెఫ్ అండ్ డమ్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా



వ్యవహరించాడు. వరల్డ్‌కప్ సాధించడంలోనూ కీలకంగా వ్యవహరించాడు. క్రికెటర్‌గానే కాకుండా నటుడిగా కర్ణాటకలో ధృవశర్మ సుపరిచితుడు. సెలెబ్రిటీ క్రికెట్ లీగ్ (సీసీఎల్)లో రాణించిన ధృవశర్మ ఇటీవల ఓ కంపెనీని ప్రారంభించాడు. కంపెనీకి నష్టాలు రావడంతో జులై 29న ధృవశర్మ ఆత్మహత్యాయత్నం చేశాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని కొలంబియా-ఏషియా ఆసుపత్రికి తరలించారు. అయితే ధృవశర్మ చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస వదిలాడు. ఆసుపత్రి వైద్యులందించిన వివరాల మేరకు శరీరం ఎక్కువశాతం విషపూరితం కావడమే అతడి మృతికి కారణమని తెలుస్తోంది.

రాణించిన సిరాజ్

113 రన్స్‌తో భారత్-ఎ గెలుపు

ప్రిటోరియా: బౌలింగ్‌లో మహమ్మద్ సిరాజ్ (3/49), బ్యాటింగ్‌లో మనీష్ పాండే (86 నాటౌట్) విజృంభించడంతో మూడు దేశాల సిరీస్‌లో అఫ్గానిస్థాన్-ఎ పై భారత్-ఎ 113 పరుగుల తేడాతో గెలిచింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో తొలుత భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 322 పరుగులు చేసింది. రిషభ్ పంత్ (60) అర్ధ శతకం సాధించాడు. అనంతరం ఛేదనలో సిరాజ్, సిద్దార్థ్ కౌల్ (2/35), విజయ్ శంకర్ (2/21) దెబ్బకు.. అఫ్గానిస్థాన్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 209 రన్స్ మాత్రమే చేసింది.

కశ్యప్ శుభారంభం

ఆక్లాండ్: న్యూజిలాండ్ గ్రాండ్ ప్రీ గోల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత సీనియర్ షట్లర్ పారుపల్లి కశ్యప్ రెండో రౌండ్‌లో ప్రవేశించాడు. మంగళవారం జరిగిన ఆరంభ రౌండ్‌లో 15వ సీడ్ కశ్యప్ 21-5, 21-10తో వరుస గేముల్లో హయోమ్ రుంబక (ఇండోనేసియా)పై అలవోక విజయం సాధించాడు. కాగా.. సిరిల్ వర్మ, హెచ్ఎస్ ప్రణయ్, సౌరభ్ వర్మ కూడా టోర్నీలో రెండో రౌండ్ చేరుకున్నారు. అజయ్ జయరామ్ మాత్రం తొలి రౌండ్‌లోనే ఇంటిదారిపట్టాడు.

కోహ్లీసేనకే సాధ్యమైంది!

- కెప్టెన్‌గా విరాట్ రాటుదేలాడు
- ప్రధాన కోచ్ రవిశాస్త్రి అభిప్రాయం

కొలంబో: గత జట్లకంటే విరాట్ కోహ్లీ సారథ్యంలోని టీమిండియా ఎక్కువే సాధించిందని చీఫ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించిన ఆటగాళ్లకు సైతం తమ కెరీర్‌లో సాధ్యంకాని దాన్ని ఈ రెండేళ్ల కాలంలో విరాట్ సేన సాధించిందని రవి అభిప్రాయపడ్డాడు. 2015లో శ్రీలంక గడ్డపై సాధించిన టెస్టు సిరీస్ విజయమే అందుకు సరైన ఉదాహరణ అని చెప్పాడు. శ్రీలంకతో గురువారం మొదలయ్యే రెండో టెస్టు మ్యాచ్ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవిశాస్త్రి పలు అంశాలపై మాట్లాడాడు. 1993లో మహ్మద్ అజరుద్దీన్ నేతృత్వంలోని భారత జట్టు శ్రీలంకలో టెస్టు సిరీస్ గెలిచింది. ఆ తర్వాత 2015లో విరాట్ కెప్టెన్సీలోని భారత్.. లంకలో సిరీస్ నెగ్గింది. ఈ 22 ఏళ్లలో భారత జట్టు లంకలో పర్యటించినప్పటికీ టెస్టు సిరీస్ విజయం అందుకోలేదు. 'ఈ రెండు దశాబ్దాల కాలంలో భారత క్రికెట్ జట్టుకి చాలామంది దిగ్గజాలు ప్రాతినిధ్యం వహించారు. ఆ సమయంలో చాలాసార్లు లంకలో పర్యటించినా టెస్టు సిరీస్ గెలవలేకపోయారు. కానీ.. కోహ్లీసేన అది సాధించింద'ని రవిశాస్త్రి తెలిపాడు. ఇక పూర్తి



స్థాయి బాధ్యతలు చేపట్టిన కోహ్లీ అనతి కాలంలోనే సిసలైన సారథిగా మరింత రాటుదేలాడని రవి కీర్తించాడు. మూడేళ్ల క్రితం తొలిసారిగా సారథ్యం చేపట్టిన అడిలైడ్ టెస్టుకీ ఇప్పటికీ అతనిలో చాలా పరిణతి వచ్చిందని చెప్పాడు. ఇలాగే విజయపథంలో పయనిస్తే త్వరలోనే ధోనీ కెప్టెన్సీ రికార్డును విరాట్ అధిగమిస్తాడని రవి చెప్పాడు.

ఇంత అభిమానం ఎప్పుడూ చూడలేదు..

- టీమిండియా కెప్టెన్ మిథాలీ రాజ్
- రాజ్‌కు బీఎండబ్ల్యూ బహూకరించిన చాముండి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): మహిళా క్రికెట్‌కు ప్రస్తుతం లభిస్తున్న ఆదరణ ఇదివరకెప్పుడూ చూడలేదని టీమిండియా కెప్టెన్ మిథాలీరాజ్ తెలిపింది. వరల్డ్‌కప్ ఫైనల్లో ఓడినా తమను దేశం మొత్తం అక్కున చేర్చుకుందని, అందుకు జాతికి కృతజ్ఞతలు చెబుతున్నానని చెప్పింది. వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేయడంతో పాటు వరల్డ్‌కప్‌లో జట్టును రన్నరప్‌గా నిలిపిన మిథాలీకి హైదరాబాద్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు వి. చాముండేశ్వర్‌నాథ్ మంగళవారం గోపీచంద్ అకాడమీలో బీఎండబ్ల్యూ కారును బహూకరించారు. 'ఫైనల్లో ఓడిపోయాక మేం చాలా నిరుత్సాహానికి గురయ్యాం. ఓడినా మాకు ఇంతటి ఘన స్వాగతం దక్కుతుందని ఊహించలేదు. ఇన్నేళ్లలో ఈస్థాయి అభిమానం ఎప్పుడూ చూడలేదద'ని మిథాలీ చెప్పింది.

చాముండి బ్యాట్లతో ఎన్నో పరుగులు: ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించే వారిలో చాముండి ముందుంటారని మిథాలీ కొనియాడింది.



'మహిళా క్రికెట్ కోసం చాలా తక్కువ మంది ముందుకొస్తుంటారు. 2005లో కూడా సచిన్ చేతుల మీదుగా చాముండి కారు బహుమతిగా ఇచ్చారు. నాడు మేం రన్నరప్‌గా నిలవడం చాలా మందికి తెలిసుండకపోవచ్చు. అయినా.. చాముండి ఇచ్చిన ప్రోత్సాహం వెలకట్టలేనిది. ఆయన నాకు చాలా బ్యాట్లు బహుమతిగా ఇచ్చిన విషయం చాలా మందికి తెలియదు. వాటితో నేను చాలా పరుగులు చేశా. చాముండీతో ఎప్పుడు మాట్లాడినా.. మంచి బ్యాట్ ఎప్పుడిస్తారని అడిగేదాన్న'ని మిథాలీ తెలిపింది.

విమానం కూలినా పైకి తేలే బ్లాక్‌బాక్స్

'మేకిన్ ఇండియా'లో భాగంగా డీఆర్‌డీవో తయారీ

చెన్నై, ఆగస్టు 1: విమానం సముద్రంలో కూలిపోయినప్పుడు.. తనంతట తానే విమానంలోంచి విడివడి (ఎజెక్ట్ అయి) నీటి ఉపరితలానికి వచ్చి తేలుతూ.. తాను ఉన్న చోటు తెలిసేలా సంకేతాలను వెలువరించే శాటిలైట్ ట్రాన్స్‌మీటర్‌తో కూడిన సరికొత్త బ్లాక్‌బాక్స్‌ను మన రక్షణరంగ పరిశోధన అభివృద్ధి సంస్థ డీఆర్‌డీవో తయారుచేసింది. దాని పేరు బి-శాట్. 'మేకిన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా డీఆర్‌డీవోలోని 'నేవల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరేటరీ' దీన్ని అభివృద్ధి చేసి ప్రయోగాత్మకంగా పరీక్షించింది. నిజానికి దీన్ని సముద్రగర్భంలో నిర్ణీత లోతుకు మించి కిందికి వెళ్లి మునిగిపోయే జలాంతర్గాములను కనిపెట్టడం కోసం తయారుచేశారు. కానీ, దీనివల్ల పౌర విమానయాన రంగానికే ఎక్కువ ఉపయోగం అని నేవీ అధికారి ఒకరు తెలిపారు. టార్పెడోలను గుర్తించడానికి ఉపయోగించే ట్రాకింగ్ పరిజ్ఞానాన్ని వినియోగించి దీన్ని రూపొందించినట్లు ఆ అధికారి వివరించారు. కాగా.. విమానాల్లో వినియోగించుకునేలా దీన్ని మరింత అభివృద్ధి చేయాలని డీఆర్‌డీవో నిర్ణయించింది. అమెరికా, రష్యాల్లో దీనికి పేటెంట్ పొందనుంది. అన్ని అనుమతులూ లభిస్తే విదేశాలకూ ఎగుమతి చేయనుంది.

విమానం నీటిలో కూలినప్పుడు శకలాలు అక్కడే ఉండవు. అలలు ఆ శకలాలను నెట్టివేస్తాయి. బ్లాక్ బాక్స్ కూడా వాటితోపాటు కొట్టుకుపోతుంది. బి-శాట్‌తో ఆ సమస్య పరిష్కారం కానుంది.

1 విమానం సముద్రంలో కూలగానే ఈ సరికొత్త బ్లాక్‌బాక్స్ విమానం నుంచి విడివడి ఉపరితలం పైకి తేలి సంకేతాలు పంపడం ప్రారంభిస్తుంది.

2. నీరు తగలగానే ఇది యాక్టివేట్ అయి పనిచేయడం ప్రారంభిస్తుంది. ఈ బ్లాక్‌బాక్సును విమాన భాగాలకు అనుసంధానం కూడా చేయెచ్చు. తద్వారా శకలాలను కనుగొనేందుకు వీలవుతుంది.

3. శాటిలైట్ ట్రాన్స్‌మీటర్ ద్వారా ఇది పంపే సంకేతాల సాయంతో సెర్చ్‌ప్లేన్లు ప్రమాద స్థలిని గుర్తించగలుగుతాయి.



బి-శాట్ వివరాలు

బరువు: 1.03 కిలోలు.. చుట్టుకొలత: 155 మిల్లీమీటర్లు

సంకేతాలు పంపగలిగే సమయం: 48 గంటలు



అబూ దుజానాను చంపేందుకు సైనికులు పేల్చిన ఇల్లు.
(ఇన్‌సెట్‌లో) ఎన్‌కౌంటర్‌లో హతమైన లష్కరే చీఫ్ కమాండర్ అబూ దుజానా.

లష్కరే చీఫ్ కమాండర్ హతం

భార్యను చూడడానికి వచ్చి.. బలగాలకు చిక్కి..

- **కశ్మీర్‌లో మట్టుబెట్టిన జవాన్లు.. అతని సహాయకుడిని కూడా**

శ్రీనగర్, ఆగస్టు 1: జమ్మూ కశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. లష్కరే తాయిబా చీఫ్ కమాండర్ అబూ దుజనాను సైనిక బలగాలు హతమార్చాయి. ఈ ఎదురు కాల్పుల్లో దుజానా సహాయకుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. భార్యను చూసేందుకు వచ్చిన దుజనాను పసిగట్టిన పోలీసులు స్పెషల్ ఆపరేషన్ టీమ్‌ను రంగంలోకి దించారు. వారికి సీఆర్‌పీఎఫ్, 182, 183 బెటాలియన్లు, 55 రాష్ట్రీయ రైఫిల్స్ సహకారం అందించాయి. హక్రిపోరాలోని రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించిన బలగాలు మంగళవారం ఉదయం ఆ ఇంటిని చుట్టుముట్టాయి. ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో జవాన్లు కూడా ఎదురు కాల్పులు జరిపారు. ఉగ్రవాదులను బయటకు రప్పించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో వాళ్లు ఉన్న ఇంటిని పేల్చేశారు. లోపలికి వెళ్లిన బలగాలకు రెండు మృతదేహాలు కనిపించాయి. ఒకటి దుజనా అని రెండో మృతదేహం అతని సహాయకుడిదిగా గుర్తించారు. దక్షిణ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులకు దనుజా కుట్ర పన్నుతున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో వందమంది ఆందోళనకారులు బలగాలపై రాళ్లు రువ్వుతూ దూసుకొచ్చారు. జవాన్లు జరిపిన కాల్పుల్లో ఒకరు మృతి చెందారు. మరో ఆరుగురు గాయపడ్డారు. ఈ పరిణామాల నేపథ్యంలో కశ్మీర్ అంతటా మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. అబూ దుజనా వయసు 26 ఏళ్లు. దక్షిణ కశ్మీర్‌లో యువతను ఉగ్రవాదంవైపు ఆకర్షించడంలో ఇతడిది కీలక పాత్ర. 2015లో లష్కర్ ఏ తాయిబా కమాండర్ అబూ ఖాసిం హత్య తరువాత దుజనా నియమితులయ్యారు. అప్పటి నుంచి దేశంలో జరిగిన పలు ఉగ్రవాద దాడుల వెనుక దుజనా హస్తం ఉంది. దుజనాను పట్టుకునేందుకు బలగాలు డజనుసార్లు ప్రయత్నించగా చాకచక్యంగా తప్పించుకున్నాడు. ఏ+++ కేటగిరి ఉగ్రవాదిగా ఉన్న దుజనా తలపై రూ.15 లక్షల రివార్డు ఉంది.

పనగడియా రాజీనామా!

న్యూఢిల్లీ, ఆగస్టు 1: నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు అరవింద్ పనగరియా తన పదవికి రాజీనామా చేశారు. జూలై 31వ తేదీన నీతి ఆయోగ్ బాధ్యతల నుంచి తనను రిలీవ్ చేయాల్సిందిగా ప్రధాని మోదీని కోరారు. తన సెలవును పొడిగించడానికి కొలంబియా యూనివర్సిటీ అంగీకరించడం లేదని, కనక బాధ్యతల నుంచి తప్పించాలని ప్రధానిని కోరినట్లు పనగడియా చెప్పారు. ఈ మేరకు ఆయనకు లేఖ రాశానన్నారు. మరోసారి ఎక్స్‌టెన్షన్ ఇచ్చేందుకు కొలంబియా వర్సిటీ అంగీకరించడం లేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఇందుకు ప్రధాని మోదీ సుముఖత వ్యక్తం చేశారన్నారు. ఈ వయసులో తాను యూనివర్సిటీలో కూడా బాధ్యతలు నిర్వహించడం చాలా కష్టమైపోతుందని 64 ఏళ్ల పనగడియా చెప్పారు. నిజానికి, ఏడు దశాబ్దాలపాటు కొనసాగిన ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి, దాని స్థానంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీతి ఆయోగ్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీనికి ప్రధాన మంత్రి ఛైర్మన్‌గా ఉండగా, తొలి ఉపాధ్యక్షుడుగా అప్పట్లో కొలంబియా యూనివర్సిటీలో ఇండియన్ పొలిటికల్ ఎకానమీ ప్రొఫెసర్‌గా ఉన్న పనగడియాను నియమించారు. రెండున్నరేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగినట్లు అవుతుంది. భారత అమెరికా ఆర్థికవేత్త అయిన పనగడియా ప్రొఫెసర్ పదవికి సెలవు పెట్టి నీతి ఆయోగ్ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకులో చీఫ్ ఎకానమిస్టుగా పని చేశారు. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యూటీవో, యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యూఎన్‌సీటీఏడీ)లలోనూ పని చేశారు. 2012 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆయనను పద్మ భూషణ్‌తో సత్కరించింది.



సీఎం పదవి కోసం యాగమా?

- **జగన్ పదవీకాంక్షకు అది నిదర్శనం.. బీజేపీతో రాజీపడ్డారు**
- **ఆ మూడు పార్టీలు ఓవైపు... కాంగ్రెస్ ఇంకోవైపు: రఘువీరా**



అమరావతి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి పదవి కోసం వైసీపీ నేత జగన్ చండీయాగం చేయడంపై పలు పార్టీలు మండిపడుతున్నాయి. సీఎం పదవి కోసం జగన్ యాగం చేయడం దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రగతి కోసమో.. వర్షాలు పడాలనో.. రైతులు బాగుండాలనో ఎవరైనా యాగాలు చేయడం సహజమని, జగన్ అందుకు భిన్నంగా సీఎం పదవి కోసం రెండేళ్లపాటు యాగం చేస్తానని ప్రకటించడం ఆయన పదవీకాంక్షకు నిదర్శనమన్నారు. జగన్ పదవీకాంక్షను ఇది ప్రపంచానికి తెలియజేస్తుందని వ్యాఖ్యానించారు. బీజేపీతో వైసీపీ, టీడీపీ రాజీపడ్డాయని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రానికి దాసోహమయ్యాయని విమర్శించారు. నంద్యాల ఎన్నికను బీజేపీ, టీడీపీ, వైసీపీ దుష్టత్రయానికి.. కాంగ్రెస్‌కు నడుమ జరుగుతున్న ధర్మయుద్ధంగా రఘువీరా అభివర్ణించారు. నంద్యాలలో కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్ ఖాదిర్‌ను నిలబెడతున్నట్లు ప్రకటించారు. కాగా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సైతం జగన్ చండీయాగంపై తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. జగన్ సీఎం అయ్యేందుకు రెండేళ్లపాటు హైదరాబాద్‌లో చండీయాగం చేస్తుండడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని రామకృష్ణ మండిపడ్డారు. యాగాలు చేయడం ద్వారా బీజేపీని ప్రసన్నం చేసుకొని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నట్లు ఉందన్నారు. యాగాలు చేయమని జగన్‌కు మోదీ ఏమైనా సలహా ఇచ్చారోమోనని ఎద్దేవా చేశారు.

పీఎం భార్గవ కన్నుమూత

(మొదటి పేజీ తరవాయి)

సత్కరించింది. ఉప్పల్‌లోని ఐదు అంతస్తుల నివాసంలో ఒక అంతస్తును పరిశోధనశాలకు, మరో అంతస్తును లైబ్రరీకి కేటాయించారు. ఇటీవల వరకూ ఆయన అనేక ఫార్మా కంపెనీలకు సలహాదారుగా పనిచేస్తున్నారు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశ వ్యాప్తంగా అసహనం, దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని నిరసన వ్యక్తం చేస్తూ.. 2016లో పద్మభూషణ్ అవార్డును వెనక్కి ఇస్తున్నట్టు ప్రకటించారు. ఆయన భార్య మనోరమ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. 4న అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు సమాచారం. పీఎం భార్గవ పూర్తి పేరు పుష్పమిత్ర భార్గవ. యూపీలోని అజ్మీర్‌లో 1928 ఫిబ్రవరి 28న జన్మించారు. వారణాసి, అలహాబాద్, లక్నోలో చదువును కొనసాగించారు. లక్నో యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో ఎంఎస్సీ పూర్తి చేసి అదే యూనివర్సిటీలో 1946లో తన 21వ ఏట కెమిస్ట్రీలో పీహెచ్‌డీ పొందారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి 1950 నుంచి 1953 మధ్య కాలంలో ప్రస్తుతం ఉన్న ఐఐసీటీలో, ఉస్మానియా యూనివర్సిటీలో పరోశధకుడిగా పనిచేశారు. తర్వాత 1953 నుంచి 56 వరకు అమెరికా వెళ్ళి అక్కడి యూనివర్సిటీ ఆఫ్ విస్కానిసన్, మెడిసన్‌లో ప్రఖ్యాత శాస్త్రవేత్త హెడెల్ బర్గర్‌తో కలిసి విస్తృతమైన పరిశోధనలు చేశారు. 1956- 57 వరకు లండన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ రిసెర్చ్‌లో పని చేసి 1957లో ఇండియాకు వచ్చి తిరిగి ఐఐసీటీలో చేరారు. తర్వాత ఐఐసీటీలో పనిచేస్తూనే సీసీఎంబీ పరిశోధన సంస్థను స్థాపించారు.

భార్గవ మృతి తీరని లోటు: చంద్రబాబు

అమరావతి: సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్ పీఎం భార్గవ మృతి పట్ల ఏపీ సీఎం ఎన్.చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. భార్గవ మృతి ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగానికి తీరని లోటని తెలిపారు.

భూమి భగ్గుమంటుంది!

- **ఈ శతాబ్దంలో ఉష్ణోగ్రత 4.9 డిగ్రీలు పెరుగుదల**
- **మానవ చరిత్రలోనే భారీ ఉల్కాపాతం.. 12న**



వాషింగ్టన్, ఆగస్టు 1: మన అవసరాలకు ప్రకృతిని పాడుచేస్తుంటే.. కార్బన్ ఉద్గారాలు భారీగా పెరిగిపోయాయి. ఇప్పుడే ఇంత దారుణంగా ఉంటే.. మరో వందేళ్లలో ఊహించుకోవడానికే వీలుకాని భయంకర పరిస్థితులు ఎదురవుతాయని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ శతాబ్దంలోనే ఉష్ణోగ్రత మరో ఐదు డిగ్రీలు పెరిగే అవకాశముందట. ఉష్ణోగ్రత 2 - 4.9 డిగ్రీల మధ్య పెరగడానికి 90 శాతం అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ ఫలితంగా కరువుతో ప్రజలు విలవిల్లాడిపోతారని, వడగాడ్పులు ఇప్పటికి పదింతలు ఎక్కువవుతాయని వెల్లడించారు. మామూలుగా ఒక ఉల్క అలా నేలకూలితేనే ఆబ్బురంగా చూస్తాం. అలాంటివి పదులు.. వందల సంఖ్యలో రాలితే దాన్ని ఉల్కాపాతం అంటాం. అలాంటి ఉల్కాపాతాలు గతంలో చాలానే జరిగాయిగానీ.. ఆగస్టు12న మానవ చరిత్రలోనే మునుపెన్నడూ కనీవినీ ఎరుగనంత అతిపెద్ద ఉల్కాపాతం సంభవించబోతోందని శాస్త్రజ్ఞులు తెలిపారు.

రైతు ఉసురు తీస్తున్న భూతాపం

పర్యావరణం మార్పుల కారణంగా భారత్‌లో గత 30 ఏళ్లలో 59 వేల మంది ఆత్మహత్య

- **అమెరికాలో రెండు యూనివర్సిటీ పరిశోధకుల వెల్లడి**

లాస్‌ఏంజెలిస్, ఆగస్టు 1: పర్యావరణ మార్పు ప్రకృతికి హాని కలిగించడమే కాదు.. రైతుల ఆత్మహత్యలకూ కారణమవుతోందని అమెరికాకు చెందిన కాలిఫోర్నియా బర్కిలీ వర్సిటీ పరిశోధకుల అధ్యయనంలో తేలింది. భారతదేశంలో గత 30 ఏళ్లల్లో 59 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం వెనుక పరోక్ష కారణం ఇదేనని ఆ వర్సిటీ పరిశోధకులు వెల్లడించారు. వారి అధ్యయనం ప్రకారం.. 1980 తర్వాత భూవాతావరణంలో మార్పులు మరింత వేగవంతమయ్యాయి. అదే సందర్భంలో రైతుల ఆత్మహత్యలు కూడా రెట్టింపయ్యాయి. ఈ ఆత్మహత్యల్లో 75% అభివృద్ధి చెందిన దేశాల్లోనే జరుగుతున్నాయి. అందులో ఐదో వంతు బలవన్మరణాలు భారత్‌లోనే సంభవిస్తున్నాయి. మన దేశంలో 50 శాతానికి పైగా ప్రజలు వర్షాధారిత వ్యవసాయంపైనే ఆధారపడటం ఇందుకు ప్రధాన కారణం. మన దేశంలో పంటలు పండే సీజన్ అయిన జూన్ నుంచి సెప్టెంబర్ కాలంలో సగటున పెరిగే ఒక్కో డిగ్రీ ఉష్ణోగ్రతా.. దేశవ్యాప్తంగా 65 మంది రైతుల ఆత్మహత్యలకు కారణమవుతోంది. ఉష్ణోగ్రత 5 డిగ్రీలు పెరిగితే.. ఆత్మహత్యల సంఖ్యా అంతే స్థాయిలో పెరుగుతోంది. భూతాపం కారణంగా పంటలు ఎండి.. దిగుబడులు తగ్గి రైతులకు పెట్టుబడులు కూడా రాకపోవడమే ఇందుకు కారణం. మరోవైపు.. పంటలు పండని సీజన్‌లో వర్షాలు కురవకున్నా, ఎండలు ఎంతగా మండిపోయినా రైతు ఆత్మహత్యల సంఖ్య తక్కువగానే ఉంటోంది. ఈ రెండింటినీ బేరీజు వేసి పరిశోధకులు ఈ అంచనాకు వచ్చారు. ఈ నేపథ్యంలోనే.. 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రత 3 డిగ్రీలు పెరుగుతుందని, తద్వారా భవిష్యత్తులో అన్నదాతల ఆత్మహత్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మహత్యలను నివారించేందుకు భారత ప్రభుత్వం 1.3 బిలియన్ డాలర్ల పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ అది సరిపోదని, అప్పుల ఊబిలో చిక్కుకున్న అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడితేనే ఆత్మహత్యల రేటును తగ్గించవచ్చని పరిశోధకులు నిర్ధారించారు. ఇండియన్ నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో అందించిన వివరాల ఆధారంగా భారత్‌లోని 32 రాష్ట్రాల్లో 1967 - 2013 మధ్య కాలంలో పర్యావరణ మార్పు, వర్షాభావం, పంటలు ఎండిపోవడం, రైతుల ఆత్మహత్యల మధ్య సంబంధంపై వారు ఈ అధ్యయనాన్ని నిర్వహించి నివేదిక వెలువరించారు.



దిగ్విజయ్ అవుట్

- **తెలంగాణ ఇన్‌చార్జిగా బాధ్యతల తొలగింపు**

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్‌సింగ్‌కు అధిష్ఠానం షాకిచ్చింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ఆయనను తప్పించింది. దిగ్విజయ్ స్థానంలో.. కొంతకాలంగా రాష్ట్ర పరిశీలకుడిగా వ్యవహరిస్తున్న రామచంద్ర కుంతియాను నియమించింది. ఇక అదనపు ఇన్‌చార్జిగా, ఏఐసీసీ కార్యదర్శిగా కర్ణాటక మాజీ మంత్రి, సీనియర్ నేత సతీశ్ జార్కిహొళిని నియమించింది. 2014 ఎన్నికలకు ఏడాదికి ముందు ఉమ్మడి రాష్ట్రానికి ఇన్‌చార్జిగా నియమితుడైన దిగ్విజయ్ దాదాపు నాలుగేళ్లపాటు రాష్ట్ర వ్యవహారాలు చూశారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. అయితే ఇన్‌చార్జి మార్పుపై కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. టీపీసీసీలోని మెజారిటీ నాయకులు మాత్రం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి హోదా, ఛరిష్మా రీత్యా చూస్తే దిగ్విజయ్‌కి మంచి ప్రాధాన్యం ఉన్నా.. ఇటీవలి కాలంలో ఆయన రాష్ట్ర వ్యవహారాలపై పెద్ద పట్టింపుతో వ్యవహరించడం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. అధిష్ఠానానికి టీపీసీసీకి అనుసంధానకర్తగా ఉండే దిగ్విజయ్ చాలా సందర్భాల్లో సమయం ఇవ్వకపోవడంతో అనేక కార్యక్రమాలు వాయిదా పడుతూ వచ్చాయి. అంతేకాకుండా ఏదైనా కార్యక్రమానికి వస్తే దిగ్విజయ్ పార్టీ నేతలతో కన్నా హోటల్‌లోనే ఎక్కువ సమయం గడుపుతారనే విమర్శ ఉంది. పైగా ఆదరా బాదరాగా వెళ్లిపోవడం కూడా టీపీసీసీకి సమస్యగానే పరిణమించింది. ఈ క్రమంలో ఆయన తీరుతో పలువురు విసిగిపోయిన పరిస్థితి ఉందని ఒక నాయకుడు తెలిపారు. పైగా పార్టీలో గ్రూపులు కూడా మొదలయ్యాయని, దిగ్విజయ్ కొందరికి వత్తాసు పలుకుతూ రావడం కూడా అగ్రనేతల్ని ఇబ్బందులు పెట్టిందని పేర్కొన్నారు. డిగ్గీరాజాను తప్పించడం రాష్ట్రంలో కాంగ్రెస్‌కు నష్టం చేకూరుస్తుందని వాదిస్తున్న వాళ్లు కూడా ఉన్నారు. దిగ్విజయ్ పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం, కేంద్రమంత్రిగా, జాతీయ స్థాయి నాయకునిగా పనిచేసిన పరిజ్ఞానంతో టీఆర్‌ఎస్ సర్కారును గట్టిగా ఎదుర్కోగలిగే సత్తా ఉందని, ఆర్‌సీ కుంతియాకు ఆ స్థాయి లేదని అంటున్నారు. అంతేకాకుండా దిగ్విజయ్ ఢిల్లీలో ఉన్నా రాష్ట్ర పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ట్వీట్లు చేయడం సోషల్ మీడియాలో సంచలనం రేపేది. రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆయా అంశాలపై ఆయన మాట్లాడిన తీరు కూడా టీఆర్‌ఎస్ సర్కారును బాగా ఇబ్బంది పెట్టేది. అలాంటి నాయకున్ని మార్చడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని వారు వాదిస్తున్నారు. కాగా, దిగ్విజయ్‌సింగ్ నర్మదా పరిక్రమ పేరుతో త్వరలో ఆరు నెలలపాటు 3300 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారని, అందుకే ఆయనను తెలంగాణ బాధ్యతల నుంచి తప్పించినట్లు అధిష్ఠానం చెబుతోంది.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.**